# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# తొమ్మిదవ కాండము

[ తెలుగు ]

# ترجمة معاني القرآن الكريم - الجزء 9

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్వ్యమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430



islamhouse.com

9

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## తొమ్మిదవ భాగం - ఖాలల్‌మలఉ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ



ప్రకాశకులు :

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
Masjid-e-Farooqiyah, Hakeempet,
Toli Chowki, Hyderabad - 500 008, A.P.
Phone : 94407 24403

**9**

*ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)*
*దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''*

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం
# తొమ్మిదవ భాగం - ఖాలలమ్ అలఉ

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

## 9 వ భాగం – సూరతుల్ ఆరాఫ్ 88–93

قَالَ الْمَلَأُ الَّذِينَ اسْتَكْبَرُوا مِن قَوْمِهِ لَنُخْرِجَنَّكَ
يَا شُعَيْبُ وَالَّذِينَ آمَنُوا مَعَكَ مِن قَرْيَتِنَا أَوْ
لَتَعُودُنَّ فِي مِلَّتِنَا ۚ قَالَ أَوَلَوْ كُنَّا كَارِهِينَ ۝
قَدِ افْتَرَيْنَا عَلَى اللَّهِ كَذِبًا إِنْ عُدْنَا فِي مِلَّتِكُم
بَعْدَ إِذْ نَجَّانَا اللَّهُ مِنْهَا ۚ وَمَا يَكُونُ لَنَا أَن نَّعُودَ
فِيهَا إِلَّا أَن يَشَاءَ اللَّهُ رَبُّنَا ۚ وَسِعَ رَبُّنَا كُلَّ
شَيْءٍ عِلْمًا ۚ عَلَى اللَّهِ تَوَكَّلْنَا ۚ رَبَّنَا افْتَحْ بَيْنَنَا وَ
بَيْنَ قَوْمِنَا بِالْحَقِّ وَأَنتَ خَيْرُ الْفَاتِحِينَ ۝ وَقَالَ
الْمَلَأُ الَّذِينَ كَفَرُوا مِن قَوْمِهِ لَئِنِ اتَّبَعْتُمْ شُعَيْبًا إِنَّكُمْ
إِذًا لَّخَاسِرُونَ ۝ فَأَخَذَتْهُمُ الرَّجْفَةُ فَأَصْبَحُوا
فِي دَارِهِمْ جَاثِمِينَ ۝ الَّذِينَ كَذَّبُوا شُعَيْبًا
كَأَن لَّمْ يَغْنَوْا فِيهَا ۚ الَّذِينَ كَذَّبُوا شُعَيْبًا كَانُوا
هُمُ الْخَاسِرِينَ ۝ فَتَوَلَّىٰ عَنْهُمْ وَقَالَ يَا قَوْمِ لَقَدْ
أَبْلَغْتُكُمْ رِسَالَاتِ رَبِّي وَنَصَحْتُ لَكُمْ ۖ فَكَيْفَ آسَىٰ
عَلَىٰ قَوْمٍ كَافِرِينَ ۝

(88) దురహంకారులైన అతని జాతి నాయకులు అతనితో ఇలా అన్నారు. ''ఓషుఐబ్, మేము నిన్నూ, నీతోపాటూ విశ్వసించినవారినీ మా పట్టణం నుండి బహిష్కరిస్తాము, లేదా మీరు మా వర్గంలో చేరవలసి ఉంటుంది.'' షుఐబ్ ఇలా సమాధానం ఇచ్చారు. ''ఏమిటి మాకు ఇష్టం లేకపోయినా సరే ? (89) అల్లాహ్ మాకు మీ వర్గం నుండి విముక్తి కలిగించిన తరువాత కూడా ఒక వేళ మళ్ళీ మేము దానిలో చేరితే మేము అల్లాహ్ పై అసత్యాలు అంటగట్టిన వాళ్ళం అవుతాము. దాని వైపు మళ్ళటం అనేది ఎంత మాత్రం మాకు సాధ్యం కాదు. మా ప్రభువైన అల్లాహ్ సంకల్పిస్తే తప్ప. మా ప్రభువు జ్ఞానం ప్రతి వస్తువునూ ఆవరించి ఉంది. ఆతన్నే మేము నమ్ముకున్నాము. మా ప్రభూ ! మాకు మా జాతికీ మధ్య సరియైన తీర్పు చెయ్యి. నీవే ఉత్తమ న్యాయనిర్ణేతవు''. (90) అతన్ని తిరస్కరించిన అతని జాతి నాయకులు పరస్పరం ఇలా మాట్లాడుకున్నారు.'' మీరు ఒక వేళ షుఐబ్ ను అనుసరిస్తే నాశనం అవుతారు. (91) ఆ వెంటనే ఊపివేసే ఒక పెద్ద ఆపద వారిని పట్టుకుంది. వారు తమ గృహాల్లో బోర్లాపడి, పడినట్లే ఉండిపోయారు. (92) షుఐబ్ ను తిరస్కరించిన వారు ఆ గృహాలలో ఎన్నడూ నివసించని విధంగా తుడుచుకుపోయారు. షుఐబ్ ను తిరస్కరించిన వారే చివరకు నామ రూపాల్లేకుండా పోయారు. (93) షుఐబ్ ఇలా అంటూ వారి పట్టణాల నుండి నిష్క్రమించాడు. ''నా జాతి ప్రజలారా ! నేను నా ప్రభువు సందేశాలను మీకు అందజేసాను. మీ శ్రేయోభిలాషిగా నేను ప్రయత్నించాను. సత్య తిరస్కారులైన జాతి కొరకు నేనెలా బాధపడను.

---

వెనుకటి వాక్యాల్లో ప్రవక్తలందరూ ఏకత్వాన్ని గురించి సందేశ ప్రచారం చేసారని పేర్కొనబడింది. ఈ వాక్యాల్లో ఏకత్వాన్ని తిరస్కరించేవారు దైవశిక్షకు గురవుతారని, శిక్ష నుండి తప్పించుకోవాలనుకుంటే సాటి కల్పించటాన్ని విసర్జించి ఏకత్వం మార్గాన్ని అవలంభించాలని పేర్కొనబడింది.

**వ్యాఖ్యానం :–** 88 వ వాక్యంలో షుఐబ్ (అ) ఇబ్రాహీమ్ మరియు మద్‌యన్ సంతతికి చెందిన వారని, ఇంకా లూత్ (అ) తో బంధుత్వం ఉందని పేర్కొనబడింది. మద్‌యన్ సంతతి మద్‌యన్ జాతిగా ప్రఖ్యాతి గాంచింది. వారు నివసించే పట్టణాన్ని కూడా మద్ అని అనేవారు. ఈ పట్టణం ఈనాడు కూడా తూర్పు ఉర్దున్ నౌకాశ్రయం ''మఆన్'' కి దగ్గరలో ఉంది షుఐబ్ (అ) ను పంపించబడిన జాతి గురించి ఖుర్ఆన్‌లో ఒక చోట

''మద్‌యన్‌వారు'' గా ఇంకోచోట ''అయ్‌కవారు'' గా పేర్కొనడం జరిగింది ''అయ్‌క'' అంటే అరణ్యము అని అర్థము.

కొందరు వ్యాఖ్యాన కర్తలు ఈ రెండూ వేర్వేరు జాతులని ఆ రెంటి పట్టణాలు కూడా వేరుగా ఉండేవని షుఐబ్ (అ) ముందు ''మద్‌యన్ వారి'' వైపు పంపబడ్డారు.వారిని నాశనం చేసిన తరువాత ''అయ్‌క'' వారి వైపు పంపబడ్డారు. రెండు జాతుల పై వచ్చిన శిక్ష కూడా వేర్వేరుగా ఉంది. ''మద్‌యన్'' వారి భయంకరమైన శబ్దం ద్వారా నాశనం చేయబడింది. ''అయ్‌క'' వారిని భూకంపం ద్వారా నాశనం చేయబడింది. కొన్ని రోజులు వీరి పట్టణంలో ఉష్ణోగ్రత తీవ్రతరం చేయబడింది. ఆ ఎండకు తట్టుకోలేక ప్రజలు విలవిలలాడారు. వీరికి సమీపంగా అరణ్యంలో దట్టమైన మేఘం వచ్చింది.

అక్కడ దాని నీడ పడింది. చల్లని గాలులు వీయటం ప్రారంభించాయి. ఇది చూసి ప్రజలంతా దాని నీడలో గుమిగూడారు. అప్పుడు మేఘం నుండి అగ్ని వర్షం కురిసింది. భూకంపం కూడా వచ్చింది. ఈ విధంగా ఆ జాతివారందరూ నాశనమయ్యారు. అని వ్యాఖ్యానించారు. మరికొందరు వ్యాఖ్యానకర్తలు ''మద్‌యన్'' వారు అయ్‌కవారు ఒకటే అని ఆ మూడు రకాల శిక్షలూ వీరిపై పంపడం జరిగిందని మొదట మేఘం నుండి అగ్ని వర్షం కురిసిందని, ఆ తరువాత భయంకరమైన కేక వినిపించిందని, ఆ తరువాత భూకంపం వచ్చిందని వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఈ జాతులు ఒకటైనా, రెండైనా, ప్రవక్తను తిరస్కరించిన ప్రతి ఒక్కరి దైవశిక్ష అవతరించింది. అందువల్ల మనం అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలను శిరసావహించాలి తిరస్కరించకూడదు.

షుఐబ్ (అ) ని విశ్వసించిన వారు మొదట వారి మతాన్నే అనుసరించేవారు. తరువాత షుఐబ్ (అ) సందేశం విని ముస్లిములయ్యారు. అయితే షుఐబ (అ) మాత్రం ఒక్క రోజు కూడా వారి మతాన్ని అనుసరించలేదు. కాని వారి జాతి వారు మాత్రం అతన్ని దైవదౌత్యానికి ముందు తమ మతాన్ని అనుసరిస్తున్నాడనే అనుకునేవారు. అందువల్లే మళ్ళీ మా మతంలోనికి రమ్మని అన్నారు.

90 వ వాక్యంలో మద్‌యన్ నాయకులు పరస్పరం సంప్రదింపులు చేయసాగారని, ఒకవేళ మనం షుఐబ్ ని అనుసరిస్తే మన వ్యాపారం నిలిచిపోతుంది. సత్యమార్గాన్ని అనుసరిస్తే, బాటసారులను దోచుకోవటం మానివేస్తే మన పరిస్థితి, మన అధికారం, మనస్థానం అన్నీ మంట గలిసిపోతాయని, ఇతర జాతులపై మనకున్న ప్రాబల్యం ఉండకుండా పోతుందని ఆలోచించసాగారు.

---

94-129

وَمَآ أَرْسَلْنَا فِى قَرْيَةٍ مِّن نَّبِىٍّ إِلَّآ أَخَذْنَآ أَهْلَهَا بِٱلْبَأْسَآءِ وَٱلضَّرَّآءِ لَعَلَّهُمْ يَضَّرَّعُونَ ۝

(94) మేము ఏ పట్టణానికి ప్రవక్తను పంపినా ఆ పట్టణ ప్రజలను మొదట లేమికీ కష్టాలకూ గురిచెయ్యకుండా ఉండటం జరుగలేదు. మా ఉద్దేశం వారు వినమ్రులు కావాలనే. (95) తరువాత మేము

ثُمَّ بَدَّلْنَا مَكَانَ السَّيِّئَةِ الْحَسَنَةَ حَتّٰى
عَفَوْا وَّقَالُوْا قَدْ مَسَّ اٰبَآءَنَا الضَّرَّآءُ وَالسَّرَّآءُ
فَاَخَذْنٰهُمْ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ۝ وَلَوْ اَنَّ
اَهْلَ الْقُرٰٓى اٰمَنُوْا وَاتَّقَوْا لَفَتَحْنَا عَلَيْهِمْ بَرَكٰتٍ
مِّنَ السَّمَآءِ وَالْاَرْضِ وَلٰكِنْ كَذَّبُوْا فَاَخَذْنٰهُمْ بِمَا
كَانُوْا يَكْسِبُوْنَ ۝ اَفَاَمِنَ اَهْلُ الْقُرٰٓى اَنْ يَّاْتِيَهُمْ
بَاْسُنَا بَيَاتًا وَّهُمْ نَآئِمُوْنَ ۝ اَوَاَمِنَ اَهْلُ الْقُرٰٓى
اَنْ يَّاْتِيَهُمْ بَاْسُنَا ضُحًى وَّهُمْ يَلْعَبُوْنَ ۝ اَفَاَمِنُوْا
مَكْرَ اللّٰهِ ۚ فَلَا يَاْمَنُ مَكْرَ اللّٰهِ اِلَّا الْقَوْمُ الْخٰسِرُوْنَ ۝
اَوَلَمْ يَهْدِ لِلَّذِيْنَ يَرِثُوْنَ الْاَرْضَ مِنْ بَعْدِ
اَهْلِهَآ اَنْ لَّوْ نَشَآءُ اَصَبْنٰهُمْ بِذُنُوْبِهِمْ ۚ وَنَطْبَعُ
عَلٰى قُلُوْبِهِمْ فَهُمْ لَا يَسْمَعُوْنَ ۝ تِلْكَ الْقُرٰى
نَقُصُّ عَلَيْكَ مِنْ اَنْۢبَآئِهَا ۚ وَلَقَدْ جَآءَتْهُمْ
رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ ۚ فَمَا كَانُوْا لِيُؤْمِنُوْا بِمَا كَذَّبُوْا مِنْ
قَبْلُ ۚ كَذٰلِكَ يَطْبَعُ اللّٰهُ عَلٰى قُلُوْبِ الْكٰفِرِيْنَ ۝ وَمَا
وَجَدْنَا لِاَكْثَرِهِمْ مِّنْ عَهْدٍ ۚ وَاِنْ وَّجَدْنَآ اَكْثَرَهُمْ
لَفٰسِقِيْنَ ۝ ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهِمْ مُّوْسٰى بِاٰيٰتِنَآ اِلٰى
فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ فَظَلَمُوْا بِهَا ۚ فَانْظُرْ كَيْفَ كَانَ
عَاقِبَةُ الْمُفْسِدِيْنَ ۝ وَقَالَ مُوْسٰى يٰفِرْعَوْنُ اِنِّيْ
رَسُوْلٌ مِّنْ رَّبِّ الْعٰلَمِيْنَ ۝ حَقِيْقٌ عَلٰٓى اَنْ لَّآ اَقُوْلَ
عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ۚ قَدْ جِئْتُكُمْ بِبَيِّنَةٍ مِّنْ رَّبِّكُمْ
فَاَرْسِلْ مَعِيَ بَنِيْٓ اِسْرَآءِيْلَ ۝ قَالَ اِنْ كُنْتَ جِئْتَ
بِاٰيَةٍ فَاْتِ بِهَآ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ۝ فَاَلْقٰى
عَصَاهُ فَاِذَا هِيَ ثُعْبَانٌ مُّبِيْنٌ ۝ وَّنَزَعَ يَدَهٗ فَاِذَا
هِيَ بَيْضَآءُ لِلنّٰظِرِيْنَ ۝ قَالَ الْمَلَاُ مِنْ قَوْمِ
فِرْعَوْنَ اِنَّ هٰذَا لَسٰحِرٌ عَلِيْمٌ ۝ يُّرِيْدُ اَنْ يُّخْرِجَكُمْ مِّنْ
اَرْضِكُمْ ۚ فَمَاذَا تَاْمُرُوْنَ ۝ قَالُوْٓا اَرْجِهْ وَاَخَاهُ وَ

వారి చెడు స్థితిని మంచి స్థితిగా మార్చాము. చివరకు వారు ఇలా అన్నారు. ''మంచి రోజులు చెడ్డరోజులు అనేవి మా పూర్వీకులకు కూడా వచ్చేవి. తుదకు వారికి ఏ మాత్రం తెలియని స్థితిలో మేము వారిని అకస్మాత్తుగా పట్టుకున్నాము. (96) నగర ప్రజలు విశ్వసించి, భయభక్తులను అవలంభించి ఉన్నట్లయితే మేము వారి కొరకు భూమ్యాకాశాల్లోని శుభాల ద్వారాలను తెరచి ఉండేవారము. కాని వారు తిరస్కరించారు, కనుక మేము వారిని వారి సంపాదన కారణంగా పట్టుకున్నాము. (97) మా శిక్ష రాత్రి సమయంలో వారు గాఢనిద్రలో ఉన్నప్పుడు వారిపై అకస్మాత్తుగా వచ్చి పడదని, నగర ప్రజలు నిర్భయంగా ఉన్నారా ? (98) లేదా కఠినమైన మా శిక్ష పగటి వేళ వారు ఆడుకుంటున్నప్పుడు వారిపై హఠాత్తుగా పడదనే ధీమాలో ఉన్నారా వారు ? (99) వీరికి అల్లాహ్ ఎత్తుగడ అంటే భయం లేదా ? వాస్తవానికి నాశనం కాబోయే జాతి మాత్రమే అల్లాహ్ ఎత్తుగడ అంటే నిర్భయంగా ఉంటుంది. (100) పూర్వపు జాతుల తర్వాత భూమికి వారసులయ్యే ప్రజలను మేము కోరితే వారి నేరాలకు వారిని పట్టుకోగల్గం. ఇంకా వారి హృదయాలపై ముద్ర వేయగలం దాని వల్ల వారు వినలేరనే యదార్థం ఏ గుణపాఠాన్నీ నేర్పలేదా ? (101) ఎవరి గాథలను మేము మీకు వినిపిస్తున్నామో ఆ జాతుల ప్రజలు, వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన సూచనలను తీసుకువచ్చారు. కాని వారు ఒకసారి తిరస్కరించిన దానిని మళ్ళీ అంగీకరించేవారు కారు. ఈ విధంగానే మేము తిరస్కారుల హృదయాలపై ముద్ర వేస్తాము. (102) మేము వారిలో చాలా మందిని తమ వాగ్దానాలను పూర్తి చేసేవారుగా చూడలేదు. నిస్సందేహంగా వారిలో చాలా మందిని దుర్మార్గులుగానే చూసాము. (103) వీరి తరువాత మేము మూసాను మా సూచనలతో ఫిర్ఔను, అతని జాతి నాయకుల వద్దకు పంపాము. కాని వారు మా సూచనల పట్ల దుర్మార్గంగా ప్రవర్తించారు. చూడండి. ఆ దుర్మార్గుల గతి ఏమయిందో!

اَرْسِلْ فِى الْمَدَآئِنِ حٰشِرِيْنَ ۝ يَاْتُوْكَ بِكُلِّ سٰحِرٍ
عَلِيْمٍ ۝ وَجَآءَ السَّحَرَةُ فِرْعَوْنَ قَالُوْٓا اِنَّ لَنَا
لَاَجْرًا اِنْ كُنَّا نَحْنُ الْغٰلِبِيْنَ ۝ قَالَ نَعَمْ وَاِنَّكُمْ لَمِنَ
الْمُقَرَّبِيْنَ ۝ قَالُوْا يٰمُوْسٰٓى اِمَّآ اَنْ تُلْقِىَ وَاِمَّآ اَنْ
نَّكُوْنَ نَحْنُ الْمُلْقِيْنَ ۝ قَالَ اَلْقُوْا ۚ فَلَمَّآ اَلْقَوْا
سَحَرُوْٓا اَعْيُنَ النَّاسِ وَاسْتَرْهَبُوْهُمْ وَجَآءُوْ بِسِحْرٍ
عَظِيْمٍ ۝ وَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى اَنْ اَلْقِ عَصَاكَ ۚ فَاِذَا
هِىَ تَلْقَفُ مَا يَاْفِكُوْنَ ۝ فَوَقَعَ الْحَقُّ وَبَطَلَ مَا
كَانُوْا يَعْمَلُوْنَ ۝ فَغُلِبُوْا هُنَالِكَ وَانْقَلَبُوْا
صٰغِرِيْنَ ۝ وَاُلْقِىَ السَّحَرَةُ سٰجِدِيْنَ ۝ قَالُوْٓا
اٰمَنَّا بِرَبِّ الْعٰلَمِيْنَ ۝ رَبِّ مُوْسٰى وَهٰرُوْنَ ۝
قَالَ فِرْعَوْنُ اٰمَنْتُمْ بِهٖ قَبْلَ اَنْ اٰذَنَ لَكُمْ ۚ اِنَّ
هٰذَا لَمَكْرٌ مَّكَرْتُمُوْهُ فِى الْمَدِيْنَةِ لِتُخْرِجُوْا
مِنْهَآ اَهْلَهَا ۚ فَسَوْفَ تَعْلَمُوْنَ ۝ لَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ
وَاَرْجُلَكُمْ مِّنْ خِلَافٍ ثُمَّ لَاُصَلِّبَنَّكُمْ اَجْمَعِيْنَ ۝
قَالُوْٓا اِنَّآ اِلٰى رَبِّنَا مُنْقَلِبُوْنَ ۝ وَمَا تَنْقِمُ مِنَّآ
اِلَّآ اَنْ اٰمَنَّا بِاٰيٰتِ رَبِّنَا لَمَّا جَآءَتْنَا ۚ رَبَّنَآ اَفْرِغْ
عَلَيْنَا صَبْرًا وَّتَوَفَّنَا مُسْلِمِيْنَ ۝ وَقَالَ الْمَلَاُ مِنْ
قَوْمِ فِرْعَوْنَ اَتَذَرُ مُوْسٰى وَقَوْمَهٗ لِيُفْسِدُوْا فِى
الْاَرْضِ وَيَذَرَكَ وَاٰلِهَتَكَ ۚ قَالَ سَنُقَتِّلُ اَبْنَآءَهُمْ
وَنَسْتَحْىٖ نِسَآءَهُمْ ۚ وَاِنَّا فَوْقَهُمْ قٰهِرُوْنَ ۝ قَالَ
مُوْسٰى لِقَوْمِهِ اسْتَعِيْنُوْا بِاللّٰهِ وَاصْبِرُوْا ۚ اِنَّ
الْاَرْضَ لِلّٰهِ ۙ يُوْرِثُهَا مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ۚ وَ
الْعَاقِبَةُ لِلْمُتَّقِيْنَ ۝ قَالُوْٓا اُوْذِيْنَا مِنْ قَبْلِ
اَنْ تَاْتِيَنَا وَمِنْۢ بَعْدِ مَا جِئْتَنَا ۚ قَالَ عَسٰى رَبُّكُمْ
اَنْ يُّهْلِكَ عَدُوَّكُمْ وَيَسْتَخْلِفَكُمْ فِى الْاَرْضِ فَيَنْظُرَ
كَيْفَ تَعْمَلُوْنَ ۝

(104) మూసా ఇలా అన్నాడు. ''ఓ ఫిర్ఔన్! నేను విశ్వప్రభువు పంపగా వచ్చాను. (105) నా బాధ్యత కేవలం అల్లాహ్ పేరు తో సత్యం తప్ప మరేదీ పలకకుండా ఉండటం, నేను మీ వద్దకు మీ ప్రభువు తరపు నుండి స్పష్టమైన నిదర్శనం తీసుకొని వచ్చాను. కనుక నీవు ఇస్రాయీలు సంతానాన్ని నా వెంట పంపు'' (106) ఫిర్ఔన్ ఇలా అన్నాడు. ''ఒక వేళ నీవు ఏదైనా సూచనను తెస్తే దాన్ని తీసుకురా నీవు సత్యవంతుడివే అయితే. (107) మూసా తన చేతికర్రను విసిరాడు. అకస్మాత్తుగా అది ఒక మహాసర్పంగా మారిపోయింది. (108) అతను తన జేబులో నుండి చేతిని పైకి తీసాడు. ప్రేక్షకులందరి ముందూ అది మెరవసాగింది. (109) అప్పుడు ఫిర్ఔన్ జాతి నాయకులు పరస్పరం ఇలా అన్నారు. ''నిస్సందేహంగా ఈ వ్యక్తి నిపుణత గల మాంత్రికుడే. (110) మిమ్మల్ని మీ భూమి నుండి వెళ్ళగొట్టగోరుతున్నాడు. ఇప్పుడేమంటారో చెప్పండి ?'' (111) వాళ్ళంతా ఫిర్ఔను కు ఇలా సలహా ఇచ్చారు. ''అతన్ని , అతని సోదరున్ని నిర్బంధించి ఉంచండి. పట్టణాలకు వేగుల వాళ్ళను పంపండి. (112) నిపుణులైన మాంత్రికులందరినీ మీ వద్దకు తీసుకు రావటానికి'', (113) ఈ విధంగా మాంత్రికులు ఫిర్ఔను వద్దకు వచ్చారు. వారు ఇలా అన్నారు.'' మేము ఒక వేళ గెలిస్తే మాకు దీని ప్రతిఫలం లభిస్తుందా !'' (114) ఫిర్ఔన్ ఇలా సమాధానం ఇచ్చాడు.'' తప్పకుండా, మీరు మా సాన్నిధ్యానికి చేరువవుతారు. (115) వారు మూసాతో ఇలా అన్నారు. ''నీవు ముందు విసురుతావా లేదా మమ్మల్ని విసరమంటావా ? (116) మూసా ''సరే మీరే విసరండి'' అని అన్నాడు. వారు తమ పాచికలను విసిరి చూపులను మంత్రముగ్ధుల్ని చేస్తూ హృదయాలను భయకంపితులుగా చేసారు. గొప్ప మాయాజాలాన్ని సృష్టించారు.

(117) మేము మూసాకు "నీ చేతి కర్రను పారవెయ్యి" అని సూచించాము" అతను పారవెయ్యగానే క్షణంలో అది వారి కల్పిత మాయాజాలాన్ని మ్రింగి వేసింది. (118) ఈ విధంగా సత్యం నిరూపించబడింది. వారు కల్పించిన అసత్యం వోటమి పాలైంది. (119) ఫిర్ఔను, అతని సహచరులు పోటీలో పరాజితులయ్యారు. అంతా తల క్రిందులై, అవమానం పాలయ్యారు. (120) ఇక మాంత్రికుల మాయాజాలం వారిని సాష్టాంగ పడేలా చేసింది. (121) వెంటనే వారు ఇలా అన్నారు. "మేము సకల లోకాల ప్రభువును విశ్వసించాము" ఇంకా (122) మూసా, హారూన్ ల ప్రభువును. (123) ఫిర్ఔను ఇలా అన్నాడు. "మీకు నేను అనుమతించకముందే మీరు అతన్ని విశ్వసించారా ? నిస్సందేహంగా ఈ నగరం నుండి ప్రజలను తొలగించటానికి మీరంతా కలసి పన్నిన కుట్ర ఇది. అయితే సరే, దీని ఫలితం మీకే తెలుస్తుంది. (124) నేను మీ చేతులనూ, కాళ్ళనూ వ్యతిరేక దిశలో నరికి వేస్తాను. దానిపై మీ అందరినీ సిలువనెక్కిస్తాను. (125) వారు ఇలా సమాధానమిచ్చారు. "నిస్సందేహంగా మేము మరల వలసింది మా ప్రభువువైపునకే. (126) నీవు కేవలం ఈ విషయం పై పగతీర్చుకోదలచావు. అది మా ప్రభువు సూచనలు మా ముందుకు వచ్చినపుడు మేము వాటిని విశ్వసించామనేది మాత్రమే మా ప్రభూ, మాకు సహనం అధికంగా ప్రసాదించు ఇంకా మమ్మల్ని ముస్లిములుగా ఉన్న స్థితిలోనే మరణం ప్రసాదించు. (127) ఫిర్ఔనుతో అతని జాతి నాయకులు ఇలా అన్నారు. "మూసాను అతని జాతి వారినీ రాజ్యంలో కల్లోలం వ్యాపింపజేయటానికి నీ దాస్యాన్ని, నీ దేవతల దాస్యాన్ని విడిచి పెట్టటానికి నీవు స్వేచ్ఛగా వదలి పెడతావా ?" ఫిర్ఔను ఇలా అన్నాడు." నేను వారి కుమారులను చంపివేస్తాను. వారి కుమార్తెలను వదలి పెడతాను. వారిపై మాకు పటిష్టమైన అధికారం ఉంది. (128) మూసా తన జాతి వారితో ఇలా అన్నాడు. "సహాయం కొరకు అల్లాహ్ ను అర్థించండి, ఓర్పు వహించండి. నిస్సందేహంగా భూమి అల్లాహ్దే, తన దాసులలో తాను కోరిన వారిని దానికి వారసులుగా చేస్తాడు. అంతిమ సాఫల్యం దైవభీతి గలవారి కొరకే (129) వారు ఇలా అన్నారు. "నీవు రాకముందు కూడా మేము హింసించబడ్డాము. ఇప్పుడు నీవు వచ్చిన తర్వాత కూడా. అప్పుడు మూసా ఇలా పలికాడు. "మీ ప్రభువు మీ శత్రువులను నాశనం చేసి మిమ్మల్ని భూమిలో ప్రతినిధులుగా నియమించే సమయం దగ్గరలోనే ఉంది. మీరెలా ప్రవర్తిస్తారో ఆయన చూస్తాడు.

---

వెనుకటి ఆయతుల్లో నూహ్, హూద్ సాలిహ్, లూత్ మరియు షుఐబ్ ప్రవక్తల జాతుల వినాశనాన్ని గురించి ప్రస్తావించబడింది. ఎందుకంటే వారు తమ తమ ప్రవక్తలను తిరస్కారించారు.

ఇప్పుడు ఇక్కడ అల్లాహ్ శిక్షించే చట్టాన్ని గురించి వివరిస్తున్నాడు. ఒక జాతి సత్యాన్ని తిరస్కరిస్తే వారిని హెచ్చరిస్తూ స్వల్పమైన శిక్షలకు గురిచేస్తాను. వాటి వల్ల లాభం లేకపోతే వారికి సంపదలు, అనుగ్రహాలు, ఎలాంటి లోటు లేకుండా ప్రసాదిస్తాను. వారి ధన సంపదల్లో, సంతానంలో అభివృద్ధి ప్రసాదిస్తాను భోగ విలాసాల్లో వారు నాకు కృతజ్ఞతలు తెలుపటానికి బదులు వాటిలో మునిగి తేలుతూ తిరస్కారానికి గురవుతారు. అప్పుడు నేను కఠినమైన శిక్షను అవతరింపజేసి వారిని సర్వనాశనం చేసివేస్తాను.

94 వ వాక్యంలో ఒక్కొక్క ప్రవక్త గురించి, ఒక్కొక్క జాతి గురించి ప్రత్యేకంగా పేర్కొన్న తర్వాత ఇప్పుడు పూర్తి నియమావళిని పేర్కొనడం జరిగింది. దీన్ని ప్రతీ యుగంలో అల్లాహ్ ప్రవక్తలను పంపించే సమయంలో

వీటిని అవలంబిస్తాడు. ఒక ప్రవక్తను ఒక జాతి వైపు పంపించినపుడు మొదట ఆ జాతిని కష్టనష్టాలకు గురి చేయడం జరిగింది. కరువు, దారిద్ర్యం వ్యాధులు, వ్యాపార నష్టాలు యుద్ధాల్లో ఓటమి మొదలైన వాటికి గురి చేయబడతాయి. దాని వల్ల వారు సున్నిత మనస్కులు అవుతారు. దీని వల్ల ఆ జాతి అహంకారం, గర్వం మొదలైనవి తగ్గుతాయి. దాని అహంకారం, శక్తి, మత్తు, ధన సంపదల మత్తు విరిగి పోతుంది. దీని వల్ల మన పై ఒక శక్తి ఉందనీ అతని చేతుల్లోనే తమ జాతక చక్రం ఉందనీ తెలుసుకోవాలి. తద్వారా వారు హితోపదేశాలు వినడానికి తల వొగ్గుతారు. తమ ప్రభువు ముందు వినయవిధేయతలతో తల దించటానికి సిద్ధమౌతారు. ఒక వేళ ఈ అనువైన వాతావరణంలో కూడా వారి మనస్సు సత్యాన్ని స్వీకరించకపోతే ఆ జాతిని ధన సంపదల వ్యామోహానికి గురి చేయటం జరుగుతుంది. ఇక్కడ్నుండి ఆ జాతి వినాశనం మొదలవుతుంది. ఆ జాతి అనుగ్రహాలన్నింటినీ పొంది తన చెడ్డ రోజులను మరచిపోతుంది. ఆ జాతి నాయకులు తమ జాతిని కష్టనష్టాలు ఇవన్నీ అదృష్టం దురదృష్టం కావనీ ఇవన్నీ వస్తూ పోతూ ఉంటాయనే భావనకు గురిచేస్తారు. అందువల్ల కష్టాలు, ఆపదల వల్ల నైతికంగా గుణపాఠం నేర్చుకోవడం, శ్రేయోభిలాషి నుండి బోధనలను గ్రహించి దైవం ముందు తన నిస్సహాయతను ప్రదర్శించడం ఒక విధమైన బలహీనతగా భావిస్తున్నారు.

ఈ వాక్యాల్లో ఏ నియమాలను గూర్చి పేర్కొనటం జరిగిందో సరిగ్గా ఇవే నియమాలు ప్రవక్త (స) ను పంపినపుడు కూడా అవలంభించబడ్డాయి. పూర్వ జాతులు ఎలా తమ ప్రవక్తల పట్ల వ్యవహరించారో సూరే ఆరాఫ్ అవతరించబడినప్పుడు ఖురైషులలో ఇలాంటి గుణాలే బహిర్గతం కాసాగాయి. ప్రవక్త (స) దైవదౌత్యం తరువాత ఖురైషులు ప్రవక్త (స) కు వ్యతిరేకంగా కఠినంగా వ్యవహరించడం ప్రారంభించారు.

అప్పుడు ప్రవక్త (స) "ఓ అల్లాహ్ యూసుఫ్ (అ) కాలంలో ఏ విధంగా 7 సంవత్సరాలు కరువు వచ్చిందో అలాంటి కరువుతోనే వారికి వ్యతిరేకంగా నాకు సహాయపడు." అని ప్రార్థించారు. అల్లాహ్ ఖురైషులను కఠిన దారిద్ర్యానికి గురి చేసాడు. చివరికి పరిస్థితి ఎంత వరకు దిగజారిందంటే ప్రజలు శవాలను తినసాగారు. చర్మాలు, దుమ్ములు, ఉన్నిని తినసాగారు. చివరికి మక్కా ప్రజలతో పాటు అబూసుఫియాన్ కూడా వచ్చి ప్రవక్త (స) తో " మా గురించి " అల్లాహ్‌తో దుఆ చేయండి" అని అన్నారు. కాని ప్రవక్త (స) దుఆ వల్ల అల్లాహ్ ఆ గడ్డు దినాలను మంచి దినాలుగా మార్చిన తర్వాత వారి గర్వం, తిరస్కారం ముందు కన్నా అధికం అయిపోయింది. సున్నిత మనస్కులు గా మారిపోయిన వారిని కూడా అల్లరి మూకలు, దుర్మార్గులు కష్టనష్టాలు రావటం సహజం అని ఇవన్నీ కాలం ఎత్తు పల్లాలని ప్రగల్భాలు పలుకుతూ విశ్వాసుల్ని అడ్డగించడం ప్రారంభించారు. ఇవన్నీ క్రొత్త విషయాలేవీ కాని వీటికి భయపడి, మోసానికి గురై ప్రవక్త (స) వలలో చిక్కి పోకూడదని ప్రగల్భాలు పలకసాగారు. (వివరాలకు యూనుస్ 21, నహల్ (112) అల్‌మూమినూన్ 76, అద్దుఖాన్ 9,16 చూడండి.)

96 వ వాక్యంలో ఇక్కడ అహ్‌లుల్‌ఖురా అంటే వెనుకటి వాక్యాల్లో పేర్కొనబడిన తిరస్కారానికి గురైన జాతులుగా విశదపర్చబడింది. ఒక వేళ వారు విశ్వసించి రుజు మార్గాన్ని అవలంభిస్తే అల్లాహ్ వారితో ఈ విధంగా ప్రవర్తించేవాడు కాదని ఒకసారి అవకాశం ఇచ్చిన తర్వాత వారిని శిక్షించడం జరిగేది కాదు. దీనికి విరుద్ధంగా వారి కోసం భూమ్యాకాశాల నుండి అనేక అనుగ్రహాల ద్వారాలను తెరిచేవాడు. ఈ రెండు వాస్తవాలను గురించే

విశదపర్చబడింది. మొదటిది ఒక జాతికి వ్యవధిగా ధన సంపదలు ప్రాప్తించబడతాయి. అవి అల్లాహ్ కరుణా కటాక్షాలు కాకుండా వాటి ద్వారా పరీక్షించడం జరుగుతుంది. రెండవది విశ్వాసం మరియు దైవభీతి వల్ల తీర్పు దినం నాడు సాఫల్యం ఎలా లభిస్తోందో అదే విధంగా ఇహ లోకంలో ఒక జాతి వాటిని అవలంభిస్తే వారికి భూమ్యాకాశాల అనుగ్రహాలన్నీ లభిస్తాయి.

99 వ వాక్యంలో ''మక్ర్'' అనే పదం ఉపయోగించబడింది. అంటే కుట్ర అని అర్థం. ఒక వ్యక్తికి తెలియకుండా అతనికి వ్యతిరేకంగా అతన్ని నష్ట పరిచే నిర్ణయాన్ని మక్ర్ అంటారు. అందువల్లే అల్లాహ్ గురించి చాలా చోట్ల ''ఖైరుల్‌మాకిరీన్'' అంటే సరైన నిర్ణయం తీసుకునేవాడు అని అనడం జరిగింది. అంటే ఈ నిర్ణయం సత్కార్యాలకు వర్తిస్తుంది, పాపకార్యాలకూ వర్తిస్తుంది. ఈ వాక్యంలో ''అహ్లుల్‌ఖురా'' ను ఉద్దేశించి మక్కా వారిని, వాళ్ళు అల్లాహ్ శిక్ష నుండి తమ్ము తాము రక్షించుకోలేకపోయారని అల్లాహ్ శిక్ష వారిపై రాత్రి సమయంలో కూడా వచ్చింది. పగటి వేళ వారు తమ కార్యాల్లో నిమగ్నమయి ఉన్నప్పుడు కూడా వచ్చింది. అల్లాహ్ శిక్ష నుండి తప్పించుకోవటం ఎవరితరమూ కాదని హెచ్చరించబడింది. అందువల్ల ఎల్లప్పుడూ అల్లాహ్ కు భయపడుతూ, గుర్తుంచుకుంటూ జీవించాలి. దైవశిక్షకు గురి కానున్న వాళ్ళే దాన్ని గురించి ఎటువంటి ఆలోచనా, విచారణా లేకుండా జీవితం గడుపుతారు.

100 వ వాక్యంలో పూర్వపు నాశనమైన జాతిలో ప్రస్తుతం ఉన్న జాతి కి ఎన్నో గుణపాఠాలు ఉన్నాయి. ఈ జాతి వివేకంగా ఆలోచిస్తే ఎన్నో విషయాలను గ్రహించగలదు. కొంతకాలం క్రితం తన స్థానంలో సుఖభోగాలలో ఉన్న జాతి నాశనమయ్యిందంటే దానికి కారణాలేమిటి అల్లాహ్ వారి ని ఎందుకు శిక్షించాడు వాటి కారణాలు తెలిసిన తరువాత అలాంటి కార్యాలకు పాల్పడకుండా అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు విధేయులై ఉంటే ఇలాంటి జాతి తప్పకుండా సాఫల్యం పొందుతుంది. ఒక వేళ ఆ జాతి చారిత్రక సాక్షాలవల్ల గుణపాఠం నేర్చుకోకపోతే, తన్ను తాను మరచిపోతే అలాంటి జాతికి ఆలోచించే, ఉపదేశాలను గ్రహించే భాగ్యం కలుగదు. అల్లాహ్ చట్టంలో కళ్ళు మూసుకున్న వాడికి బలవంతంగా వెలుగును చూపించడం జరగదు.

101 వ వాక్యంలో బయ్యినాత్ అంటే సాక్షాధారాలు, జ్ఞాపికలు, మహిమలు సూచనలు అని అర్థం. అంటే మేము ప్రవక్తల ద్వారా సర్వవిధాలా వారిని ఉపదేశించిన తరువాతే వారిని నాశనం చేయడం జరిగింది. బనీ ఇస్రాయిల్ 15 లో మేము ప్రవక్తను పంపనంత వరకు, వారిని శిక్షించము. (తఫ్సీర్ అహ్‌సనుల్ బయాన్) వారి హృదయాలపై సీలు వేయడం అంటే ప్రవక్త వారి వద్దకు వచ్చినపుడు వారు వారిని విశ్వసించలేదు. ఎందుకంటే అంతకుముందు వారు సత్యాన్ని తిరస్కరించి ఉన్నారు. అంటే ముందు చేసిన పాపం కారణంగా వారికి విశ్వసించే భాగ్యం కలుగలేదు. దాన్నే తరువాతి వాక్యంలో సీలు వేయడంగా గుర్తించబడింది. ఇంకా సూరఅన్‌ఆమ్ 110 లో ''వీరు ఎలాంటి నీచులో మీకు తెలుసా వారి వద్దకు సూచనలు వచ్చినప్పటికీ వారు విశ్వసించరు. మేము వారి హృదయాలనూ, కళ్ళను త్రిప్పివేస్తాము మొదటిసారి కూడా వారు విశ్వసించలేదు.

(తఫ్సీర్ అహ్‌సనుల్ బయాన్)

102 వ వాక్యంలో కొందరు ఆత్మలు చేసిన ప్రమాణం అనీ మరికొందరు శిక్ష నుండి తప్పించుకోవటానికి ప్రవక్తలతో చేసిన ప్రమాణాలు అని మరికొందరు సామాన్యంగా పరస్పరం చేసే ప్రమాణాలు అని భావిస్తున్నారు. వాగ్దాన భంగం ఎవరితో చేసినాసరే పాపకార్యమే. (తఫ్సీర్‌అహ్సనుల్ బయాన్)

103 వ వాక్యంలో వెనుకటి వాక్యంలో నూహ్ (అ), హూద్ (అ), సాలిహ్ (అ), లూత్ (అ) మరియు షుఐబ్ (అ) మొదలైన ప్రవక్తల వారి జాతుల గురించి ప్రస్తావించిన తరువాత మూసా (అ) వృత్తాంతాన్ని ఇతర ప్రవక్తల కన్నా క్లుప్తంగా పేర్కొనడం జరిగింది. ఎందుకంటే అతనికి ఇవ్వబడిన మహిమలు ఇతరుల కన్నా అధికంగానూ, ధృఢంగానూ ఉన్నాయి. ఇదే విధంగా బనీ ఇస్రాయీల్‌లో అజ్ఞానం, ధిక్కారం కూడా ఇతరుల కన్నా అధికంగానే ఉండేవి. ఖురైషీలను హెచ్చరించటానికే పూర్వ ప్రవక్తల గురించి ప్రస్తావించడం జరిగింది. ఏ గీటురాయి ద్వారా వారిని పరీక్షించడం జరిగిందో ఆ గీటురాయే మీ ముందు ఉంది. ఒక వేళ మీరు కూడా తమ ప్రవక్తను తిరస్కరిస్తే ఆ పర్యవసానమే మీకూ రుచి చూడవలసి ఉంటుంది.

105 వ వాక్యంలో మూసా (అ) ఫిర్‌ఔన్ తో నేను విశ్వ ప్రభువు ప్రవక్తనని, ఇంకా నాకు అల్లాహ్ పై అసత్యపు అభాండాలు వేసే హక్కు లేదని, సత్యసందేశం ఇవ్వబడిన ప్రవక్తలందరూ అమానతుదారుగా పరిగణింపబడతారని, ఇందులో హెచ్చుతగ్గులు చేయడం మోసం అవుతుందని, ఇంకా ప్రవక్తలందరూ పాపాలకు అతీతులని చెప్పాడు. అందువల్ల మీరందరూ నన్ను విశ్వసించాలి. సత్యం మీ ముందుంది. నేను ఏనాడూ అబద్ధం పలకలేదు, ఏనాడూ మోసం చేయలేదు. దీనికి తోడు నా వాదనకు ఈ మహిమలు సమర్థిస్తున్నాయి. అందువల్ల మీరందరూ నా మాట నమ్మాలి, నన్ను విశ్వసించాలి. మూసా (అ) రెండు విషయాల గురించి ప్రచారం చేసారు. మొదటిది అల్లాహ్‌నే ఆరాధించాలి. విగ్రహాల్ని తిరస్కరించాలి. రెండవది ముస్లిములైన ఇస్రాయీల్ జాతి వారిని బానిసత్వం నుండి రక్షించి నాతో పంపాలి.

107-112 వాక్యాల్లో మూసా (అ) రెండు మహిమలను ప్రదర్శించారు. వాటిని 107-112 వాక్యాల్లో ప్రస్తావించటం జరిగింది. ఎందుకంటే మూసా (అ) కాలంలో మంత్ర విద్య, మాయాజాలం, కనికట్టు మొదలైనవి ప్రాముఖ్యాన్ని పొందాయి. వీటినే ఫిర్‌ఔన్ అతని మంత్రులు ప్రాధాన్యతనిచ్చేవారు.

ఈ రెండు సంఘటనల్ని కూడా వారు మంత్ర విద్యగానే భావించి మంత్రగాళ్ళ ద్వారా మూసా (అ) ను ఓడించటానికి కుట్రపన్నారు. సూరె తాహా 57-58 లో అల్లాహ్ ఇలా ఆదేశించాడు. ''ఫిర్‌ఔన్ అతని సభికులు ఇలా అన్నారు.'' ఓ మూసా ! నీవు నీ మంత్ర విద్య ద్వారా మమ్మల్ని మా భూమి నుండి వెళ్ళగొట్టాలనుకుంటున్నావా? మేము కూడా దీనికి సమాధానంగా మంత్ర విద్యను తీసుకు వస్తాము. స్థానం సమయం నిర్ణయం కావాలి. మనమందరం దీనికి కట్టుబడి ఉండాలి. మూసా (అ) దినాన్ని సమయాన్ని నిర్ణయించారు. ఈ విధంగా ప్రజలు అక్కడ వేల సంఖ్యలో హాజరయ్యారు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

113 వ వాక్యంలో మాంత్రికులు సుఖాలను కోరేవారు. తమ సుఖాల కోసమే మంత్ర తంత్ర విద్యలు చేసేవారు. వారు ఈ అవకాశాన్ని చూసి, ఇప్పుడు రారాజుకు మన అవసరం ఉంది. దీని వల్ల మనం ఎలాగైనా

లాభం పొందాలి. వెంటనే వారు తమ కష్టానికి ప్రతిఫలం నిర్ణయించారు. దీని పై ఫిర్‌ఔన్ ప్రతిఫలమే కాదు. మిమ్మల్ని నా రాజు కొలువులో ప్రత్యేక స్థానాన్నీ ఇస్తానని అన్నాడు. మంత్ర విద్య, మహిమలో చాలా తేడా ఉంది. మాంత్రికులు మంత్ర విద్య ప్రదర్శించినందుకు ప్రతి ఫలం కోరుతారు.

కాని ప్రవక్తలు మహిమలు ప్రదర్శించి ప్రతిఫలాన్ని ఆశించరు. వారు మహిమలు ప్రదర్శించినా సందేశ ప్రచారం చేసినా దానికి ఎలాంటి ప్రతిఫలాన్ని కోరరు. ఇంకా దాన్ని వ్యతిరేకిస్తూ, వీటికి ప్రతిఫలంగా మేము మీతో ఏదీ కోరడం లేదని అంటారు. (సూరేసాద్ 86)

**114-126 వాక్యాల వ్యాఖ్యానం :** ఈ మాంత్రికులకు యూదుల మాంత్రికులకూ వ్యత్యాసం ఉండేది. వీరు కేవలం తమ సంపాదన కోసం మంత్రతంత్రాలను ప్రదర్శించేవారు. రాజు కొలువులో ప్రవేశించినప్పుడు ఈనాడు ఒక గొప్ప ప్రవక్తతో పోటీ ఉందని వీరికే మాత్రం తెలియదు. ఒక క్రొత్త మాంత్రికుడు వచ్చాడని అతన్ని తన చేతి కర్రను విసిరితే పాముగా అయిపోతుందని భుజం క్రింది నుండి చేయి తీస్తే అది మెరుస్తుందని వారికి తెలియజేయబడింది. వీరందరూ ఈ ప్రదర్శనల కొరకు సిద్ధమై వచ్చారు. వీరికి తమ సామర్థ్యంపై గర్వంగా ఉండేది. అందువల్లే వారు మూసా (అ) తో ముందు నువ్వు విసురుతావా లేక మేము విసరాలా ? అని ఛాలెంజి చేసారు. అయితే వారే ముందు విసరాలని దానికి సమాధానంగా మూసా (అ) తన బాధ్యతను నిర్వర్తించాలనీ అల్లాహ్ నిర్ణయించాడు. అందువల్ల అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం ''ముందు మీరే విసరండని'' మూసా (అ) అన్నాడు. చూస్తూ ఉండగానే మాంత్రికులు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. త్రాళ్ళు, చేతికర్రలూ విసిరారు. అకస్మాత్తుగా అవి పాముల్లా మారి నిండు సభలో బుసలు కొట్టసాగాయి. వాస్తవంగా అవి పాములు కావు. -------అరబిక్----------- కాని ప్రజల కళ్ళకు అవి పాముల్లా కనబడసాగాయి. అప్పుడు అల్లాహ్ మూసాతో తన చేతి కర్రను విసరమని ఆదేశించాడు. అకస్మాత్తుగా అతని చేతి కర్ర మహా సర్పంగా మారి మాంత్రికుల పాములన్నింటినీ మ్రింగసాగింది. మాంత్రికుల శ్రమంతా వృదా అయ్యింది. అప్పుడు మాంత్రికులంతామూసాది మంత్రం కాదని మూసా (అ) ప్రవక్త అనీ, మూసా (అ) సందేశ ప్రచారం సత్యమని ఒప్పుకున్నారు. సత్యం వారి ముందు బహిర్గతం కాగానే వారందరూ వెంటనే సాష్టాంగ ప్రమాణం చేసి తాము ముస్లిములమని ప్రకటించారు. ఫిర్‌ఔన్, అతని సభికులు తాము పన్నిన పన్నాంగం తమ పైనే పడిందని ఊహించి మాంత్రికులను హెచ్చరికలు చేయడం భయభ్రాంతులు చేయడం ప్రారంభించారు. కాని అప్పటికే మాంత్రికులు విశ్వాసంతో తమ హృదయాలు నింపుకొని ఉన్నారు. ఈ కారణంగా వారు కష్టనష్టాలు భరించడానికి సిద్ధమయ్యారు. కాని ఇస్లాంను విడువడానికి సంసిద్ధత వ్యక్తం చేయలేదు.

127 వ వాక్యంలో ప్రతి యుగంలో పాపాత్ములు కల్లోలాలు సృష్టిస్తూ పుణ్యాత్ములను కల్లోలాలను సృష్టించేవారుగా, ఉపద్రవాలను ప్రోత్సహించేవారుగా, రుజుమార్గాన్ని, ఏకత్వాన్ని భ్రష్టత్వంగా పేర్కొంటారు. కుమారులను నరికి వేసే ఆలోచన ఎందుకంటే వారి సంతతి అభివృద్ధి చెందకూడదని, వారి కుమార్తెలను విడిచి పెట్టడం ఎందుకంటే స్త్రీలు పురుషులను ఎదుర్కోలేరని వీరిని తమ బానిసలుగా చేసి హింసించటానికి.

(అహ్‌సనుల్ బయాన్).

128 వ వాక్యంలో మూసాకి ముందు మరియు మూసా కాలంలో ఇంకా మాంత్రికులు ఇస్లాం స్వీకరించిన తర్వాత వారిపై జరిగిన అత్యాచారాలను, హింసలను సూచించడం జరిగింది.

129 వ వాక్యంలో మూసా (అ) వారితో భయం, విచారం చెందవద్దని, అతి త్వరలో మీ శత్రువు నాశనం అవుతాడని, మీకు అధికారం ప్రసాదిస్తాడని అక్కడి నుండి మిమ్మల్ని పరీక్షించడం ప్రారంభం అవుతుందని, ఇప్పుడు మీకు కష్టనష్టాల ద్వారా పరీక్షించడం జరుగుతుందని తరువాత అనుగ్రహాలన్నిటినీ ప్రసాదించి అధికారం, ప్రభుత్వం ఇచ్చి పరీక్షించడం జరుగుతుందని బోధించారు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

---

**130-149 అనువాదం**

(130) మేము ఫిర్ఔన్ జాతిని ఎన్నో సంవత్సరాల వరకు కరువుకూ, పంటల నష్టాలకూ గురి చేసాము. వారు గ్రహించాలనీ (131) కాని వారి స్థితి ఎలా ఉండేదంటే మంచిరోజులు వచ్చినపుడు వారు, దీనికే మేము అర్హులం'' అని అనేవారు. గడ్డురోజులు వచ్చినపుడు వారు మూసాను , అతని అనుచరులనూ తమకు అపశకునం గా భావించేవారు. వాస్తవానికి వారి అపశకునం అల్లాహ్ చేతుల్లోనే ఉంది. కాని వారిలో చాలా మంది జ్ఞానానికి దూరంగా ఉన్నారు. (132) వారు మూసా తో ఇలా అన్నారు. ''నీవు మమ్మల్ని మంత్రాలకు గురి చేయటానికి ఏ మంత్రం ప్రదర్శించినా మేము నిన్ను విశ్వసించేవాళ్ళం మాత్రం కాము'' (133) మేము వారి పైకి తుఫానును పంపాము, మిడతల దండును పేలును కప్పలను, రక్తాన్ని ప్రయోగించాము. ఈ సూచనలన్నింటినీ ప్రత్యేకంగా ప్రయోగించాము. కాని వారు అహంకారంగానే ప్రవర్తించారు. వారు మహా నేరస్తులు. (134) ఆపద వారిపై అవతరించిన ప్రతిసారీ ఇలా అనేవారు. ఓ మూసా! నీకు నీ ప్రభువు తరపు నుండి లభించిన వాగ్దానం ఆధారంగా మా కొరకు ప్రార్థించు. నీవు మా నుండి ఈ ఆపదను తొలగిస్తే మేము నిన్ను విశ్వసిస్తాము ఇంకా ఇస్రాయీలు సంతానాన్ని నీ వెంట పంపుతాము. (135) కాని మేము మా శిక్షను వారి నుండి ఒక

وَلَقَدْ اَخَذْنَآ اٰلَ فِرْعَوْنَ
بِالسِّنِيْنَ وَنَقْصٍ مِّنَ الثَّمَرٰتِ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ۝
فَاِذَا جَآءَتْهُمُ الْحَسَنَةُ قَالُوْا لَنَا هٰذِهٖ ۚ وَاِنْ
تُصِبْهُمْ سَيِّئَةٌ يَّطَّيَّرُوْا بِمُوْسٰى وَمَنْ مَّعَهٗ ۗ
اَلَآ اِنَّمَا طٰٓئِرُهُمْ عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا
يَعْلَمُوْنَ ۝ وَقَالُوْا مَهْمَا تَاْتِنَا بِهٖ مِنْ اٰيَةٍ لِّتَسْحَرَنَا
بِهَا ۙ فَمَا نَحْنُ لَكَ بِمُؤْمِنِيْنَ ۝ فَاَرْسَلْنَا عَلَيْهِمُ
الطُّوْفَانَ وَالْجَرَادَ وَالْقُمَّلَ وَالضَّفَادِعَ وَ
الدَّمَ اٰيٰتٍ مُّفَصَّلٰتٍ ۣ فَاسْتَكْبَرُوْا وَكَانُوْا قَوْمًا
مُّجْرِمِيْنَ ۝ وَلَمَّا وَقَعَ عَلَيْهِمُ الرِّجْزُ قَالُوْا يٰمُوْسَى
ادْعُ لَنَا رَبَّكَ بِمَا عَهِدَ عِنْدَكَ ۚ لَئِنْ كَشَفْتَ
عَنَّا الرِّجْزَ لَنُؤْمِنَنَّ لَكَ وَلَنُرْسِلَنَّ مَعَكَ بَنِيْٓ
اِسْرَآءِيْلَ ۝ فَلَمَّا كَشَفْنَا عَنْهُمُ الرِّجْزَ اِلٰٓى اَجَلٍ هُمْ
بٰلِغُوْهُ اِذَا هُمْ يَنْكُثُوْنَ ۝

నిర్ణీత కాలం వరకు తొలగించినప్పుడల్లా వారు తప్పకుండా దాన్ని చేరుకోవలసిన వారు తమ వాగ్దానాన్ని భంగం చేసేవారు. (136) అప్పుడు మేము వారితో ప్రతీకారం తీర్చుకున్నాము. వారిని సముద్రంలో ముంచి వేసాము. ఎందుకంటే వారు మా సూచనలను తిరస్కరించారు. ఇంకా వాటి పట్ల అలక్ష్యంగా ప్రవర్తించారు. (137) వారి స్థానంలో బలహీనులైన వారందరినీ మేము తూర్పు పడమరలకు వారసులుగా చేసాము. అందులో మేము శుభాలను నింపాము. ఈ విధంగా నీ ప్రభువు ఇస్రాయీలు సంతతికి చేసిన వాగ్దానం నెరవేరింది. ఎందుకంటే వారు సహనం వహించారు. ఇంకా ఫిర్ఔను, అతని జాతి చేసిన నిర్మాణాలన్నింటినీ మేము నేలమట్టం చేసాము. (138) మేము ఇస్రాయీలు సంతతిని సముద్రాన్ని దాటించాము. తరువాత వారు ఒక జాతి ప్రజల వద్దకు రావడం జరిగింది. ఆ జాతివారు తమ విగ్రహాల ఆరాధనలో నిమగ్నమయి ఉన్నారు. వారు ఇలా అన్నారు. ''ఓ మూసా! వాళ్ళలాంటి ఆరాధ్యుణ్ణి మా కోసం కూడా తయారు చేయి. మూసా (అ) ఇలా అన్నాడు. ''నిస్సందేహంగా మీరు అజ్ఞానులే (139) వీరు అవలంభిస్తున్న విధానం నాశనం అయ్యేదే, వారు చేస్తూ ఉన్న పని కూడా అసత్యమైనదే. (140) మూసా ఇలా అన్నాడు. '' నేను అల్లాహ్‌ను కాదని ఇంకో దైవాన్ని మీ కొరకు అన్వేషించాలా ? వాస్తవంగా అల్లాహ్‌యే ప్రపంచంలోని ఇతర జాతుల కంటే మీకు ప్రాముఖ్యాన్ని ప్రసాదించాడు. ( 141) అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు. ''మేము మీకు ఫిర్ఔన్ ప్రజల బారి నుండి విముక్తి ప్రసాదించిన సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకోండి. వారు మిమ్మల్ని ఘోరహింసకు గురి చేసేవారు. మీ కుమారులను వధించేవారు. మీ స్త్రీలను మాత్రం విడిచిపెట్టేవారు. ఇందులో మీ ప్రభువు తరపు నుండి ఒక కఠిన పరీక్ష ఉండేది. (142) మేము మూసాను ముప్పది రోజుల కోసం పిలిచాము. తరువాత పది రోజులు పొడిగించాము. ఈ విధంగా

فَانْتَقَمْنَا مِنْهُمْ فَاَغْرَقْنٰهُمْ
فِي الْيَمِّ بِاَنَّهُمْ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَكَانُوْا عَنْهَا
غٰفِلِيْنَ ۝ وَاَوْرَثْنَا الْقَوْمَ الَّذِيْنَ كَانُوْا يُسْتَضْعَفُوْنَ
مَشَارِقَ الْاَرْضِ وَمَغَارِبَهَا الَّتِيْ بٰرَكْنَا فِيْهَا ؕ
وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ الْحُسْنٰى عَلٰى بَنِيْٓ اِسْرَآءِيْلَ ۙ
بِمَا صَبَرُوْا ؕ وَدَمَّرْنَا مَا كَانَ يَصْنَعُ فِرْعَوْنُ وَ
قَوْمُهٗ وَمَا كَانُوْا يَعْرِشُوْنَ ۝ وَجٰوَزْنَا بِبَنِيْٓ
اِسْرَآءِيْلَ الْبَحْرَ فَاَتَوْا عَلٰى قَوْمٍ يَّعْكُفُوْنَ عَلٰٓى
اَصْنَامٍ لَّهُمْ ۚ قَالُوْا يٰمُوْسَى اجْعَلْ لَّنَآ اِلٰهًا كَمَا
لَهُمْ اٰلِهَةٌ ؕ قَالَ اِنَّكُمْ قَوْمٌ تَجْهَلُوْنَ ۝ اِنَّ هٰٓؤُلَآءِ
مُتَبَّرٌ مَّا هُمْ فِيْهِ وَبٰطِلٌ مَّا كَانُوْا يَعْمَلُوْنَ ۝
قَالَ اَغَيْرَ اللّٰهِ اَبْغِيْكُمْ اِلٰهًا وَّهُوَ فَضَّلَكُمْ
عَلَى الْعٰلَمِيْنَ ۝ وَاِذْ اَنْجَيْنٰكُمْ مِّنْ اٰلِ فِرْعَوْنَ
يَسُوْمُوْنَكُمْ سُوْٓءَ الْعَذَابِ ۚ يُقَتِّلُوْنَ اَبْنَآءَكُمْ
وَيَسْتَحْيُوْنَ نِسَآءَكُمْ ؕ وَفِيْ ذٰلِكُمْ بَلَآءٌ
مِّنْ رَّبِّكُمْ عَظِيْمٌ ۝ وَوٰعَدْنَا مُوْسٰى ثَلٰثِيْنَ
لَيْلَةً وَّاَتْمَمْنٰهَا بِعَشْرٍ فَتَمَّ مِيْقَاتُ رَبِّهٖٓ اَرْبَعِيْنَ
لَيْلَةً ۚ وَقَالَ مُوْسٰى لِاَخِيْهِ هٰرُوْنَ اخْلُفْنِيْ فِيْ
قَوْمِيْ وَاَصْلِحْ وَلَا تَتَّبِعْ سَبِيْلَ الْمُفْسِدِيْنَ ۝
وَلَمَّا جَآءَ مُوْسٰى لِمِيْقَاتِنَا وَكَلَّمَهٗ رَبُّهٗ ۙ قَالَ
رَبِّ اَرِنِيْٓ اَنْظُرْ اِلَيْكَ ؕ قَالَ لَنْ تَرٰىنِيْ وَلٰكِنِ
انْظُرْ اِلَى الْجَبَلِ فَاِنِ اسْتَقَرَّ مَكَانَهٗ فَسَوْفَ
تَرٰىنِيْ ۚ فَلَمَّا تَجَلّٰى رَبُّهٗ لِلْجَبَلِ جَعَلَهٗ دَكًّا وَّخَرَّ
مُوْسٰى صَعِقًا ۚ فَلَمَّآ اَفَاقَ قَالَ سُبْحٰنَكَ تُبْتُ
اِلَيْكَ وَاَنَا اَوَّلُ الْمُؤْمِنِيْنَ ۝ قَالَ يٰمُوْسٰٓى اِنِّيْ
اصْطَفَيْتُكَ عَلَى النَّاسِ بِرِسٰلٰتِيْ وَبِكَلَامِيْ ۖ
فَخُذْ مَآ اٰتَيْتُكَ وَكُنْ مِّنَ الشّٰكِرِيْنَ ۝ وَكَتَبْنَا لَهٗ
فِي الْاَلْوَاحِ مِنْ كُلِّ شَيْءٍ مَّوْعِظَةً وَّتَفْصِيْلًا

అతని ప్రభువు నిర్ణీత గడువు నలభై రోజులు అయింది. మూసా తన సోదరుడైన హారూన్‌తో ఇలా అన్నాడు. ''నా తరువాత నీవు నా జాతి వారికి నాయకత్వం వహించు. సరిగ్గా వ్యవహరించు. విచ్చిన్న కారుల మార్గాన్ని అవలంబించకు'' (143) మా నిర్ణయం ప్రకారం మూసా (అ) చేరినప్పుడు అతని ప్రభువు అతనితో సంభాషించాడు. అప్పుడు ఇలా మనవి చేసుకున్నాడు. ''నా ప్రభూ! నిన్ను చూసే భాగ్యాన్ని ప్రసాదించు. '' ఇలా సెలవిచ్చాడు. ''నీవు నన్ను చూడలేవు. కాస్త ఆ కొండ వైపు చూడు. అది తన స్థానంలో స్థిరంగా ఉంటే నీవు నన్ను చూడగలవు. ఈ విధంగా అతని ప్రభువు ఆ కొండపై తన తేజస్సును ప్రసరింపజేసి దానిని భస్మం చేసేసాడు. మూసా స్పృహ తప్పి పోయాడు. తెలివి వచ్చిన తర్వాత ఇలా అన్నాడు. ''నీవు పరిశుద్ధుడవు, నేను నీ సన్నిధిలో పశ్చాత్తాపం చెందుతున్నాను. ఇంకా అందరికంటే మొదటి విశ్వాసిని నేనే.

لِكُلِّ شَيْءٍ ۚ فَخُذْهَا بِقُوَّةٍ وَأْمُرْ قَوْمَكَ يَأْخُذُوا
بِأَحْسَنِهَا ۚ سَأُورِيكُمْ دَارَ الْفَاسِقِينَ ۝ سَأَصْرِفُ
عَنْ آيَاتِيَ الَّذِينَ يَتَكَبَّرُونَ فِي الْأَرْضِ بِغَيْرِ الْحَقِّ
وَإِنْ يَرَوْا كُلَّ آيَةٍ لَا يُؤْمِنُوا بِهَا وَإِنْ يَرَوْا سَبِيلَ
الرُّشْدِ لَا يَتَّخِذُوهُ سَبِيلًا وَإِنْ يَرَوْا سَبِيلَ الْغَيِّ
يَتَّخِذُوهُ سَبِيلًا ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ كَذَّبُوا بِآيَاتِنَا وَكَانُوا
عَنْهَا غَافِلِينَ ۝ وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَلِقَاءِ
الْآخِرَةِ حَبِطَتْ أَعْمَالُهُمْ ۚ هَلْ يُجْزَوْنَ إِلَّا مَا
كَانُوا يَعْمَلُونَ ۝ وَاتَّخَذَ قَوْمُ مُوسَىٰ مِنْ بَعْدِهِ
مِنْ حُلِيِّهِمْ عِجْلًا جَسَدًا لَهُ خُوَارٌ ۚ أَلَمْ يَرَوْا أَنَّهُ
لَا يُكَلِّمُهُمْ وَلَا يَهْدِيهِمْ سَبِيلًا ۘ اتَّخَذُوهُ وَكَانُوا
ظَالِمِينَ ۝ وَلَمَّا سُقِطَ فِي أَيْدِيهِمْ وَرَأَوْا أَنَّهُمْ
قَدْ ضَلُّوا قَالُوا لَئِنْ لَمْ يَرْحَمْنَا رَبُّنَا وَيَغْفِرْ لَنَا
لَنَكُونَنَّ مِنَ الْخَاسِرِينَ ۝

(144) అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు. ''ఓ మూసా! నా సందేశ ప్రచారం చేయటానికి, నాతో సంభాషించటానికి ప్రజలందరి కంటే నీకే ప్రాధాన్యత ఇచ్చి నేను నిన్నే ఎన్నుకున్నాను. కనుక నేనిచ్చిన దాన్ని తీసుకో కృతజ్ఞుడవై ఉండు. (145) తరువాత మేము ప్రతి రంగానికి చెందిన హితబోధనూ, స్పష్టమైన మార్గదర్శకత్వాన్నీ శిలాఫలకాల పై వ్రాసి మూసాకు ఇచ్చాము.'' అతనితో ఇలా అన్నాము. '' ఈ ఉపదేశాలను ధృడంగా పట్టుకో మరియు వాటి ఉత్తమ భావాలను అనుసరించండని నీ జాతి వారిని ఆజ్ఞాపించు. త్వరలోనే నేను నీకు దుర్మార్గుల గృహాలను చూపిస్తాను. (146) అన్యాయంగా భూమిపై అహంకారంగా ప్రవర్తించిన వారి దృష్టిని నేను నా సూచనల నుండి మరలిస్తాను. వారు సూచనలన్నీ చూచినా వాటిని ఎన్నటికీ విశ్వసించరు. ఒక వేళ రుజు మార్గాన్ని పొందినా వారు దాన్ని అవలంభించలేరు. వక్ర మార్గం కనిపిస్తే వెంటనే ఆ మార్గాన్ని అవలంభిస్తారు. ఇలా ఎందుకు జరిగిందంటే వారు మా సూచనలను తిరస్కరించారు. ఇంకా వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. (147) మా సూచనలను , పరలోక సమావేశాన్నీ తిరస్కరించిన వారి కర్మలన్నీ వ్యర్థమైపోతాయి. వారు చేసింది తప్ప మరేదైనా ప్రతిఫలం పొందగలరా ? (148) మూసా తరువాత అతని జాతి వారు తమ ఆభరణాలతో ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారు చేసారు. దాని నుండి ఒక రకమైన ధ్వని వచ్చేది. అది వారితో మాట్లాడలేదనీ, మార్గదర్శికత్వం చేయలేదనీ వారికి తెలియదా ? అయినప్పటికీ వారు దాన్ని ఆరాధ్య దైవంగా భావించుకున్నారు. వారు పరమ దుర్మార్గులు. (149) వారి అంధకారపు తెరలు తొలగిపోయినప్పుడు, తాము వాస్తవానికి మార్గం తప్పామని గ్రహించారు. అప్పుడు ఇలా అన్నారు. '' మా ప్రభువు గనుక మా పై దయ చూపకపోతే, మమ్మల్ని మన్నించకపోతే మేము సర్వనాశనం అయిపోతాము.''

వెనుకటి వాక్యాల్లో ముస్లిం పిల్లలు వధించబడేవారని అమ్మాయిలను విడిచి పెట్టడం జరిగేదని తెలియజేయబడింది. మూసా జాతి వారు మూసాతో తమరు రాక ముందు కూడా మేము హింసకు గురవుతున్నాం ఇప్పుడు తమరు ప్రవక్తగా వచ్చిన తరువాత కూడా హింసా దౌర్జన్యాలను భరిస్తున్నామని విన్నవించుకున్నారు. అప్పుడు మూసా త్వరలో అల్లాహ్ మీ శత్రువును నాశనం చేస్తాడని మీకు గౌరవం అధికారం ప్రసాదిస్తాడని ఓదార్చాడు. ఇప్పుడు ఈ వాక్యాల్లో అల్లాహ్ ఇస్రాయీల్ సంతతి కొరకు సముద్రం లో మార్గం సృష్టించాడని వారు క్షేమంగా దాన్ని దాటి అవతలి ఒడ్డుకు చేరుకున్నారని, ఫిర్ఔన్ని, అతని సైన్యాన్ని సముద్రం మధ్యలో ముంచి నాశనం చేసాడని, ఈ విధంగా ఆ కాలం ముస్లిములకు విజయాన్ని, సాఫల్యాన్ని అల్లాహ్ ప్రసాదించాడని పేర్కొనబడింది.

130 వ వాక్యంలో '' ఆలెఫిర్ ఔన్'' అంటే ఫిర్ఔను జాతివారు. ''సినీన్'' అంటే కరువు కాటకాలు వర్షాలు లేక వృక్షాలు, చెట్లు, పొలాలు చీడ పురుగులకు గురయి పంటలు లేకపోవుట. వారు అత్యాచారాలను, అహంకారాన్ని, తిరస్కార మార్గాన్ని, అజ్ఞానాన్ని వదలి రుజుమార్గం అవలంభిస్తారని ఈ విధంగా వారిని పరీక్షించడం జరిగింది.

131-132 వాక్యాల్లో హసనతున్ అంటే మంచి అంటే పప్పు ధాన్యాలు, పళ్ళు, పంటలూ పుష్కలంగా పండుట. ''సయ్యి అతున్'' అంటే చెడు అంటే కరువు. దారిద్ర్యం, పంటలు లేకపోవటం. ఫిర్ఔన్ జాతి వారు తమకు మంచి జరిగితే మా శ్రమకు ప్రతిఫలం అని అంటున్నారు. చెడు జరిగితే ఇదంతా మూసా (అ) అతని అనుచరుల అపశకునం వల్ల జరిగిందని భావిస్తున్నారు (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్). 132 వ వాక్యంలో వారు సత్య తిరస్కారానికి గురయ్యారనీ దైవాదేశాలనూ, మహిమలను కూడా మంత్ర విద్యగానే భావించారనీ పేర్కొనబడింది.

తూఫాన్ అంటే వరదలు, అధిక వర్షపాతం వీటి వల్ల ప్రతీ వస్తువూ మునిగిపోతుంది. లేదా అధికంగా మరణాలు సంభవించడం దీనివల్ల ప్రతి ఇంట్లో విచారకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. మిడతలు వారి ధాన్యాల, పళ్ల తోటలను పొలాలను నాశనం చేసేవి. పేను మానవుని శరీరంపై, వెంట్రుకల్లో లేదా చీడపురుగులు ఇవి ఆహార ధాన్యాల్లో ఏర్పడి సర్వనాశనం చేస్తాయి. మానవుడు పేళ్ళంటే అసహ్యించుకుంటాడు. వాటి ఆధిక్యత వల్ల అశాంతికి గురవుతాడు. వీటిని దైవ శిక్ష రూపంలో ప్రయోగిస్తే మరీ అంతులేని బాధకు గురవుతాడు. ఇదే విధంగా చీడ పురుగులు కూడా ఆర్థిక స్థితిని చిన్నాభిన్నం చేయటానికి తక్కువేమీ కావు. ఇదే విధంగా కప్పలు వంటకాల్లో, పడకల్లో, ధాన్యాల్లో ప్రతి చోట కప్పలమయం అయితే మానవుని జీవితం దుర్భరం అయిపోతుంది. రక్తం అంటే త్రాగే ప్రతీ వస్తువూ రక్తంగా మారిపోయేది. ఇవన్నీ దైవ శిక్షల రూపంలో వీరి పై ప్రయోగించడం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

135 వ వాక్యంలో దైవ శిక్ష అవతరించినప్పుడల్లా మూసా (అ) వద్దకు వస్తారు. తమ గురించి దుఆ చేయమని ప్రాధేయపడతారు. ఇంకా విశ్వసిస్తామని, బనీ ఇస్రాయీల్ని స్వాతంత్రం ఇస్తామని వాగ్దానాలు చేస్తారు. కాని మూసా (అ) దుఆ ప్రభావం వల్ల శిక్ష దూరం కాగానే వాగ్దానాన్ని భంగం చేసేవారు. స్పష్టమైన సూచనలు వారిముందు పెట్టినను విశ్వసించని దురదృష్టవంతులుగానే మిగిలారు.

137 వ వాక్యంలో ఫిర్‌ఔన్ బనీ ఇస్రాయీల్ జాతి వారిని బానిసత్వానికి గురి చేసి ఉంచాడు. దీనికి తోడు వారిపై అత్యాచారాలు చేస్తూ ఉండేవాడు. అందువల్ల ఈజిప్టులో వీరు వెనుకబడిన బలహీనులుగా పరిగణింపబడేవారు. కాని ఇలాంటి వెనుకబడిన వారినీ, బలహీనుల్నీ అల్లాహ్ ప్రభువులుగా అధికారులుగా, నాయకులుగా చేసి వేసాడు. వారి భూమి అంటే ఫలస్తీన్ అని అర్థం. అక్కడ అల్లాహ్ బనీ ఇస్రాయీల్ జాతి వారిని ఆధిక్యతను ప్రసాదించాడు. ఈ విధంగా అల్లాహ్ తన దాసులతో చేసిన వాగ్దానాన్ని పూర్తి చేసి చూపాడు. దీన్ని గురించి సూరేఖసస్‌లో ఉంది.

138-141 వ్యాఖ్యానం

ఈ వాక్యంలో బనీ ఇస్రాయీల్ జాతి అజ్ఞానాన్ని, అమాయకత్వాన్నీ, పేర్కొనడం జరిగింది. ఏ అల్లాహ్ అయితే వారిని ఫిర్‌ఔన్ నుండి కాపాడి, వారి కళ్ళ ముందే ఫిర్‌ఔన్‌ని, అతని సైన్యాన్నీ ముంచివేసి వారిని తన మహిమతో సముద్రం దాటించాడో సముద్రం దాటిన తరువాత ఆ అల్లాహ్‌నే వదలి తమ స్వహస్తాలతో చెక్కిన విగ్రహాన్ని ఆరాధ్యునిగా ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. మూసా (అ) వారి అజ్ఞానాన్నికి సమాధానమిస్తూ ఆ విగ్రహాలు, పూజారులు మిమ్మల్ని మోసానికి గురి చేసాయని, వారి పర్యవసానం, వారి కర్మలూ నాశనం, నష్టం అనీ హెచ్చరించాడు. అల్లాహ్ మీ కు ఇన్నీ అనుగ్రహాలు ప్రసాదించాడనీ, మీకు ఇతరులపై ప్రత్యేకతను ప్రసాదించాడనీ, అలాంటి అల్లాహ్‌ను వదలి రాతి, చెక్క విగ్రహాలను ఆరాధించటం చాలా నీచమైన మరియు అధర్మమైన కృతఘ్నత అవుతుందనీ బోధించటం జరిగింది. 141 వ వాక్యంలో వీరిని పరీక్షించడాన్ని గురించి వివరించబడింది.

142 వ వాక్యంలో బనీ ఇస్రాయీల్ బానిసత్వపు బంధనాల నుండి విముక్తి పొందిన తర్వాత దానికొక జీవిత విధానం అవసరం ఏర్పడింది. అందువల్ల అల్లాహ్ మూసా (అ) ని తూర్ కొండపై ముప్పది దినాల కొరకు రమ్మని ఆదేశించాడు. తరువాత 10 రోజులు పెంచి నలభై రోజులుగా నిర్ణయించాడు. ఇక్కడికి వెళ్ళినప్పుడు తన సోదరున్ని తన స్థానంలో నియమించాడు. హారూన్ బనీ ఇస్రాయీల్‌ని కనిపెట్టుకొని ఉన్నారు. వారికి మంచిని ఆదేశిస్తూ, చెడును నిర్మూలిస్తూ తన బాధ్యతను నిర్వర్తించారు. (వివరాలకు తైసీరుర్రహ్మాన్, చూడండి)

148 వ వాక్యంలో మూసా (అ) తౌరాత్‌ను తీసుకోవటానికి తూర్ కొండవైపు బయల్దేరారు. తొందరపాటుకు పేరు పొందిన ఇస్రాయీల్ జాతి అతన్నివిడిచి ఉండలేకపోయింది. ప్రజలు అనేక విధాలుగా మాట్లాడసాగారు. వీరి సంఘంలో చేరిన వంచకుడు, మోసగాడైన సామిరీకి శిల్ప కళ గురించి కొంత జ్ఞానం ఉండేది. అతడు ప్రజల వద్ద నుండి బంగారం, వెండి తీసుకొని ఒక చోట చేర్చి ఆవుదూడ రూపంలో ఒక అద్భుత విగ్రహాన్ని తయారు చేసాడు. అందులో నుంచి ఆవుదూడ అరుపు వంటి శబ్దం వచ్చేది. ఈజిప్టు కాలంలో గోపూజ సర్వసామాన్యంగా ఉండేది. అందువల్లే వారు ఆవుదూడ పూజకు ప్రభావితులయ్యారు. వారి ప్రవక్త వెళ్ళగానే కృత్రిమ ఆరాధ్యున్ని తయారు చేసుకున్నారు.

150-170 అనువాదం

(150) మూసా ఆగ్రహంగా, విచారంతో తన జాతి వద్దకు మరలి వచ్చి వెంటనే ఇలా అన్నాడు. ''నేను లేనప్పుడు మీరు చాలా చెడుగా ప్రవర్తించారు. మీ ప్రభువు ఆజ్ఞ కోసం నిరీక్షించే ఓర్పు కూడా మీలో కొరవడిందా ? '' అతను శిలా ఫలకాలను విసిరి వేసాడు. తన సొదరుని తల వెంట్రుకలను పట్టుకొని అతన్నిలాగాడు. హారూన్ ఇలా అన్నాడు. ''ఓ నా సొదరుడా ! ఈ ప్రజలు నన్ను వశ పరచుకున్నారు. ఇంకా నన్ను చంపేసేవారే కనుక నీవు శత్రువులకు నా పై నవ్వే అవకాశం ఇవ్వకు. నన్ను దుర్మార్గుల్లా చేసి వేయకు (151) అప్పుడు మూసా ఇలా అన్నాడు. ''ప్రభూ ! నన్నూ నా సోదరున్నీ క్షమించు, మమ్మల్ని నీ కారుణ్యంలోనికి ప్రవేశింపజెయ్యి. నీవే అందరికంటే అధికంగా కారుణ్యం ప్రసాదించేవాడవు. (152) ఆవుదూడ ను ఆరాధ్యదైవంగా చేసుకున్నవారు తప్పకుండా తమ ప్రభువు ఆగ్రహానికి గురవుతారు. ఇంకా ఇహలోకంలో అవమానం పాలవుతారు. అసత్యాలు కల్పించేవారికి మేము ఈ విధంగానే శిక్షిస్తాము. (153) పాపం చేసిన తరువాత పశ్చాత్తాపపడి, విశ్వసించేవారు నిశ్చయంగా నీ ప్రభువును క్షమించేవాడుగా, కరుణించేవాడుగా చూస్తారు. (154) కోపం తగ్గిన తరువాత, మూసా ఆ శిలాఫలకాలను తన చేతుల్లోకి తీసుకున్నాడు. వాటిలో తమ ప్రభువుకు భయపడేవారి కొరకు మార్గదర్శకత్వం మరియు కారుణ్యం ఉన్నాయి. (155) మేము ఆదేశించిన సమయానికి హాజరవటానికి మూసా తన జాతి నుండి డబ్బై మందిని ఎన్నుకున్నాడు. వారిని ఒక తీవ్ర భూకంపం వచ్చి పట్టుకున్నప్పుడు మూసా ఇలా మనవి చేసుకున్నాడు. ''నా ప్రభూ ! నీవు తలచుకుంటే ముందే వీళ్ళనూ, నన్నూ నాశనం చేసి ఉండేవాడవు. మాలోని కొందరు అజ్ఞానులు చేసిన అపరాధానికి నీవు మా అందరినీ నాశనం చేస్తావా ? ఇది మీరు పెట్టిన ఒక పరీక్ష మీరు

وَلَمَّا رَجَعَ مُوسَىٰٓ إِلَىٰ
قَوْمِهِۦ غَضْبَٰنَ أَسِفًا قَالَ بِئْسَمَا خَلَفْتُمُونِى
مِنۢ بَعْدِىٓ ۖ أَعَجِلْتُمْ أَمْرَ رَبِّكُمْ ۖ وَأَلْقَى ٱلْأَلْوَاحَ
وَأَخَذَ بِرَأْسِ أَخِيهِ يَجُرُّهُۥٓ إِلَيْهِ ۚ قَالَ ٱبْنَ أُمَّ إِنَّ
ٱلْقَوْمَ ٱسْتَضْعَفُونِى وَكَادُوا۟ يَقْتُلُونَنِى فَلَا
تُشْمِتْ بِىَ ٱلْأَعْدَآءَ وَلَا تَجْعَلْنِى مَعَ ٱلْقَوْمِ
ٱلظَّٰلِمِينَ ۝ قَالَ رَبِّ ٱغْفِرْ لِى وَلِأَخِى وَأَدْخِلْنَا
فِى رَحْمَتِكَ ۖ وَأَنتَ أَرْحَمُ ٱلرَّٰحِمِينَ ۝ إِنَّ ٱلَّذِينَ
ٱتَّخَذُوا۟ ٱلْعِجْلَ سَيَنَالُهُمْ غَضَبٌ مِّن رَّبِّهِمْ وَذِلَّةٌ
فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ۚ وَكَذَٰلِكَ نَجْزِى ٱلْمُفْتَرِينَ ۝
وَٱلَّذِينَ عَمِلُوا۟ ٱلسَّيِّـَٔاتِ ثُمَّ تَابُوا۟ مِنۢ بَعْدِهَا وَءَامَنُوٓا۟
إِنَّ رَبَّكَ مِنۢ بَعْدِهَا لَغَفُورٌ رَّحِيمٌ ۝ وَلَمَّا سَكَتَ
عَن مُّوسَى ٱلْغَضَبُ أَخَذَ ٱلْأَلْوَاحَ ۖ وَفِى نُسْخَتِهَا
هُدًى وَرَحْمَةٌ لِّلَّذِينَ هُمْ لِرَبِّهِمْ يَرْهَبُونَ ۝
وَٱخْتَارَ مُوسَىٰ قَوْمَهُۥ سَبْعِينَ رَجُلًا لِّمِيقَٰتِنَا ۖ
فَلَمَّآ أَخَذَتْهُمُ ٱلرَّجْفَةُ قَالَ رَبِّ لَوْ شِئْتَ
أَهْلَكْتَهُم مِّن قَبْلُ وَإِيَّٰىَ ۖ أَتُهْلِكُنَا بِمَا فَعَلَ
ٱلسُّفَهَآءُ مِنَّآ ۖ إِنْ هِىَ إِلَّا فِتْنَتُكَ تُضِلُّ بِهَا
مَن تَشَآءُ وَتَهْدِى مَن تَشَآءُ ۖ أَنتَ وَلِيُّنَا فَٱغْفِرْ
لَنَا وَٱرْحَمْنَا ۖ وَأَنتَ خَيْرُ ٱلْغَٰفِرِينَ ۝ وَٱكْتُبْ لَنَا
فِى هَٰذِهِ ٱلدُّنْيَا حَسَنَةً وَفِى ٱلْءَاخِرَةِ إِنَّا هُدْنَآ
إِلَيْكَ ۚ قَالَ عَذَابِىٓ أُصِيبُ بِهِۦ مَنْ أَشَآءُ ۖ وَ
رَحْمَتِى وَسِعَتْ كُلَّ شَىْءٍ ۚ فَسَأَكْتُبُهَا لِلَّذِينَ
يَتَّقُونَ وَيُؤْتُونَ ٱلزَّكَوٰةَ وَٱلَّذِينَ هُم بِـَٔايَٰتِنَا
يُؤْمِنُونَ ۝

الَّذِينَ يَتَّبِعُونَ الرَّسُولَ النَّبِيَّ
الْأُمِّيَّ الَّذِي يَجِدُونَهُ مَكْتُوبًا عِندَهُمْ فِي
التَّوْرَاةِ وَالْإِنجِيلِ يَأْمُرُهُم بِالْمَعْرُوفِ وَيَنْهَاهُمْ
عَنِ الْمُنكَرِ وَيُحِلُّ لَهُمُ الطَّيِّبَاتِ وَيُحَرِّمُ عَلَيْهِمُ
الْخَبَائِثَ وَيَضَعُ عَنْهُمْ إِصْرَهُمْ وَالْأَغْلَالَ الَّتِي كَانَتْ
عَلَيْهِمْ ۚ فَالَّذِينَ آمَنُوا بِهِ وَعَزَّرُوهُ وَنَصَرُوهُ
وَاتَّبَعُوا النُّورَ الَّذِي أُنزِلَ مَعَهُ ۙ أُولَٰئِكَ هُمُ
الْمُفْلِحُونَ ۝ قُلْ يَا أَيُّهَا النَّاسُ إِنِّي رَسُولُ اللَّهِ
إِلَيْكُمْ جَمِيعًا الَّذِي لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۖ
لَا إِلَٰهَ إِلَّا هُوَ يُحْيِي وَيُمِيتُ ۖ فَآمِنُوا بِاللَّهِ وَ
رَسُولِهِ النَّبِيِّ الْأُمِّيِّ الَّذِي يُؤْمِنُ بِاللَّهِ وَكَلِمَاتِهِ
وَاتَّبِعُوهُ لَعَلَّكُمْ تَهْتَدُونَ ۝ وَمِن قَوْمِ مُوسَىٰ
أُمَّةٌ يَهْدُونَ بِالْحَقِّ وَبِهِ يَعْدِلُونَ ۝ وَقَطَّعْنَاهُمُ
اثْنَتَيْ عَشْرَةَ أَسْبَاطًا أُمَمًا ۚ وَأَوْحَيْنَا إِلَىٰ مُوسَىٰ
إِذِ اسْتَسْقَاهُ قَوْمُهُ أَنِ اضْرِب بِّعَصَاكَ الْحَجَرَ ۖ
فَانبَجَسَتْ مِنْهُ اثْنَتَا عَشْرَةَ عَيْنًا ۖ قَدْ عَلِمَ
كُلُّ أُنَاسٍ مَّشْرَبَهُمْ ۚ وَظَلَّلْنَا عَلَيْهِمُ الْغَمَامَ وَ
أَنزَلْنَا عَلَيْهِمُ الْمَنَّ وَالسَّلْوَىٰ ۖ كُلُوا مِن طَيِّبَاتِ
مَا رَزَقْنَاكُمْ ۚ وَمَا ظَلَمُونَا وَلَٰكِن كَانُوا أَنفُسَهُمْ
يَظْلِمُونَ ۝ وَإِذْ قِيلَ لَهُمُ اسْكُنُوا هَٰذِهِ الْقَرْيَةَ
وَكُلُوا مِنْهَا حَيْثُ شِئْتُمْ وَقُولُوا حِطَّةٌ وَادْخُلُوا الْبَابَ
سُجَّدًا نَّغْفِرْ لَكُمْ خَطِيئَاتِكُمْ ۚ سَنَزِيدُ الْمُحْسِنِينَ ۝
فَبَدَّلَ الَّذِينَ ظَلَمُوا مِنْهُمْ قَوْلًا غَيْرَ الَّذِي قِيلَ
لَهُمْ فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِجْزًا مِّنَ السَّمَاءِ بِمَا كَانُوا
يَظْلِمُونَ ۝ وَاسْأَلْهُمْ عَنِ الْقَرْيَةِ الَّتِي كَانَتْ
حَاضِرَةَ الْبَحْرِ إِذْ يَعْدُونَ فِي السَّبْتِ إِذْ
تَأْتِيهِمْ حِيتَانُهُمْ يَوْمَ سَبْتِهِمْ شُرَّعًا وَيَوْمَ لَا

కోరిన వారిని దీని ద్వారా వక్రమార్గానికి గురిచేస్తారు. ఇంకా మీరు కోరిన వారికి మార్గదర్శకత్వాన్ని ప్రసాదిస్తారు మీరే మా సంరక్షకులు ! కనుక మమ్మల్ని క్షమించండి. మా పై దయ చూపండి. మీరే అందరికంటే అధికంగా క్షమించేవారు. (156) మా కొరకు ఇహలోకపు మేలునూ వ్రాయండి. పరలోకంలో మేము మీ వైపునకే మరలాము. ఇలా సమాధానం ఇవ్వబడింది. ''నేను కోరిన వారిని శిక్షిస్తాను, కాని ప్రతి వస్తువునూ నా కారుణ్యం ఆవరించి ఉంది. నేను దానిని నా పట్ల విధేయులై ఉండే వారి కొరకూ, జకాత్ చెల్లించేవారి కొరకూ, నా వాక్యాలను విశ్వసించేవారి కొరకు వ్రాస్తాను. (157) ఈ ప్రవక్తను నిరక్షరాస్యుడైన సందేశహరుణ్ణి అనుసరించేవారు, అతని ప్రస్తావన వారికి తమ వద్ద ఉన్న తౌరాతు ఇంజీలు గ్రంధాలలో లభిస్తుంది. అతను వారికి మంచిని ఆజ్ఞాపిస్తాడు. చెడు నుండి నిరోధిస్తాడు. వారి కొరకు పరిశుద్ధమైన వస్తువులను ధర్మ సమ్మతం చేస్తాడు అపరిశుద్ధమైన వాటిని నిషేధిస్తాడు. వారి పై ఉన్నభారాన్ని దించుతాడు. వారు బంధింపబడి ఉన్న శృంఖలాలను త్రెంచుతాడు. కనుక అతన్ని విశ్వసించి సమర్థించీ, అతన్ని సహకరించీ, అతనితో పాటూ అవతరించబడిన జ్యోతిని అనుసరించేవారు మాత్రమే సాఫల్యం పొందేవారు. (158) ఓ ముహమ్మద్ ఇలా ప్రకటించు '' ఓ మానవులారా ! నేను మీ అందరి వైపునకు వచ్చిన అల్లాహ్ ప్రవక్తను. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఆయనే మృత్యువును ప్రసాదిస్తాడు. కనుక అల్లాహ్‌ను విశ్వసించండి. ఇంకా అతని నిరక్షరాస్యుడైన ప్రవక్తను అతను అల్లాహ్‌ను, ఆయన సూక్తులనూ విశ్వసిస్తాడు. అతన్నే అనుసరించండి. మీరు సరైన మార్గం పొందడానికి. (159) మూసా జాతిలో సత్యం ప్రకారం హితబోధ చేసే, న్యాయం చేసే ఒక వర్గం కూడ ఉండేది. (160)

يَسْبِتُونَ ۙ لَا تَأْتِيهِمْ ۚ كَذَٰلِكَ ۚ نَبْلُوهُم بِمَا
كَانُوا يَفْسُقُونَ ۝ وَإِذْ قَالَتْ أُمَّةٌ مِّنْهُمْ لِمَ
تَعِظُونَ قَوْمًا ۙ اللَّهُ مُهْلِكُهُمْ أَوْ مُعَذِّبُهُمْ
عَذَابًا شَدِيدًا ۖ قَالُوا مَعْذِرَةً إِلَىٰ رَبِّكُمْ وَلَعَلَّهُمْ
يَتَّقُونَ ۝ فَلَمَّا نَسُوا مَا ذُكِّرُوا بِهِ أَنجَيْنَا الَّذِينَ
يَنْهَوْنَ عَنِ السُّوءِ وَأَخَذْنَا الَّذِينَ ظَلَمُوا
بِعَذَابٍ بَئِيسٍ بِمَا كَانُوا يَفْسُقُونَ ۝ فَلَمَّا
عَتَوْا عَن مَّا نُهُوا عَنْهُ قُلْنَا لَهُمْ كُونُوا قِرَدَةً
خَاسِئِينَ ۝ وَإِذْ تَأَذَّنَ رَبُّكَ لَيَبْعَثَنَّ عَلَيْهِمْ
إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ مَن يَسُومُهُمْ سُوءَ الْعَذَابِ ۗ
إِنَّ رَبَّكَ لَسَرِيعُ الْعِقَابِ ۖ وَإِنَّهُ لَغَفُورٌ رَّحِيمٌ ۝
وَقَطَّعْنَاهُمْ فِي الْأَرْضِ أُمَمًا ۖ مِّنْهُمُ الصَّالِحُونَ وَ
مِنْهُمْ دُونَ ذَٰلِكَ ۖ وَبَلَوْنَاهُم بِالْحَسَنَاتِ وَالسَّيِّئَاتِ
لَعَلَّهُمْ يَرْجِعُونَ ۝ فَخَلَفَ مِن بَعْدِهِمْ خَلْفٌ
وَرِثُوا الْكِتَابَ يَأْخُذُونَ عَرَضَ هَٰذَا الْأَدْنَىٰ وَ
يَقُولُونَ سَيُغْفَرُ لَنَا وَإِن يَأْتِهِمْ عَرَضٌ مِّثْلُهُ
يَأْخُذُوهُ ۚ أَلَمْ يُؤْخَذْ عَلَيْهِم مِّيثَاقُ الْكِتَابِ
أَن لَّا يَقُولُوا عَلَى اللَّهِ إِلَّا الْحَقَّ وَدَرَسُوا مَا فِيهِ ۗ
وَالدَّارُ الْآخِرَةُ خَيْرٌ لِّلَّذِينَ يَتَّقُونَ ۗ أَفَلَا
تَعْقِلُونَ ۝ وَالَّذِينَ يُمَسِّكُونَ بِالْكِتَابِ وَأَقَامُوا
الصَّلَاةَ إِنَّا لَا نُضِيعُ أَجْرَ الْمُصْلِحِينَ ۝

మేము ఆ జాతిని పన్నెండు వంశాలు గా విభజించి, వాటిని శాశ్వత వర్గాలుగా తీర్చిదిద్దాము. మూసాను అతని జాతి వారు నీళ్ళు అడిగినప్పుడు మేము అతన్ని తన చేతికర్రతో కొండరాయిని కొట్టు అని సంజ్ఞ చేసాము. అప్పుడు ఆ రాయి నుండి పన్నెండు ఊటలు పెల్లుబికాయి. ప్రతి వర్గం వారు తాము నీళ్ళు పొందే స్థలాన్ని నిర్ణయించుకున్నారు. మేము వారిపై మేఘాల నీడను కల్పించాము. వారిపై మన్నవసల్వాలను దింపాము. ''మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమైన పదార్థాలను తినండి.'' అని అన్నాము. కాని తరువాత వారు పాల్పడింది మాకు అన్యాయం చేయటం కాదు. తమకు తామే అన్యాయం చేసుకున్నారు. (161) వారిని ఇలా ఆజ్ఞాపించటం జరిగింది. '' ఈ పట్టణం లోకి పోయి నివసించండి. దాని ద్వారా మీ ఇష్టప్రకారం ఆహారం పొందండి. ఇంకా ''హిత్తతున్'' అంటూ వెళ్ళండి. సజ్దా చేస్తూ పట్టణ ద్వారం లో ప్రవేశించండి. మేము మీ అపరాధాలను మన్నిస్తాము మంచి వైఖరి కలిగి ఉండేవారిని అధికంగా అనుగ్రహించి సత్కరిస్తాము.'' (162) కాని వారిలోని దుర్మార్గులు తమకు బోధించబడిన దాన్ని మార్చివేసారు. మేము వారి దుర్మార్గానికి ఫలితంగా వారి పైకి ఆకాశం నుండి శిక్షను పంపాము. (163) సముద్రానికి సమీపంగా ఉన్న ఆ పట్టణాన్ని గురించి కూడా వారిని కొంచెం అడుగు. అక్కడి ప్రజలు సబ్త్ (శనివారం) రోజున దైవాజ్ఞలను ఉల్లంఘించేవారు. ఇంకా చేపలు సబ్త్ నాడే వారి ముందు ఎగిరెగిరి నీటి పైకి వస్తూ ఉండేవి. ఇతర దినాలలో అవి వచ్చేవి కావు. ఇలా ఎందుకు జరిగిందంటే, మేము వారి అవిధేయతల కారణంగా వారిని పరీక్షకు గురి చేస్తూ ఉండేవారము. (164) ఇంకా వారిలోని ఒక వర్గం మరొక వర్గం తో ఇలా అన్నారు. ''మీరు హితబోధ ఎందుకు చేస్తున్నారు అల్లాహ్ నాశనం చేయనున్న వారికి లేదా కఠినంగా శిక్షించనున్నవారికి?'' వారు ఇలా సమాధానం ఇచ్చారు.'' మేము మీ ప్రభువు ముందు క్షమింపబడటానికి ఇదంతా చేస్తున్నాము ఇంకా వారు అవిధేయతకు దూరంగా ఉంటారనే ఆశతో చేస్తున్నాము. (165) చివరకు వారు తమకు జ్ఞాపకం చెయ్యబడిన హితబోధను పూర్తిగా విస్మరించినపుడు, మేము చెడు నుండి ప్రజలను వారించే వారిని రక్షించాము. దుర్మార్గులైన వారినందరినీ వారి అవిధేయతల కారణంగా కఠిన శిక్షకు గురి చేస్తాము. (166) తరువాత వారు, తాము నిషేధించబడిన దానినే తల బిరుసుతనంలో చేస్తూ పోయారు. అప్పుడు మేము ఇలా అన్నాము.'' నీచులు

హీనులూ అయిన కోతులుగా మారిపోండి'' (167) నీ ప్రభువు ప్రకటించిన సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకో. ప్రళయదినం వచ్చే వరకు నేను తప్పకుండా ఇస్రాయీలు సంతతి వారిని తీవ్ర యాతనకు గురి చేసే ప్రజల అదుపులో ఉండేలా చేస్తూ ఉంటాను. నిశ్చయంగా నీ ప్రభువు శిక్షించడంలో వడి గలవాడు. నిశ్చయంగా ఆయన కరుణతో, మన్నింపుతో వ్యవహరించేవాడూను. (168) మేము వారిని భూమిలో ముక్కలుగా చేసి నా నా జాతులుగా విభజించాము. వారిలో కొందరు సజ్జనులు, మరికొందరు దీనికి భిన్నంగా ఉన్నారు. మేము వారిని మంచీ చెడుల ద్వారా పరీక్షకు గురి చేస్తూ వచ్చాము. బహుశా వారు మరలి వస్తారని, (169) ఆ పై పూర్వపు తరాల తరువాత అయోగ్యులైన వారు వారికి వారసులయ్యారు. వారు దైవ గ్రంధానికి వారసులై కూడా తుచ్ఛమైన ఐహిక లాభాలను సేకరిస్తున్నారు. పైగా ఇలా అంటారు. '' మేము క్షమింపబడతామని ఆశిస్తున్నాము.'' ఆ ఐహిక సంపదే ముందుకు వస్తే, మళ్ళీ దాన్ని వారు తటాలున అందుకుంటారు. సత్యమైన దాన్నే అల్లాహ్ పేరుతో పలకాలని వారి నుండి గ్రంథ ప్రమాణం తీసుకోవడం జరగలేదా ? గ్రంథంలో వ్రాయబడి ఉన్న దానిని స్వయంగా వారే చదివారు. పరలోక నివాస దైవభక్తి పరాయణులకు మాత్రమే ఉన్నతమైనది. మీరు ఈ మాత్రం దాన్ని గ్రహించలేరా ? (170) గ్రంథాన్ని పాటించే, సమాజును స్థాపించే సద్వర్తనుల ప్రతి ఫలాన్ని మేము నిశ్చయంగా వ్యర్థం చెయ్యము.

---

**ఆయతుల సంబంధం :** వెనుకటి ఆయతుల్లో అల్లాహ్ బనీ ఇస్రాయిలుకు ప్రసాదించిన అనుగ్రహాలను గురించి ప్రసాదాలను గురించి పేర్కొనబడింది. ఇప్పుడు ఈ ఆయతుల్లో బనీ ఇస్రాయీలు అల్లాహ్ అనుగ్రహాలకు బదులుగా ధిక్కారానికి, అవిధేయతకు పాల్పడ్డారు. ఈ కారణంగా అల్లాహ్ వారిని నిచమైన కోతులుగా మార్చివేసాడని పేర్కొనబడింది. ఈ వాక్యంలో అల్లాహ్ (త) హారూన్ (అ) ని ఒక ఆరోపణ నుండి విముక్తి ప్రసాదించాడు. దీన్ని యూదులు బలవంతంగా అతనిపై మోపారు. బైబిలులో ఆవుదూడ ఆరాధన సంఘటన ను ఈ విధంగా పేర్కొనడం జరిగింది. మూసా (అ) కొండ నుండి దిగడంలో ఆలస్యం అయింది. అప్పుడు బనీ ఇస్రాయిల్ అసహానానికి లోనయి హారూన్ (అ) తో మా కొరకు ఒక ఆరాధ్యుడు ఏర్పాటు చేయి అని అనగా హారూన్ (అ) వారు కోరిన విధంగా బంగారంతో ఒక ఆవు దూడ విగ్రహాన్ని తయారు చేసాడు. దాన్ని చూసిన వెంటనే బనీ ఇస్రాయీలు జాతి అంతా ఒకేసారి ఇదే మీ ఆరాధ్యదైవం ఇదే మిమ్మల్ని ఈజిప్టు నుండి రక్షించింది. అని కేకలు వేయసాగారు. ఆ తరువాత హారూన్ (అ) దానికి ఒక మందిరాన్ని ఏర్పాటు చేసారు. అందరినీ ఒక చోట చేర్చి ఆ విగ్రహం ముందు బలి ఇవ్వాలని ప్రకటించారు. బైబిలు (32: 1,6) ఖుర్ఆన్ దీన్ని వివరించి ఈ అసత్యాన్ని ఆరోపణను ఖండించింది.

ఇంకా వాస్తవాన్ని తెలియపరుస్తూ ఈ పాపం హారూన్ (అ) ది కాదని ఇది సామిరీ కుతంత్రం అని స్పష్టం చేసింది.
**157 వ వ్యాఖ్యానం :** మూసా (అ) 155 వ వాక్యంలో చేసిన దుఆకు 156 లో అల్లాహ్ సమాధానం ఇచ్చాడు. '' నేను తలచుకున్న వారిని శిక్షిస్తాను. కాని నా కారుణ్యం సమస్త వస్తువులనూ ఆవరించి ఉంది. దీని తరువాత సందర్భాన్ని బట్టి వెంటనే బనీ ఇస్రాయీల్ కి ప్రవక్త (స) ని అనుసరించ మని సందేశం ఇవ్వబడింది. మీ పై దైవ కారుణ్యం అవతరించబడటానికి మూసా (అ) కాలంలో ఉన్న షరతులే ఈనాడు ఉన్నాయి. అతనికి అవిధేయత చూపితే దైవధిక్కారం అవుతుంది. అందువల్ల ప్రవక్త (స) ని అనుసరించండి. అతన్ని ప్రవక్తగా స్వీకరించండి. తప్పకుండా అల్లాహ్ కారుణ్యం మీ వెంట ఉంటుంది.

**159 వ వాక్యం వ్యాఖ్యానం :** వెనుకటి ఆయతుల్లో బనీ ఇస్రాయిల్ గురించి ప్రస్తావించడం జరిగింది. మధ్య సందర్భాన్ని బట్టి ప్రవక్త (స) ని స్వీకరించమని పేర్కొనబడింది. మళ్ళీ ప్రధానాంశం గురించి చర్చించటం జరిగింది.

**160 వ వాక్యం వ్యాఖ్యానం :** బనీ ఇస్రాయిల్‌ని 12 వంశాలుగా విభజించి వర్గాలుగా చేయడం జరిగింది. సూరేమాయిదా 12 వ వాక్యంలో ప్రస్తావించబడిన బనీ ఇస్రాయిల్‌లోని ఒక వర్గాన్ని గురించి సూచించడం జరిగింది. ఈ వాక్యంలో అల్లాహ్ ప్రసాదించిన మూడు వరాలను గురించి ప్రస్తావించటం జరిగింది. (1) మొదటి వరం 12 వంశాల కొరకు నీటి ఏర్పాటు చేయడం (2) రెండవది సూర్యరశ్మి నుండి మేఘాల ద్వారా వారిని కాపాడటం జరిగింది. (3) మూడవది వారి కొరకు ఆహారంగా మన్ వ సల్వాలను దించటం జరిగింది. ఇతర వివరాలకు బఖరహ్ 57-60 తైసీరుర్రహ్మాన్ చూడండి.

**163- వ వాక్యం వ్యాఖ్యానం :** సబ్త్ అంటే శనివారం దీన్ని బనీ ఇస్రాయిల్ కొరకు పర్వదినంగా నియమించడం జరిగింది. అల్లాహ్ బనీ ఇస్రాయిలు నుండి అనేక తరాలుగా ఈ వాగ్దానాన్ని తీసుకోవటం జరిగింది. అంటే ఈ రోజు ప్రాపంచిక ఏ కార్యం తలపెట్టరాదు. ముఖ్యంగా తీర ప్రాంతాలకు చెందిన యూదులను శనివారం చేపల వేట చేయరాదని హెచ్చరించడం జరిగింది. వారి దైవ పరీక్ష నిమిత్తం శనివారం నాడే చేపలు అధికంగా వచ్చేవి. ఒడ్డు వరకూ వచ్చి కనబడేవి. ఇతర దినాల్లో ఈ విధంగా వచ్చేవి కావు. కాని వారు దైవ పరీక్షలో విఫలమయ్యారు. ఎందుకంటే వాళ్ళు శనివారం ఒడ్డుకు వచ్చిన చేపలు మళ్ళీ నీటిలోనికి పోకుండా అడ్డుకట్టవేసేవారు. ఆదివారం ఆ చేపలను వేటాడేవారు. అల్లాహ్ వారిని వారి పూర్వపు పాపాల కారణంగా ఈ పరీక్షకు గురి చేసాడు. వారి అవిధేయత బట్టబయలు కావాలని ఇంకా వారు దైవశిక్షకు అర్హులు అవ్వాలనీ. (తైసీరుర్రహ్మాన్)

**166 వ వాక్యం వ్యాఖ్యానం :** అల్లాహ్ వారి ఈ వాగ్దాన భంగం, వంకల సాకుల కారణంగా వారిని కోతులుగా మార్చి శిక్షించాడు. 167 వ వాక్యంలో ఇకనైనా మీరు మా ఆజ్ఞ పాలన చేయకపోతే, విధేయత పాటించకపోతే మీ పై తీర్పుదినం వరకు క్రూరమైన పాలకులను నియమిస్తామని హెచ్చరించటం జరిగింది. తఫ్సీర్ ఇబ్నె కసీర్ - 165. లో కోతులు గా మార్చబడిన తరువాత కొంత కాలం వరకు సజీవంగా ఉన్నారని ఆ తరువాత మరణించారని పేర్కొనబడింది. వారి సంతానం వృద్ధి చెందలేదు. ఒక ఉల్లేఖనలో వారు మూడు రోజుల వరకు సజీవంగా ఉన్నారని, అవిధేయత కు పాల్పడిన ఏ జాతి మూడు రోజుల కంటే అధికంగా సజీవంగా ఉండలేదని పేర్కొనబడింది. (ఇబ్నెకసీర్).

**167-170 వ్యాఖ్యానం :** ప్రతి యుగంలో తమ ప్రవక్తలను విశ్వసించేవారు కూడా ఉండేవారు. వారిలో కొందరు ప్రవక్త (స) కాలాన్ని కూడా పొంది ఇస్లాం స్వీకరించారు. మరికొందరు దైవాదేశాలను ధిక్కరించి విశ్వసించలేదు. వీరిలో కొందరు దైవ గ్రంథాన్ని మార్పులకు గురి చేసారు. తమకు లాభం ఉన్న దాన్ని ఉంచేవారు. తమకు నష్టం కలిగించే దాన్ని తౌరాతు నుండి తీసివేసేవారు. తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యాఖ్యానించి తమకు ఇష్టం ఉన్న వాటిని ప్రజల ముందుకు తెచ్చేవారు ఈ విధంగా వారు తమ్ము తాము నరకానికి గురి చేసేవారు ఇంకా మాకు అల్లాహ్ ప్రశ్నించడం జరగదని భావించేవారు ఇవన్నీ కేవలం ఇహలోక సుఖం కొరకే చేసేవారు. వీటిని గురించి బఖరహ్

179-181 , తౌబా / 34 లో పేర్కొనబడింది. 159 లో మూసా జాతిలో రుజు మార్గం పై నడిచే వారు కూడా కొందరున్నారని పేర్కొనబడింది. ఇంకా 170 లో దైవగ్రంథాన్ని అనుసరించేవారి ప్రతి ఫలం నాశనం కాదని తెలియజేయబడింది. రెండు చోట్ల స్పష్టంగా వివరణ ఇవ్వబడింది. పుణ్యాత్ముల పుణ్యం వృధా కాదని ఇంకా వారికి అల్లాహ్ పూర్తి ప్రతిఫలం ప్రసాదిస్తాడని అభయం ఇవ్వబడింది.

---

171-186 అనువాదం

(171) ఆ సంఘటనను వారికి గుర్తు చేయి అప్పుడు మేము పర్వతాన్ని తెచ్చి దానిని ఒక గొడుగుగా వారిపై కప్పాము. అది తమ పై పడుతుందేమే అని వారు భ్రమపడ్డారు. అప్పుడు మేము వారితో ఇలా అన్నాము. ''మేము మీకు ప్రసాదించిన గ్రంథాన్ని దృఢంగా పట్టుకోండి. అందులో వ్రాయబడి ఉన్నదానిని జ్ఞాపకం ఉంచుకోండి. దాని ఫలితంగా మీరు చెడు నడతకు దూరంగా ఉండటం జరుగుతుంది. (172) ఓ ప్రవక్తా ! ప్రజలకు ఆ సమయాన్ని గురించి గుర్తుచేయి అప్పుడు నీ ప్రభువు ఆదము సంతతి యొక్క వీపుల నుండి వారి సంతానాన్ని తీసి ఇంకా స్వయంగా వారిని వారికే సాక్షులుగా నిలబెట్టి ఇలా అడిగాడు. ''నేను మీ ప్రభువును కానా ? వారు ఇలా అన్నారు. ''నిశ్చయంగా మీరే మా ప్రభువు. మేము దీనికి సాక్ష్యమిస్తున్నాము. మేము ఇలా ఎందుకు చేసామంటే తీర్పుదినం నాడు మీరు ''మాకు ఈ విషయం తెలియదు'' అని అనకుండా ఉండేందుకు (173) లేదా '' మా తాత ముత్తాతలు మాకంటే ముందే సాటి కల్పించటాన్ని ప్రారంభించారు. మేము వారి సంతతికి జన్మించాము. పాపాత్ములు చేసిన నేరానికి మీరు మమ్మల్ని శిక్షిస్తారా ?'' అని అనకుండా ఉండటానికి (174) ఈ విధంగా మేము సూచనలను స్పష్టపరుస్తాము. వారు మరలి రావాలని. (175) ఓ ప్రవక్తా ! ఆ వ్యక్తి వృత్తాంతాన్ని వారికి వినిపించు. అతనికి మేము మా వాక్యాల జ్ఞానాన్ని ప్రసాదించాము. కాని అతడు వాటిని పాటించకుండా విముఖుడై పోయాడు. చివరకు షైతాను అతన్ని వెంబడించాడు.

وَاِذْ نَتَقْنَا الْجَبَلَ فَوْقَهُمْ كَاَنَّهٗ ظُلَّةٌ وَّظَنُّوْٓا اَنَّهٗ
وَاقِعٌۢ بِهِمْ ۚ خُذُوْا مَآ اٰتَيْنٰكُمْ بِقُوَّةٍ وَّاذْكُرُوْا
مَا فِيْهِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ۝171 وَاِذْ اَخَذَ رَبُّكَ مِنْۢ
بَنِيْٓ اٰدَمَ مِنْ ظُهُوْرِهِمْ ذُرِّيَّتَهُمْ وَاَشْهَدَهُمْ عَلٰٓى
اَنْفُسِهِمْ ۚ اَلَسْتُ بِرَبِّكُمْ ۭ قَالُوْا بَلٰي ۚ شَهِدْنَا ۚ
اَنْ تَقُوْلُوْا يَوْمَ الْقِيٰمَةِ اِنَّا كُنَّا عَنْ هٰذَا غٰفِلِيْنَ ۝172
اَوْ تَقُوْلُوْٓا اِنَّمَآ اَشْرَكَ اٰبَاۗؤُنَا مِنْ قَبْلُ وَكُنَّا
ذُرِّيَّةً مِّنْۢ بَعْدِهِمْ ۚ اَفَتُهْلِكُنَا بِمَا فَعَلَ
الْمُبْطِلُوْنَ ۝173 وَكَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ وَلَعَلَّهُمْ
يَرْجِعُوْنَ ۝174 وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ الَّذِيْٓ اٰتَيْنٰهُ
اٰيٰتِنَا فَانْسَلَخَ مِنْهَا فَاَتْبَعَهُ الشَّيْطٰنُ فَكَانَ
مِنَ الْغٰوِيْنَ ۝175 وَلَوْ شِئْنَا لَرَفَعْنٰهُ بِهَا وَلٰكِنَّهٗٓ
اَخْلَدَ اِلَى الْاَرْضِ وَاتَّبَعَ هَوٰىهُ ۚ فَمَثَلُهٗ كَمَثَلِ
الْكَلْبِ ۚ اِنْ تَحْمِلْ عَلَيْهِ يَلْهَثْ اَوْ تَتْرُكْهُ
يَلْهَثْ ۭ ذٰلِكَ مَثَلُ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۚ
فَاقْصُصِ الْقَصَصَ لَعَلَّهُمْ يَتَفَكَّرُوْنَ ۝176 سَاۗءَ
مَثَلَا ۨ الْقَوْمُ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَاَنْفُسَهُمْ
كَانُوْا يَظْلِمُوْنَ ۝177 مَنْ يَّهْدِ اللّٰهُ فَهُوَ الْمُهْتَدِيْ ۚ
وَمَنْ يُّضْلِلْ فَاُولٰۗىِٕكَ هُمُ الْخٰسِرُوْنَ ۝178 وَلَقَدْ
ذَرَاْنَا لِجَهَنَّمَ كَثِيْرًا مِّنَ الْجِنِّ وَالْاِنْسِ ڮ
لَهُمْ قُلُوْبٌ لَّا يَفْقَهُوْنَ بِهَا ۡ وَلَهُمْ اَعْيُنٌ

ఫలితంగా అతడు మార్గభ్రష్టుల్లో కలిసిపోయాడు. (176) మేము కోరితే అతనికి ఆ వాక్యాల ద్వారా ఔన్నత్యం ప్రసాదించి ఉండేవారము. కాని అతడు ఇహలోకం వైపునకే మ్రొగ్గాడు. మనోకాంక్షలను అనుసరించాడు. అతడి పరిస్థితి కుక్కలా అయిపోయింది. మీరు దానిపై దాడి చేసినా నాలుకను వెళ్ళబెట్టుతుంది. దానిని వదలిపెట్టినా అది తన నాలుకను వెళ్ళబెట్టుతుంది. మా వాక్యాలను తిరస్కరించేవారి ఉదాహరణ కూడా ఇటువంటిదే. నీవు ఈ గాథలను వినిపిస్తూ ఉండు. వారు వాటిని గ్రహించగలరు. (177) మా వాక్యాలను తిరస్కరించిన వారి ఉదాహరణ చాలా చెడ్డది. వారు తమకు తామే అన్యాయం చేసుకునేవారు. (178) అల్లాహ్ ఎవరికి రుజుమార్గం చూపుతాడో వారే రుజుమార్గం పొందుతారు. అల్లాహ్ ఎవరిని మార్గభ్రష్టత్వానికి గురి చేస్తాడో వారే నాశనమౌతారు. (179) చాలా మంది జిన్నాతులనూ, మానవులనూ మేము నరకం కోసమే సృష్టించాము. వారికి హృదయాలున్నాయి. కాని వారు వాటితో ఆలోచించరు. వారికి కళ్ళు ఉన్నాయి. కాని వారు

لَا يُبْصِرُوْنَ بِهَا ز وَلَهُمْ اٰذَانٌ لَّا يَسْمَعُوْنَ بِهَا ط
اُولٰٓئِكَ كَالْاَنْعَامِ بَلْ هُمْ اَضَلُّ ط اُولٰٓئِكَ هُمُ
الْغٰفِلُوْنَ ۝ وَلِلّٰهِ الْاَسْمَآءُ الْحُسْنٰى فَادْعُوْهُ
بِهَا ص وَذَرُوا الَّذِيْنَ يُلْحِدُوْنَ فِيْٓ اَسْمَآئِهٖ ط
سَيُجْزَوْنَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝ وَمِمَّنْ خَلَقْنَآ
اُمَّةٌ يَّهْدُوْنَ بِالْحَقِّ وَبِهٖ يَعْدِلُوْنَ ۝ وَ
الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا سَنَسْتَدْرِجُهُمْ مِّنْ
حَيْثُ لَا يَعْلَمُوْنَ ۝ وَاُمْلِيْ لَهُمْ ط اِنَّ كَيْدِيْ
مَتِيْنٌ ۝ اَوَلَمْ يَتَفَكَّرُوْا ٣ مَا بِصَاحِبِهِمْ مِّنْ
جِنَّةٍ ط اِنْ هُوَ اِلَّا نَذِيْرٌ مُّبِيْنٌ ۝ اَوَلَمْ يَنْظُرُوْا فِيْ
مَلَكُوْتِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا خَلَقَ اللّٰهُ مِنْ
شَيْءٍ ۙ وَّاَنْ عَسٰٓى اَنْ يَّكُوْنَ قَدِ اقْتَرَبَ اَجَلُهُمْ ج
فَبِاَيِّ حَدِيْثٍ بَعْدَهٗ يُؤْمِنُوْنَ ۝ مَنْ يُّضْلِلِ
اللّٰهُ فَلَا هَادِيَ لَهٗ ط وَيَذَرُهُمْ فِيْ طُغْيَانِهِمْ
يَعْمَهُوْنَ ۝

వాటితో చూడరు. వారికి చెవులు ఉన్నాయి. కాని వారు వాటితో వినరు. వారు పశువుల వంటివారు. కాదు వాటికంటే దిగజారిపోయారు. అలక్ష్యం గా ప్రవర్తిస్తున్నవారు వీరే. (180) అల్లాహ్‌కు చాలా మంచి పేర్లు ఉన్నాయి. ఆయన్ని మంచి పేర్లతోనే వేడుకోండి. అతని మంచి పేర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవారికి దూరంగా ఉండండి. వారు చేస్తూ ఉన్నదానికి ప్రతిఫలం పొంది తీరుతారు. (181) మేము సృష్టించిన వారిలో సత్యం ప్రకారం ఉపదేశించే, న్యాయం చేసే ఒక వర్గం కూడా ఉంది. (182) మా వాక్యాలను తిరస్కరించిన వారిని మేము క్రమంగా వారు ఊహించని విధంగా వినాశం వైపునకు తీసుకుపోతాము. నేను వారికి వ్యవధినిస్తున్నాను. నా వ్యూహానికి ఎదురులేదు. (184) తమ మిత్రుని పై మానసిక ప్రభావం ఏదీ పడలేదనే విషయాన్ని వారు ఆలోచించలేదా ? అతను కేవలం బహిరంగంగా హెచ్చరించేవాడు మాత్రమే. (185) ఇంకా వారు భూమ్యాకాశాల పని తీరును గురించి ఎప్పుడూ ఆలోచించలేదా ? అల్లాహ్ సృష్టించిన ఏ వస్తువునూ వారు కళ్ళు తెరచి చూడలేదా ? కనీసం వారి గడువు ముగిసే సమయం ఆసన్న మయిందనే విషయాన్ని కూడా వారు ఆలోచించలేదా ? అయితే ఈ హెచ్చరిక తప్పితే మరి దేన్ని వారు విశ్వసిస్తారు. (186) అల్లాహ్ మార్గభ్రష్టున్ని చేసిన వారికి మరొక మార్గదర్శకుడు ఎవడూ లేడు. అల్లాహ్ వారిని తమ తలబిరుసుతనంతో తిరగటానికి వదలి పెడతాడు.

**వాక్యాల సంబంధం :** వెనుకటి వాక్యాల్లో యూదులు అవిధేయతకు, ధిక్కారణకు పాల్పడ్డారని పేర్కొనబడింది. అల్లాహ్ వారి పై తూర్‌కొండ ను ఎత్తి ఒకవేళ మీరు తౌరాతు బోధనలపై అమలు చేయకపోతే మీ పై ఈ కొండను పడవేయటం జరుగుతుందని హెచ్చరించడం జరిగిందని అప్పుడు అందరూ భయపడి ఓ అల్లాహ్ మా పై ఈ కొండను పడవేయవద్దని మేము తౌరాతు పై అమలు చేస్తామని ప్రార్థించారని. కాని వారి నుండి కొండను తప్పించిన తరువాత మళ్ళీ వారు అల్లాహ్ పట్ల అవిధేయులయ్యారని పేర్కొనడం జరిగింది.

ఇదే విధంగా యూదుల్లో ఒక గొప్ప పండితుడుండేవాడు. అతని పేరు బల్అమ్ బిన్ బాఅవ్రా. అతడు ధార్మిక పండితుడు కాని అతడు మనోకాంక్షలకు దాసుడయ్యాడు. అతనికి సత్యంతో అసత్యంతో పని లేదు. ధనం కావాలి. అతని ఉదా :- ఒక కుక్క లాంటిది. కుక్క ముందు ఏదైనా వస్తువును వేసినా వెయ్యకపోయినా అది తన నాలుకను వెళ్ళబెట్టుతుంది. ఇంకో కుక్క అటుగా వస్తే దాని పై దాడి చేస్తుంది. యూదులు కూడా ఇటువంటి వారే. వీరు అధికంగా కాంక్షిస్తారు. ఐహిక జీవితాన్ని ప్రేమించేవారు. అల్లాహ్ పట్ల అవిధేయులుగా ప్రవర్తించేవారు.

**171 వ వాక్యం వ్యాఖ్యానం :** ఈ వృత్తాంతం గురించి సూరేబఖరా / 63, 93 సూరేనిసా 54 లో ఉంది. ఈ సంఘటన తూర్ కొండ వద్ద జరిగింది. అల్లాహ్ వారితో తౌరాతు పై అమలు చేసే నిమిత్తం వాగ్దానం, మరియు వారి మనసులలో దైవభీతి, అల్లాహ్ తో చేసిన వాగ్దానం ప్రాముఖ్యత ఎల్లప్పుడు వారికి గుర్తుండాలనే ఉద్దేశంతో మూసా (అ) బనీ ఇస్రాయిలుని తీసుకుని తూర్‌కొండ వద్దకు వచ్చారు. (తైసీరుర్రహ్మాన్)

**172 వ వాక్యం వ్యాఖ్యానం :** ఈ వాగ్దానానికి గొప్ప ప్రాముఖ్యత ఉంది. ఆదమ్ (అ) ని సృష్టించిన తరువాత అతని నుండి పుట్టే సంతతి నందరితోనూ వాగ్దానం తీసుకోబడింది. దీన్ని గురించి సహీ హదీసులో ఈ విధంగా ఉంది. ''అరఫానాడు ''నోమాన్'' అనే చోట అల్లాహ్ ఆదమ్ సంతానం నుండి వాగ్దానం తీసుకున్నాడు. ఆదమ్ (అ) వీపు నుండి తీర్పు దినం వరకు పుట్టబోయే సంతానాన్నంతా తీసి తన ముందు నిలబెట్టి వారితో ఇలా అన్నాడు. ''నేను మీ ప్రభువును కానా ? అందరూ కలసి ''ఎందుకు కాదు ? మీరే మా ప్రభువులు'' అని సాక్ష్యం ఇచ్చారు. (ముస్నద్ అహ్మద్, ముస్తద్‌రక్ హాకిమ్) ఏది ఏమైనా మానవులందరూ అల్లాహ్ యే మా ప్రభువని సాక్ష్యమిచ్చారు. ఆ తరువాత అల్లాహ్ ఈ సాక్ష్యం నేనెందుకు తీసుకున్నానంటే తీర్పుదినం నాడు మాకేం తెలియదని కారణాలు వెదకక్కూడదు'' అని అన్నాడు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

**175-176 వ వాక్యం వ్యాఖ్యానం :** ఈ వాక్యంలో దైవ గ్రంథ జ్ఞానం ప్రసాదించబడిన ఒక వ్యక్తిని గురించి పేర్కొనబడింది. అతడు అందులో ఉన్న సాక్షధారాలు, సూచనలు మొదలైన వాటిని గ్రహించి అల్లాహ్ తో తన సంబంధాన్ని పటిష్టపరచుకుంటూ దైవభీతి, పుణ్యకార్యాలు చేస్తూ జీవితం గడపటానికి బదులు ప్రాపంచిక స్వలాభాల కు లోనయి అల్లాహ్ అవిధేయతకు పాల్పడ్డాడు. దైవ గ్రంథాన్ని ప్రక్కన పెట్టేసాడు. తన్ను తాను దైవ మార్గం నుండి వేరు పరచుకున్నాడు. చివరికి షైతాన్ అతన్ని పట్టుకొని తన స్నేహితుడిగా, అనుచరుడిగా చేసుకొని అతన్ని మార్గభ్రష్టునిగా అజ్ఞానం అంధకారంలో ముంచి వేసాడు. అల్లాహ్ ఇలా ఆదేశించాడు. '' ఒక

వేళ అతడు దైవ గ్రంథాన్ని అనుసరిస్తే మేము అతనికి ఉన్నత స్థానాలు ప్రసాదించి ఉండేవారం, కాని అతను తన్ను తాను దుర్మార్గానికి గురి చేసుకున్నాడు. మనోవాంఛల వెంటపడి దైవాజ్ఞను ఉల్లంఘించాడు. (తైసీరుర్రహ్మాన్). అల్లాహ్ ఇలాంటి వ్యక్తులను కుక్కతో పోల్చాడు. దాని పై దాడి చేసినా అరుస్తుంది. వెళ్లబెడుతుంది. దాడి చేయకపోయినా వెళ్ళబెడుతుంది. ఇలాంటి పరిస్థితే ఈనాడు ధార్మిక పండితుల్లో కనబడుతుంది. వీరు ప్రాపంచిక స్వలాభం కోసం ప్రజల్ని ఖుర్ఆన్, హదీసులను అభ్యసించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. వీటి నుండి వేరే అర్థాలను కల్పించి ప్రజల్ని మోసగిస్తున్నారు. ఎవరైనా ఖుర్ఆన్ హదీసుల సందేశాన్ని అందజేయ గోరితే తమ నోటి ద్వారా దుర్భాషలాడుతారు. సత్యం పై ఉన్న ఈ వర్గం పేరు వినగానే కడుపు నింపుకునే ధార్మిక విద్వాంసులు అల్లాహ్ పేర్కొన్నట్లు అలసత్వాన్ని ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారి గురంచి ఇతర వివరాలకు సూరే తౌబా /34 ను చూడండి.

**178 వ వాక్యం వ్యాఖ్యానం :** 176 వ వాక్యంలో అల్లాహ్ ఈ వృత్తాంతాన్ని అవిశ్వాసులు, విగ్రహారాధకులకు వినిపించమని ప్రవక్త (స) ని ఆదేశించడం జరిగింది. దీని ద్వారా వారు తగిన గుణపాఠం గ్రహించగలరని తిరస్కారాన్ని, విగ్రహాలను త్యజించి రుజుమార్గం అవలంబించగలరని ఆశించడం జరిగింది. ఇక్కడ ఒక ముఖ్య విషయం అంటే బోధనలు, ఉపదేశాలు మార్గదర్శకత్వం పొందటానికి బహిరంగ నిదర్శనాలు మాత్రమే. మార్గదర్శకత్వ కేవలం అల్లాహ్ తరపు నుండే లభిస్తుంది. ఆయన ఎవర్ని కోరితే వారికి రుజు మార్గం ప్రసాదిస్తాడు. ఎవర్ని కోరితే వారిని మార్గభ్రష్టుల్ని చేస్తాడు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ మంచి భాగ్యం ప్రసాదించమని ప్రార్థిస్తూ ఉండాలి. సహీ ముస్లింలో ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ''అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు.'' ఓ నా దాసులారా ! మీరందరూ మార్గభ్రష్టులే కాని నేను మార్గం ప్రసాదించిన వాడు తప్ప.

• అందువల్ల మీరు నన్ను రుజుమార్గాన్ని అర్థించండి నేను తప్పకుండా రుజు మార్గం చూపుతాను. ఈ హదీసులో రుజుమార్గం అర్థించే వారికే అల్లాహ్ రుజు మార్గం ప్రసాదిస్తాడని, రుజుమార్గం కొరకు దుఆ చేయనివారి పట్ల శ్రద్ధ చూపడని ఫలితంగా అతడు మార్గభ్రష్టుడిగానే ఉంటూ అదే స్థితిలో మరణం సంభవిస్తుందని తెలియజేయబడింది.

**179 వ వాక్యం వ్యాఖ్యానం :** మేము చాలా మంది జిన్నులనూ, మానవులనూ నరకం కొరకే సృష్టించాము. అంటే దీని అర్థం మానవులనూ జిన్నులనూ కేవలం నరకం కొరకే సృష్టించడం జరిగిందని ఎంత మాత్రం కాదు. ఎందుకంటే అల్లాహ్ అగోచర విషయాలను హృదయాల్లో దాగి ఉన్న రహస్యాలను ఎరిగినవాడు. ఆయన తన దివ్య జ్ఞానం ద్వారా తన విధేయులను, అవిధేయులను తెలుసుకున్నాడు. ఖుర్ఆన్ మానవులందరికీ మార్గదర్శకం. కాని కొంత మంది దీన్ని గ్రహించి, స్వీకరించి స్వర్గానికి అర్హులౌతారు. ఇంకా చాలా మంది ప్రాపంచిక సుఖాల కోసం ఖుర్ఆన్ ఆదేశాలను మరచి, నరకానికి అర్హులౌతున్నారు. ఇలాంటి వారి గురించి అల్లాహ్‌కి ముందే తెలుసు అందువల్లే ''చాలా మంది మానవులనూ, జిన్నులనూ నరకం కొరకు సృష్టించడం జరిగిందని'' పేర్కొనబడింది. అల్లాహ్ ఇలా ఆదేశించాడు. ''మేము అతనికి రెండు కళ్ళు ప్రసాదించలేదా ? ఇంకా నాలుక, రెండు పెదవులు ఇంకా అతనికి రెండు మార్గాలు చూపలేదా ? (సూరతుల్ బలద్ 8-10) ఇంకో చోట ఇలా

ఆదేశించాడు. ''మేము అతనికి రుజామార్గం చూపాము అతను కృతజ్ఞుడైనా కృతఘ్నుడైనా సరే. (సూరతుద్దహర్ - 3) సారాంశం ఏమిటంటే అల్లాహ్ వారికి హృదయాన్ని, బుద్ధిని, కళ్ళను, చెవులను, నోటిని ప్రసాదించాడు. ఇంకా ప్రవక్తల ద్వారా ఏ మార్గం స్వర్గానికి వెళుతుందో, ఏ మార్గం నరకానికి వెళుతుందో తెలియజేసాడు. అయినప్పటికీ దుర్మార్గులు తమ పాపకార్యాల ద్వారా నరకమార్గాన్నే అవలంభించారు.

184-185 వాక్యాల వ్యాఖ్యానం : సాహెబ్ అంటే ప్రవక్త (స) అవిశ్వాసులు, విగ్రహారాధకులు ప్రవక్త (స) ని పిచ్చివాడుగా, వెర్రివాడుగా, మతిస్థిమితం లేనివాడుగా పరిగణించి అతని బోధనలను వారూ వినేవారు కాదు. ఇతరులనూ వినకుండా అల్లాహ్ దీన్ని ఖండిస్తూ ముహమ్మద్ (స) కి పిచ్చిపట్టలేదని, అతనొక సత్య ప్రవక్త అని, అతను దైవ సందేశం అయిన ఖుర్‌ఆన్‌ని పఠించి మీకు వినిపిస్తున్నాడని అయినా స్వీకరించని మీరు మరే విషయాన్ని స్వీకరిస్తారని ప్రశ్నించటం జరిగింది. ఇక్కడ హదీసు అంటే ఖుర్‌ఆన్ అని అర్థం. (తఫ్సీర్‌అహ్‌సనుల్ బయాన్)

---

187-206 వాక్యాల అనువాదం

(187) ప్రజలు నిన్ను ''ప్రళయం ఎప్పుడు వస్తుందని'' ప్రశ్నిస్తున్నారు. ఇలా అను ''దాని గురించి నా ప్రభువుకు మాత్రమే తెలుసు. దానిని దాని సమయం వచ్చినపుడే అవతరింపజేస్తాడు. ఆకాశాలలో భూమిలో అది కఠిన సమయంగా ఉంటుంది. అది మీ పై అకస్మాత్తుగా వచ్చి పడుతుంది.'' నీవు దాని అన్వేషణలో నిమగ్నమయి ఉన్నట్లుగా భావించివారు నిన్ను దానిని గురించి అడుగుతున్నారు. ఇలా అను ''దాన్ని గురించి కేవలం అల్లాహ్ కు మాత్రమే తెలుసు. కాని చాలా మందికి ఈ యదార్థం తెలియదు.''

(188) ఓ ప్రవక్తా ! వారితో ఇలా అను ''నా లాభనష్టాలపై నాకు ఎటువంటి అధికారమూ లేదు. అల్లాహ్ కోరిందే అవుతుంది. ఒక వేళ నాకు అగోచర జ్ఞానం ఉన్నట్లయితే, నేను ఎన్నో లాభాలను నా కొరకు సమకూర్చి ఉండేవాడిని. నాకు ఎన్నటికీ ఏ నష్టమూ కలిగి ఉండేది కాదు. విశ్వసించే వారి కొరకు నేను కేవలం హెచ్చరించే, శుభవార్త నిచ్చేవాణ్ని మాత్రమే.

(189) అల్లాహ్‌యే మిమ్మల్ని ఒక ప్రాణి నుండి సృష్టించాడు. ఇంకా అదే జాతి నుండి అతనికి భార్యను సృజించాడు. అతను ఆమెతో సుఖాన్ని పొందటానికి. పురుషుడు స్త్రీని కప్పివేసినపుడు ఆమె ఒక తేలికైన

يَسْـَٔلُونَكَ عَنِ السَّاعَةِ اَيَّانَ
مُرْسٰىهَا ۖ قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ رَبِّيْ ۚ لَا يُجَلِّيْهَا
لِوَقْتِهَآ اِلَّا هُوَ ۘ ثَقُلَتْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ لَا
تَاْتِيْكُمْ اِلَّا بَغْتَةً ۗ يَسْـَٔلُوْنَكَ كَاَنَّكَ حَفِيٌّ عَنْهَا ۚ
قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا
يَعْلَمُوْنَ ۝ قُلْ لَّآ اَمْلِكُ لِنَفْسِيْ نَفْعًا وَّلَا ضَرًّا اِلَّا
مَا شَآءَ اللّٰهُ ۚ وَلَوْ كُنْتُ اَعْلَمُ الْغَيْبَ لَاسْتَكْثَرْتُ
مِنَ الْخَيْرِ ۚ وَمَا مَسَّنِيَ السُّوْٓءُ ۚ اِنْ اَنَا اِلَّا نَذِيْرٌ
وَّبَشِيْرٌ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ۝ هُوَ الَّذِيْ خَلَقَكُمْ مِّنْ
نَّفْسٍ وَّاحِدَةٍ وَّجَعَلَ مِنْهَا زَوْجَهَا لِيَسْكُنَ
اِلَيْهَا ۚ فَلَمَّا تَغَشّٰىهَا حَمَلَتْ حَمْلًا خَفِيْفًا فَمَرَّتْ
بِهٖ ۚ فَلَمَّآ اَثْقَلَتْ دَّعَوَا اللّٰهَ رَبَّهُمَا لَىِٕنْ اٰتَيْتَنَا
صَالِحًا لَّنَكُوْنَنَّ مِنَ الشّٰكِرِيْنَ ۝ فَلَمَّآ اٰتٰىهُمَا
صَالِحًا جَعَلَا لَهٗ شُرَكَآءَ فِيْمَآ اٰتٰىهُمَا ۚ فَتَعٰلَى
اللّٰهُ عَمَّا يُشْرِكُوْنَ ۝ اَيُشْرِكُوْنَ مَا لَا يَخْلُقُ
شَيْـًٔا وَّهُمْ يُخْلَقُوْنَ ۝ وَلَا يَسْتَطِيْعُوْنَ لَهُمْ نَصْرًا
وَّلَآ اَنْفُسَهُمْ يَنْصُرُوْنَ ۝ وَاِنْ تَدْعُوْهُمْ اِلَى

భారాన్ని ధరించింది. ఆమె దాన్ని మోసుకుంటూ తిరుగుతూ ఉంటుంది. ఆమె గర్భభారం అధికమైనపుడు వారు ఉభయులూ కలసి తమ ప్రభువైన అల్లాహ్‌ను ఇలా వేడుకున్నారు. ''నీవే గనుక మాకు మంచి సంతానాన్ని ప్రసాదించినట్లయితే మేము నీపట్ల కృతజ్ఞులం అవుతాము. (190) అల్లాహ్ వారికి ఒక చక్కని, ఏ లోపమూ లేని సంతానాన్ని ప్రసాదించాడు. కాని ఆయన ప్రసాదించిన దానిలో వారు ఇతరులను భాగస్వాములుగా కల్పించారు. వారు సాటి కల్పిస్తున్నవాటికి అల్లాహ్ అతీతుడు. (191) ఏ వస్తువునూ సృష్టించలేని వారిని, స్వయంగా తామే సృష్టించబడిన వారిని వీరు సాటి కల్పిస్తున్నారా ? (192) ఎవరికీ సహాయం చేయలేని వారిని స్వయంగా తమకు తామే సహాయం చేసుకోలేని వారిని వీరు అల్లాహ్‌కు భాగస్వాములుగా చేస్తున్నారు. (193) ఒక వేళ మీరు వారిని రుజుమార్గం వైపుకు ఆహ్వానిస్తే వారు మిమ్మల్ని అనుసరించరు. మీరు వారిని పిలిచినా పిలవకపోయినా రెండు సమానమే. (194) అల్లాహ్‌ను కాదని మీరు వేడుకుంటున్న వారు మీలాంటి దాసులే. మీరు వారిని ప్రార్థించి చూడండి. వారి పట్ల ఉన్న భావాలు నిజమే అయితే మీ ప్రార్థనలకు వారు సమాధానం ఇవ్వాలి. (195) వారికి కాళ్ళు ఉన్నాయా వాటితో నడవటానికి ? వారికి చేతులు ఉన్నాయా వాటితో పట్టుకోవటానికి ? వారికి కళ్ళు ఉన్నాయా ? వాటితో చూడటానికి ? వారికి చెవులు ఉన్నాయా వాటితో వినడానికి ? వారితో ఇలా అను. ''మీరు కల్పించిన భాగస్వాములను పిలవండి. తరువాత మీరంతా కలసి నాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నండి. నాకు ఎంత మాత్రం గడువు ఇవ్వకండి (196) ఈ గ్రంథాన్ని అవతరింపజేసిన భగవంతుడే నాకు రక్షకుడు ఆయన సజ్జనులకు మాత్రమే సహాయం చేస్తాడు.(197) మీరు అల్లాహ్‌ను కాదని వేడుకునే ఇతరులు మీకూ సహాయం చెయ్యలేరు, స్వయంగా తమకూ సహాయం చేసుకోలేరు.

الْهُدٰى لَا يَتَّبِعُوْكُمْ ؕ سَوَآءٌ عَلَيْكُمْ اَدَعَوْتُمُوْهُمْ اَمْ
اَنْتُمْ صَامِتُوْنَ ۝ اِنَّ الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ
دُوْنِ اللّٰهِ عِبَادٌ اَمْثَالُكُمْ فَادْعُوْهُمْ فَلْيَسْتَجِيْبُوْا
لَكُمْ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ۝ اَلَهُمْ اَرْجُلٌ يَّمْشُوْنَ
بِهَآ ز اَمْ لَهُمْ اَيْدٍ يَّبْطِشُوْنَ بِهَآ ز اَمْ لَهُمْ اَعْيُنٌ
يُّبْصِرُوْنَ بِهَآ ز اَمْ لَهُمْ اٰذَانٌ يَّسْمَعُوْنَ بِهَا ؕ قُلِ
ادْعُوْا شُرَكَآءَكُمْ ثُمَّ كِيْدُوْنِ فَلَا تُنْظِرُوْنِ ۝
اِنَّ وَلِیِّۦَ اللّٰهُ الَّذِیْ نَزَّلَ الْكِتٰبَ ۖؗ وَهُوَ يَتَوَلَّى
الصّٰلِحِيْنَ ۝ وَالَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِهٖ لَا
يَسْتَطِيْعُوْنَ نَصْرَكُمْ وَلَآ اَنْفُسَهُمْ يَنْصُرُوْنَ ۝
وَاِنْ تَدْعُوْهُمْ اِلَى الْهُدٰى لَا يَسْمَعُوْا ؕ وَتَرٰهُمْ
يَنْظُرُوْنَ اِلَيْكَ وَهُمْ لَا يُبْصِرُوْنَ ۝ خُذِ الْعَفْوَ
وَاْمُرْ بِالْعُرْفِ وَاَعْرِضْ عَنِ الْجٰهِلِيْنَ ۝ وَاِمَّا
يَنْزَغَنَّكَ مِنَ الشَّيْطٰنِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللّٰهِ ؕ اِنَّهٗ
سَمِيْعٌ عَلِيْمٌ ۝ اِنَّ الَّذِيْنَ اتَّقَوْا اِذَا مَسَّهُمْ
طٰٓئِفٌ مِّنَ الشَّيْطٰنِ تَذَكَّرُوْا فَاِذَا هُمْ مُّبْصِرُوْنَ ۝ۚ
وَاِخْوَانُهُمْ يَمُدُّوْنَهُمْ فِي الْغَيِّ ثُمَّ لَا يُقْصِرُوْنَ ۝
وَاِذَا لَمْ تَاْتِهِمْ بِاٰيَةٍ قَالُوْا لَوْلَا اجْتَبَيْتَهَا ؕ
قُلْ اِنَّمَآ اَتَّبِعُ مَا يُوْحٰٓى اِلَيَّ مِنْ رَّبِّيْ ۚ هٰذَا
بَصَآئِرُ مِنْ رَّبِّكُمْ وَهُدًى وَّرَحْمَةٌ لِّقَوْمٍ
يُّؤْمِنُوْنَ ۝ وَاِذَا قُرِئَ الْقُرْاٰنُ فَاسْتَمِعُوْا لَهٗ وَ
اَنْصِتُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ۝ وَاذْكُرْ رَّبَّكَ فِیْ
نَفْسِكَ تَضَرُّعًا وَّخِيْفَةً وَّدُوْنَ الْجَهْرِ مِنَ الْقَوْلِ

بِالْغُدُوِّ وَالْاٰصَالِ وَلَا تَكُنْ مِّنَ الْغٰفِلِيْنَ ﴿٢٠٥﴾
اِنَّ الَّذِيْنَ عِنْدَ رَبِّكَ لَا يَسْتَكْبِرُوْنَ عَنْ
عِبَادَتِهٖ وَيُسَبِّحُوْنَهٗ وَلَهٗ يَسْجُدُوْنَ ﴿٢٠٦﴾

(198) అంత ఎందుకు ఒక వేళ మీరు వారిని రుజుమార్గం వైపునకు ఆహ్వానిస్తే వారు మీ మాటను విననైనా లేరు. మీరు వారిని మీ వైపు చూస్తున్నట్లు భావిస్తారు. కాని వాస్తవంగా వారు దేనినీ చూడలేరు.'' (199) ఓ ప్రవక్తా ! మృదు స్వభావం, మన్నింపుల వైఖరిని అవలంభించు. మంచిని బోధించు మూర్ఖులకు దూరంగా ఉండు (200) ఒక వేళ షైతాను ఎప్పుడైనా నిన్ను ఉసిగొలిపితే అల్లాహ్ శరణువేడు. ఆయన అన్నీ వినేవాడు. అన్నీ తెలిసినవాడు. (201) వాస్తవానికి భయభక్తులు గలవారు. ఎప్పుడైనా షైతాను ప్రభావం వల్ల వారికి ఏదైనా చెడు ఆలోచన తడితే, తక్షణం వారు అప్రమత్తులౌతారు. తాము అవలంభించిన మార్గం ఏమిటో వారికి స్పష్టంగా తెలిసిపోతుంది. (202) వారి సోదరులు, వారు వారిని తమ వక్రమార్గంలోనికే లాక్కుపోతారు. వారిని భ్రష్టులుగా చెయ్యటం లో ఏ మాత్రం లోపం ఉంచరు. (203) ఓ ప్రవక్తా ! నీవు వారికి ఏదైనా ఒక మహత్యాన్ని చూపకపోతే వారు ఇలా అంటారు. ''నీవు నీ కొరకు ఏదైనా సూచనను ఎందుకు ఎన్నుకోలేదు ?'' ''వారితో ఇలా అను. ''నేను కేవలం నా ప్రభువు నా వద్దకు పంపిన వహీని మాత్రమే అనుసరిస్తాను. ఇవి మీ ప్రభువు తరపు నుండి వచ్చిన, జ్ఞాన కాంతులు, మార్గదర్శకం, కారుణ్యం విశ్వసించేవారి కొరకు, (204) దివ్య ఖుర్ఆన్ మీ ముందు పఠించబడుతున్నప్పుడు దాన్ని శ్రద్ధతో వినండి. మౌనంగా ఉండండి. మీరు కూడా కరుణింపబడవచ్చు. (205) ఓ ప్రవక్తా ! నీ ప్రభువును ఉదయము, సాయంత్రము స్మరించు, మనసులో, వినయంతోనూ, భయపడుతూ, మెల్లగానూ, నిర్లక్ష్యంగా వారిలా ప్రవర్తించకు. (206) నీ ప్రభువు సన్నిధిలో ఉండే దైవదూతలు ఎన్నడూ గర్వపడి ఆయన ఆరాధనకు విముఖులు కారు. ఆయన్నిస్తుతిస్తూ ఆయన ముందు సాష్టాంగ ప్రమాణం చేస్తూ ఉంటారు.

---

**వాక్యాల సంబంధం :-** అవిశ్వాసులు, విగ్రహారాధకులు ఏకత్వపు సందేశం పట్ల హేళనగా ప్రవర్తించారని, ఇంకా ప్రవక్త (స) తీర్పుదినం గురించి ప్రస్తావిస్తే దాన్ని కూడా నవ్వులాటగా తీసుకున్నారని, ఇంకా ఆ తీర్పుదినం ఎప్పుడు వస్తుంది. అని ప్రశ్నించారని, అప్పుడు సమాధానంగా ప్రవక్త (స) అది అగోచరాలకు సంబంధించిందని దాన్ని గురించి అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ తెలియదని అన్నారని వెనుకటి వాక్యాల్లో పేర్కొనబడింది. దీని వల్ల తెలిసిందేమిటంటే తీర్పుదినం ఎప్పుడు వస్తుందో కేవలం అల్లాహ్‌కే తెలుసు. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఖుర్ఆన్ గొప్పతనాన్ని గురించి ప్రస్తావించబడింది. ఒక వేళ మీరు నిశ్శబ్దంగా ఉండి ఖుర్ఆన్ శ్రద్ధగా వింటే మీకు రుజుమార్గభాగ్యం కలుగవచ్చు. కాని అవిశ్వాసులు, విగ్రహారాధకులు ఖుర్ఆన్‌ని శ్రద్ధగా వినడానికి బదులు ఖుర్ఆన్ పఠించినపుడు అనేకరకాల శబ్దాలతో అవరోధాలు కల్పించేవారు.

**187 వ వాక్యం వ్యాఖ్యానం :** ప్రతి యుగంలో తల బిరుసుతనం గలవారిని దైవ సందేశం వినిపిస్తే దాన్ని అనుసరించడానికి బదులు అనేకరకాలుగా ప్రశ్నించి దాన్ని తిరస్కరించేవారు. అవిశ్వాసులు కూడా ప్రవక్త (స) ని ప్రళయం గురించి ప్రశ్నించారు. దాని సమాధానం 187 వ వాక్యంలో ఇవ్వబడింది. దీని ఉద్దేశం ప్రళయం ఎప్పుడు వస్తుంది. అనేది కాదు. ప్రళయం వల్ల ఏర్పడే సమస్యలను ఎలా పరిష్కరించాలి. అనేది ముఖ్యం ఇది కేవలం అల్లాహ్, అతని ప్రవక్త విధేయత వల్లే లభిస్తుంది.

**188 వ వాక్యం వ్యాఖ్యానం :** ఈ వాక్యంలో మూఢ విశ్వాసాలను ఖండించడం జరిగింది. వీరు ప్రవక్త (స) కి అగోచర జ్ఞానం ఉందని, ప్రవక్త (స) ఏమి తలచుకుంటే అది అవుతుందని విశ్వసించేవారు. అల్లాహ్ ఖుర్‌ఆన్ గ్రంథంలోనే తన ప్రవక్త ద్వారా ఈ మూఢ విశ్వాసాన్ని ఖండిస్తూ ముహమ్మద్ (స) కేవలం ప్రవక్త మరియు ఆయన దాసుడని, అతని లాభనష్టాలు అతని చేతిలో లేవని, ఇంకా అతనికి అగోచర జ్ఞానం లేదని తెలియజేసాడు. అయితే కొన్ని విషయాల గురించి అల్లాహ్ ప్రవక్త (స) కి తెలియజేసాడు. అప్పుడు ప్రవక్త (స) తెలుసుకున్నారు. ఇలాంటి విషయాన్ని అగోచర జ్ఞానం అనరు.

**189-190 వాక్యాల వ్యాఖ్యానం :** ఈ వాక్యంలో ఆదమ్ హవ్వాలను సృష్టించడం ఆ తరువాత వారి సంతతి వృద్ధి చెందడం వంటి విషయాలు తెలియపర్చడం జరిగింది. ఒక వ్యక్తి తన భార్యతో సంభోగం చేస్తాడు. అప్పుడు ఆమె గర్భం ధరిస్తుంది. ఈ విధంగా ఆదమ్ (అ) సంతతి వృద్ధి చెందుతుంది. కాని కొందరు దౌర్భాగ్యులు తమను సృష్టించిన సృష్టికర్తకే సాటి కల్పిస్తారు. సాటి కల్పించడం రెండు విధాలుగా అవుతుంది. ఒకటి బిడ్డలకు పేర్లు పెట్టడంలో అంటే ''ఇమామ్ బఖ్ష్'' పీర్‌దానా'', అబ్దుష్షమ్స్, బన్‌దహ్ అలీ, నబీబక్ష్ లేదా అబ్దున్నబీ మొదలైనవి. ఇంకో విధంగా ప్రాక్టికల్‌గా అంటే అబ్బాయి పుడితే చచ్చిన వారి పేరున మొక్కుబడి సమర్పించుట, బిడ్డను సమాధి వద్దకు తీసుకొని వెళ్ళి అక్కడ వెంట్రుకలు తీయించడం లేదా ఫలానా మహాపురుషుని వల్ల సంతానం కలిగిందని నమ్మడం, ఇవన్నీ ''షిర్క్'' సాటి కల్పించడమే. ముస్లిములు సంతానం కలిగితే దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఇంకా ఏడవరోజు అఖీఖహ్ సమర్పించి ధర్మసమ్మతమైన మంచి పేరు పెట్టాలి.

ఉదా. :- అబ్దుల్లాహ్, అబ్దుర్రహ్మాన్ లేదా ప్రవక్తల పేర్లు, సహాబాల పేర్లు నామకరణం చేయాలి. ఇదంతా ఒక సహీ హదీసులో ఉంది.

**191-197 వాక్యాల వ్యాఖ్యానం :** ఈ ఏడు వాక్యాల్లో అల్లాహ్ అవిశ్వాసులు, విగ్రహారాధకుల అసత్యపు మూఢవిశ్వాసాలనూ, అసత్యపు ఆరాధ్యులనూ, ఖండిస్తూ ఎవరిని మీరు కష్టాలను తొలగించేవాడని, సమస్యలను పరిష్కరించేవాడని నమ్మి ప్రార్థిస్తున్నారో, మొక్కుబడులు చెల్లిస్తున్నారో వారు మరణించిన తరువాత తమకు తామే సహాయం చేసుకోలేరు. మరి మీకెలా సహాయం చేయగలరు. మీరెలాగైతే మానవుల్లో, అల్లాహ్ దాసుల్లో వారు కూడా మానవులే, అల్లాహ్ దాసులే, నేటి ముస్లిముల కొరకు ఈ వాక్యం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే అల్లాహ్‌ను కాదని ఎంతోమంది అవ్‌లియాలను కల్పించుకున్నారు. ఆ ఆవ్‌లియాలు మరణానంతరం ఒంటరిగా స్నానం చేయగలరా ? కఫన్ ధరించగలరా ? స్మశానం వరకు వెళ్ళగలరా ? తన సమాధిలో స్వయంగా దిగగలరా ? ఎంత మాత్రం కాదు. మరణానంతరం వారు సజీవులపై ఆధారపడ్డారు. ఎందుకంటే మరణానంతరం జీవితంలో ఉన్న శక్తులన్నీ నశించి పోయాయి. ఆ తరువాత సజీవంగా ఉన్న వారు ''జనా జానమాజు'' చేస్తారు. ఇందులో నేరుగా అల్లాహ్‌ను ఇలా ప్రార్థిస్తారు. ------- అరబిక్---------- ఓ అల్లాహ్ ఇతన్ని కరుణించు, క్షమించు. చివరి వరకు మనం అతని కొరకు దుఆ చేస్తాము. కాని చాలా విచారకరమైని విషయం ఏమిటంటే సమాధిలో పూడ్చిపెట్టిన వెంటనే సజీవంగా ఉన్నవారు శవాలపై ఆధారపడటం జరుగుతుంది. నిన్నటి వరకు అతని గురించి నేరుగా అల్లాహ్‌ని ప్రార్థించినవారు ఈ రోజు ఆ వ్యక్తిని అల్లాహ్‌కి వారికి మధ్యవర్తిగా భావిస్తారు. ఇంతకంటే దురదృష్టం ఇంకేమైనా ఉంటుంది ?

195 వ వాక్యంలో ప్రవక్త (స) ని ఉద్దేశించి ఇలా ఆదేశించాడు. '' అల్లాహ్ ను వదలి నిర్జీవుల చుట్టూ తిరుగువారు, భీతి చెందే వారితో ఇలా పలకండి'' మీరు మీ ఆరాధ్యులందరినీ పిలిచినాకు నష్టం కలిగించేందుకు ఎటువంటి లోపం లేకుండా కృషి చేయండి. నాకు ఎంత మాత్రం వ్యవధి నివ్వకండి. మీరూ మీ అసత్య ఆరాధ్యులు నాకు ఏ మాత్రం నష్టం కలిగించలేరు. ఎందుకంటే అవన్నీ నిర్జీవులు. మాకు సహాయ పడేవాడు. కేవలం అల్లాహ్ మాత్రమే. ఆయన పుణ్యాత్ములకు మాత్రమే సహాయం చేస్తాడు. మరి మీరు ఎవర్ని ప్రార్థిస్తున్నారో, మరెవర్ని తమ సహాయకుడిగా భావిస్తున్నారో వారు తమంతట తామే సహాయం చేసుకోలేరు. ఇలాంటి వారు ఇతరులకు ఎలా సహాయం చేయగలరు. లాభనష్టాలను కల్పించేవాడు. కేవలం అల్లాహ్ మాత్రమే. అందువల్ల అతన్నే ఆరాధించండి. అతన్నే సహాయం అర్థించండి.

**198 వ వాక్యం వ్యాఖ్యానం :** ఈ వాక్యంలో అల్లాహ్ మార్గభ్రష్టులను గురించి చర్చించాడు. వీరు ఇంత విశదంగా తెలియపరచినప్పటికీ ప్రవక్త (స) ని అనుసరించటం లేదు. వీరికి హృదయం బుద్ధి ఉన్నాయి. వీటితో వారు గ్రహించటం లేదు. కళ్ళు ఉన్నాయి. కాని సత్యాన్ని చూడటం లేదు. చెవులు ఉన్నాయి. కాని సత్యాన్ని వినదలచుకోలేదు. మరి ఇలాంటి వారికి రుజుమార్గం భాగ్యం ఎలా కలుగుతుంది. అందువల్లే వీరిని అల్లాహ్ పశువులతో పోల్చడం జరిగింది. (అల్‌ఆరాఫ్ / 179)

**203 వ వాక్యం వ్యాఖ్యానం :** విగ్రహారాధకుల పాపకార్యాల్లో ఒకటి ఏమిటంటే అప్పుడప్పుడు ప్రవక్త (స) ని ప్రత్యేక మహిమలను కోరేవారు. దీని ఉద్దేశం కేవలం అతన్ని పరిహాసం ఆడటం ఇంకా అతన్ని బాధకు గురి చేయటమే. ఎందుకంటే అన్నిటి కంటే అద్భుతమైన మహిమ ఖుర్‌ఆన్ రాత్రి పగలు వారి ముందు అవతరించబడుతూ ఉండేది.

దీని వాక్యాలు విశ్వసించే వారి కళ్ళు తెరిపించటానికి చాలు. ఇందులో విశ్వాసుల కొరకు రుజుమార్గం, మార్గదర్శకం ఉన్నాయి. (తైసీరుర్రహ్మాన్)

**204 వ వాక్యం వ్యాఖ్యానం :** ఖుర్‌ఆన్ పఠన సమయంలో అల్లర్లు చేసే, కేకలు వేసే ఇంకా తమ అనుచరులతో ''ఈ ఖుర్‌ఆన్‌ని వినకండి, అల్లరి చేయండి'' అని ప్రోత్సహించే అవిశ్వాసులనుద్దేశించి అవతరించబడింది. (సూరే హామీమ్ సజ్దా / 26)

మీరు అల్లర్లు చేయడానికి బదులు శ్రద్ధగా వింటే అల్లాహ్ మీకు రుజుమార్గ భాగ్యం ప్రసాదించవచ్చు. ఈ విధంగా మీరు దైవ కారుణ్యానికి అర్హులు కాగలరు. (తఫ్సీర్ అహ్‌సనుల్ బయాన్)

**205 వ వాక్యం వ్యాఖ్యానం :** ఈ ఆదేశం ''మేరాజ్'' కన్నా ముందు అప్పుడు ముస్లిములకు ఉదయం సాయంత్రం ప్రార్థించాలని ఆదేశించబడింది. నమాజులు విధించబడిన తరువాత ఈ ఆదేశం స్థిరంగా ఉంది. ఇది ప్రవక్త (స) ని ఉద్దేశించినది అయినా ముస్లిములందరికీ వర్తిస్తుంది.

ఈ వాక్యం ద్వారా దైవధ్యానం గురించి కొని నియమాలు తెలియవచ్చాయి.

★ 1. అసలు దైవధ్యానం అంటే దాసుడు తన ప్రభువును మనసుతో ప్రార్థించుట. అంటే ఒక వేళ మనసు నిర్లక్ష్యంగా ఉండి నోటి నుండి పలుకులు వెలువడితే దాన్ని ధ్యానం అని అనరు. ఇంకా అల్లాహ్ ని నిశ్శబ్దంగా ప్రార్థించాలి. దాని వల్ల చూపుగోలు భయం ఉండదు. ఏకాగ్రత కూడా ఉంటుంది.

★ 2. అల్లాహ్ను అధికంగా వేడుకోవాలి. ఇంకా తన తప్పులను ఒప్పుకుంటూ పశ్చాత్తాపం చెందాలి.

★ 3. శబ్దంతో చేయరాదు. బుఖారీ, ముస్లిమ్లలో అబూమూసా అష్అరీ ఇలా ఉల్లేఖిస్తున్నారు. '' ప్రవక్త (స) ఇలా ఆదేశించారు. ''ఓ ప్రజలారా ! మీరు ఒక మూగవానికి, ఒక అదృశ్యవ్యక్తిని పిలవటం లేదు. మీరు ఎవర్ని పిలుస్తున్నారో ఆయన అధికంగా వినేవాడు. మరియు చాలా చేరువగా ఉన్నవాడు. (తైసీరుర్రహ్మాన్)

**206 వ వాక్యం వ్యాఖ్యానం :** సూరే ఆరాఫ్ యొక్క ఈ చివరి వాక్యంలో దాసులకు దైవధ్యానం గురించి ప్రోత్సహించడం జరిగింది. దైవదూతలు కూడా ఎల్లప్పుడూ దైవధ్యానంలో, దైవ స్తోత్రంలో, సాష్టాంగ ప్రమాణాలలో నిమగ్నమయి ఉంటారు. వాటి నుండి వారు ఎన్నడూ అలసట చెందరు. అందువల్ల మీరు కూడా ఎల్లప్పుడు దైవాన్ని ప్రార్తిస్తూ ఉండండి. అని బోధించబడింది.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్
సూరతుల్ అన్ ఫాల్ మదీనాలో అవతరించబడింది. ఇందులో 75 వాక్యాలు ఉన్నాయి.
ఇంకా పది రుకూలు ఉన్నాయి.

## సూరతుల్ అన్ఫాల్ పరిచయం

సూరేబఖరహ్ నుండి సూరేమాయిదహ్ వరకు గ్రంథ ప్రజలు అంటే యూదులు మరియు క్రైస్తవులనుద్దేశించి ఉన్నాయి.ఇంకా అల్లాహ్ యూదులను, క్రైస్తవులను నాయకత్వం నుండి తప్పించి ముస్లిములకు ఈ బాధ్యతను ప్రసాదించాడు. ఈనాడు ఎవరైనా సత్య ధర్మం అన్వేషించదలిస్తే ఆసత్య ధర్మం యూదులు లేదా క్రైస్తవుల వద్ద కాదు ముస్లిముల వద్ద ఉంది. దాని పేరే ఇస్లామ్.

సూరే అన్ఆమ్ మరియు ఆరాఫ్ లలో ఖురైషులనుద్దేశించబడింది. అల్లాహ్ ఖురైషుల నుండి కాబతుల్లాహ్ బాధ్యతలను వెనక్కి తీసుకొని ముస్లిములకు అప్పగించాడు. ఇప్పుడు కాబతుల్లాహ్ ముస్లిముల ప్రధానకేంద్రంగా ఉంటుంది. ఇంకా దాని బాధ్యత ముస్లిములకు ఇవ్వబడింది. సూరే అన్ఫాల్‌లో అల్లాహ్ ముస్లిములనుద్దేశించి ఇలా ఆదేశించడం జరిగింది. ఓ ముస్లిములారా ! ఇప్పుడు సత్య ధర్మానికి నాయకులు యూదులు, క్రైస్తవులు కాదు. మీరు, మీలోని ఈ సామర్థ్యం వృద్ధి చెందడానికి ఈ సత్య ధర్మం పై అమలు చేసి చూపించండి. ఇంకా ఇతర దైవదాసులకు ఈ సత్య ధర్మ సందేశాన్ని తెలియచేయండి. అదే విధంగా అవిశ్వాసుల, విగ్రహారాధకుల నుండి కాబతుల్లాహ్ బాధ్యతలను తీసుకొని మీకు అప్పగించడం జరిగింది. ఇప్పుడు మీరు ప్రపంచంలో షిర్క్ ని రూపుమాపి ఏకత్వాన్ని వ్యాపింప జేయండి అని శెలవియ్యబడింది.

సూరే అన్ఫాల్‌లో అల్లాహ్ తఆలా ముస్లిములనుద్దేశించి ఓ ముస్లిములారా ! ప్రపంచంలో యూదులు, క్రైస్తవులు, అవిశ్వాసులు, విగ్రహారాధకులు మొదలైన వారిని ఎదుర్కోవడం జరుగుతుంది. దీనికి సిద్ధంకండి. అంటే అన్నిటికంటే ముందు మీరు అల్లాహ్ అవిధేయతకు దూరంగా ఉండాలి. అల్లాహ్‌కి భయపడుతూ జీవితం గడపాలి. మీ నాయకునికి విధేయులై ఉండాలి. సమయం వస్తే ధన, ప్రాణాలను అర్పించాలి. ఈ విధంగా ఉంటే మీరు ప్రపంచనాయకత్వం వహించగలరు. శత్రువులను ఎదుర్కోవడంలో విజయం పొందగలరు.

ఈనాడు ముస్లిములు అపజేయులుగా ఉన్నారు. ఎందుకంటే వారిలో ఐకమత్యం లేదు. తమ నాయకునికి విధేయులై ఉండరు. ధన ప్రాణాలను కూడా దైవ మార్గంలో అర్పించటం లేదు. అందువల్లే ముస్లిములు అపజయానికి గురయ్యారు. ప్రతి ఆశయానికి ఒక మార్గం ఉంటుంది. ఆశయ సాధనకు మార్గం ఐకమత్యం, ఏకాభిప్రాయం, నాయకుని విధేయత, ధన ప్రాణాలను అర్పించటం ఈ మార్గం గుండా నడవనిదే ఏ జాతికీ విజయం ప్రాప్తించదు.

1-23 వాక్యాల అనువాదం

(1) వారు నిన్ను ''అన్‌ఫాల్'' ను గురించి అడుగుతున్నారు, ఇలా పలుకు ''అన్‌ఫాల్ అల్లాహ్‌కూ ఆయన ప్రవక్తకూ చెందుతాయి, కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. మీ పరస్పర సంబంధాలనూ సంస్కరించుకోండి. మీరు విశ్వాసులే అయితే అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి. (2) విశ్వాసుల హృదయాలు మాత్రమే అల్లాహ్ ప్రస్తావన విన్న వెంటనే భయంతో కంపిస్తాయి. వారి సమక్షంలో అల్లాహ్ వాక్యాలు పఠించబడినపుడు వారి విశ్వాసం అధికమవుతుంది. వారు తమ ప్రభువునే నమ్ముకొని ఉంటారు. (3) వారు నమాజును స్థాపిస్తారు. వారు మేమనుగ్రహించిన దాని నుండి ఖర్చు చేస్తారు. (4) అటువంటి వారే సత్యమైన విశ్వాసులు. వారి కొరకు వారి ప్రభువు వద్ద గౌరవ స్థానాలు ఉన్నాయి. క్షమాపణ ఉంది. శ్రేష్టమైన ఆహారం ఉంది. (5) నీ ప్రభువు నిన్ను నీ గృహం నుండి సత్యంతో బయటకు తీసుకు వచ్చాడు. అయితే విశ్వసించిన వారిలోని ఒక వర్గానికి ఇది నచ్చలేదు. (6) సత్యం విషయంలో వారు నీతో ఘర్షణ పడ్డారు. అది సత్యమని నిరూపించబడిన తరువాత వారి పరిస్థితి తమ కళ్ళముందే తాము మృత్యువు వైపునకు తరిమివేయబడే వారి మాదిరిగా అయిపోయింది. (7) రెండు వర్గాలలో ఒక వర్గం మీకు దొరికిపోతుందని అల్లాహ్ వాగ్దానం చేసిన సందర్భాన్ని జ్ఞాపకం చేసుకోండి. మీకు బలహీనమైన వర్గం చిక్కాలని మీరు కోరుకున్నారు. కాని తన ఆదేశం ద్వారా సత్యం యొక్క సత్యతను నిరూపించాలనేది, అవిశ్వాసులను సర్వ నాశనం చెయ్యాలనేది అల్లాహ్ సంకల్పం. (8) ఎందుకంటే, సత్యం సత్యంగా నిరూపించబడాలని, అసత్యం అసత్యంగా రుజువు కావాలని, ఇది అపరాధులకు ఎంత అయిష్టమైనా సరే. (9) మీరు మీ ప్రభువును సహాయం కొరకు ప్రార్థించినపుడు

آیاتها ٧٥ (٨) سُوْرَةُ الْاَنْفَالِ مَدَنِيَّةٌ (٨٨) رکوعاتها ١٠

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يَسْـَٔلُوْنَكَ عَنِ الْاَنْفَالِ ؕ قُلِ الْاَنْفَالُ لِلّٰهِ وَالرَّسُوْلِ ۚ
فَاتَّقُوا اللّٰهَ وَاَصْلِحُوْا ذَاتَ بَيْنِكُمْ ۪ وَاَطِيْعُوا اللّٰهَ
وَرَسُوْلَهٗۤ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۝ اِنَّمَا الْمُؤْمِنُوْنَ
الَّذِيْنَ اِذَا ذُكِرَ اللّٰهُ وَجِلَتْ قُلُوْبُهُمْ وَاِذَا تُلِيَتْ
عَلَيْهِمْ اٰيٰتُهٗ زَادَتْهُمْ اِيْمَانًا وَّعَلٰى رَبِّهِمْ
يَتَوَكَّلُوْنَ ۝ۚ الَّذِيْنَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ وَمِمَّا رَزَقْنٰهُمْ
يُنْفِقُوْنَ ۝ؕ اُولٰٓئِكَ هُمُ الْمُؤْمِنُوْنَ حَقًّا ؕ لَهُمْ
دَرَجٰتٌ عِنْدَ رَبِّهِمْ وَمَغْفِرَةٌ وَّرِزْقٌ كَرِيْمٌ ۝ۚ كَمَآ
اَخْرَجَكَ رَبُّكَ مِنْۢ بَيْتِكَ بِالْحَقِّ ۪ وَاِنَّ فَرِيْقًا
مِّنَ الْمُؤْمِنِيْنَ لَكٰرِهُوْنَ ۝ۙ يُجَادِلُوْنَكَ فِى
الْحَقِّ بَعْدَمَا تَبَيَّنَ كَاَنَّمَا يُسَاقُوْنَ اِلَى الْمَوْتِ
وَهُمْ يَنْظُرُوْنَ ۝ؕ وَاِذْ يَعِدُكُمُ اللّٰهُ اِحْدَى
الطَّآئِفَتَيْنِ اَنَّهَا لَكُمْ وَتَوَدُّوْنَ اَنَّ غَيْرَ ذَاتِ
الشَّوْكَةِ تَكُوْنُ لَكُمْ وَيُرِيْدُ اللّٰهُ اَنْ
يُّحِقَّ الْحَقَّ بِكَلِمٰتِهٖ وَيَقْطَعَ دَابِرَ الْكٰفِرِيْنَ ۝ۙ
لِيُحِقَّ الْحَقَّ وَيُبْطِلَ الْبَاطِلَ وَلَوْ كَرِهَ الْمُجْرِمُوْنَ ۝ۚ
اِذْ تَسْتَغِيْثُوْنَ رَبَّكُمْ فَاسْتَجَابَ لَكُمْ اَنِّىْ
مُمِدُّكُمْ بِاَلْفٍ مِّنَ الْمَلٰٓئِكَةِ مُرْدِفِيْنَ ۝ وَمَا
جَعَلَهُ اللّٰهُ اِلَّا بُشْرٰى وَلِتَطْمَئِنَّ بِهٖ قُلُوْبُكُمْ ۚ
وَمَا النَّصْرُ اِلَّا مِنْ عِنْدِ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ
حَكِيْمٌ ۝ۧ اِذْ يُغَشِّيْكُمُ النُّعَاسَ اَمَنَةً مِّنْهُ وَ
يُنَزِّلُ عَلَيْكُمْ مِّنَ السَّمَآءِ مَآءً لِّيُطَهِّرَكُمْ بِهٖ
وَيُذْهِبَ عَنْكُمْ رِجْزَ الشَّيْطٰنِ وَلِيَرْبِطَ عَلٰى
قُلُوْبِكُمْ وَيُثَبِّتَ بِهِ الْاَقْدَامَ ۝ؕ اِذْ يُوْحِىْ

رَبُّكَ اِلَى الْمَلٰٓئِكَةِ اَنِّيْ مَعَكُمْ فَثَبِّتُوا الَّذِيْنَ
اٰمَنُوْا ؕ سَاُلْقِيْ فِيْ قُلُوْبِ الَّذِيْنَ كَفَرُوا
الرُّعْبَ فَاضْرِبُوْا فَوْقَ الْاَعْنَاقِ وَاضْرِبُوْا
مِنْهُمْ كُلَّ بَنَانٍ ؕ ذٰلِكَ بِاَنَّهُمْ شَآقُّوا اللّٰهَ
وَرَسُوْلَهٗ ۚ وَمَنْ يُّشَاقِقِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَاِنَّ
اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ۝ ذٰلِكُمْ فَذُوْقُوْهُ وَاَنَّ
لِلْكٰفِرِيْنَ عَذَابَ النَّارِ ۝ يٰۤاَيُّهَا الَّذِيْنَ
اٰمَنُوْۤا اِذَا لَقِيْتُمُ الَّذِيْنَ كَفَرُوْا زَحْفًا فَلَا
تُوَلُّوْهُمُ الْاَدْبَارَ ۝ وَمَنْ يُّوَلِّهِمْ يَوْمَئِذٍ
دُبُرَهٗۤ اِلَّا مُتَحَرِّفًا لِّقِتَالٍ اَوْ مُتَحَيِّزًا اِلٰى فِئَةٍ
فَقَدْ بَآءَ بِغَضَبٍ مِّنَ اللّٰهِ وَمَاْوٰىهُ جَهَنَّمُ ؕ
وَبِئْسَ الْمَصِيْرُ ۝ فَلَمْ تَقْتُلُوْهُمْ وَلٰكِنَّ
اللّٰهَ قَتَلَهُمْ ۪ وَمَا رَمَيْتَ اِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ
رَمٰى ۚ وَلِيُبْلِيَ الْمُؤْمِنِيْنَ مِنْهُ بَلَآءً حَسَنًا ؕ اِنَّ
اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ۝ ذٰلِكُمْ وَاَنَّ اللّٰهَ مُوْهِنُ
كَيْدِ الْكٰفِرِيْنَ ۝ اِنْ تَسْتَفْتِحُوْا فَقَدْ جَآءَكُمُ
الْفَتْحُ ۚ وَاِنْ تَنْتَهُوْا فَهُوَ خَيْرٌ لَّكُمْ ۚ وَاِنْ تَعُوْدُوْا
نَعُدْ ۚ وَلَنْ تُغْنِيَ عَنْكُمْ فِئَتُكُمْ شَيْئًا وَّلَوْ
كَثُرَتْ ۙ وَاَنَّ اللّٰهَ مَعَ الْمُؤْمِنِيْنَ ۝ يٰۤاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْۤا اَطِيْعُوا اللّٰهَ وَرَسُوْلَهٗ وَلَا
تَوَلَّوْا عَنْهُ وَاَنْتُمْ تَسْمَعُوْنَ ۝ وَلَا تَكُوْنُوْا
كَالَّذِيْنَ قَالُوْا سَمِعْنَا وَهُمْ لَا يَسْمَعُوْنَ ۝ اِنَّ
شَرَّ الدَّوَآبِّ عِنْدَ اللّٰهِ الصُّمُّ الْبُكْمُ الَّذِيْنَ لَا
يَعْقِلُوْنَ ۝ وَلَوْ عَلِمَ اللّٰهُ فِيْهِمْ خَيْرًا لَّاَسْمَعَهُمْ ۭ وَلَوْ
اَسْمَعَهُمْ لَتَوَلَّوْا وَّهُمْ مُّعْرِضُوْنَ ۝

సమాధానంగా ఆయన ఇలా సెలవిచ్చాడు. ''నేను మీ సహాయం కొరకు వెయ్యిమంది దైవదూతలను క్రమంగా పంపుతున్నాను.'' (10) మీకు శుభవార్తగానూ మీ మనసులు నిశ్చింతగా ఉండేందుకూ అల్లాహ్ ఈ విషయాన్ని మీకు తెలిపాడు. సహాయమనేది ఎప్పుడు లభించినా అల్లాహ్ తరపు నుండే లభిస్తుంది. నిస్సందేహంగా అల్లాహ్ సర్వశక్తిమంతుడు, సంపూర్ణ వివేకంగలవాడూను. (11) మరో సందర్భంలో అల్లాహ్ తన తరపునుండి నిద్రమత్తు రూపంలో నిశ్చింతనూ, నిర్భయ స్థితినీ మీ పై అవతరింపజేస్తూ ఉన్నాడు. ఆయన ఆకాశం నుండి మీ పై నీళ్ళను కురిపిస్తూ ఉన్నాడు. మిమ్మల్ని దాని ద్వారా పరిశుద్ధపరచాలని, మీకు షైతాను వల్ల కలిగిన మాలిన్యాన్ని మీ నుండి దూరం చెయ్యాలని, మీకు ధైర్యం చేకూర్చాలని, తద్వారా మీ పాదాలను స్థిరంగా ఉంచాలని. (12) ఇంకా అప్పుడు మీ ప్రభువు దైవదూతలకు ఇలా సూచించాడు. ''నేను మీకు తోడుగా ఉన్నాను. మీరు విశ్వాసులకు ధైర్య సాహసాలను చేకూర్చండి. నేను ఈ అవిశ్వాసుల హృదయాల్లో భయాన్ని సృష్టిస్తాను. మీరు వారి మెడలపై, కీళ్ళపై కొట్టండి. (13) ఇదంతా ఎందుకంటే వారు అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను ధిక్కరించే వారి పట్ల అల్లాహ్ అత్యంత కఠినంగా ప్రవర్తిస్తాడు. (14) ఇదే మీ శిక్ష రుచి చూడండి. నిస్సందేహంగా సత్య తిరస్కారులకు నరకశిక్ష మాత్రమే ఉంది.( 15) ఓ విశ్వాసులారా ! మీరు సైన్యం రూపంలో అవిశ్వాసులను ఎదుర్కొన్నప్పుడు వారికి వెన్ను చూపకండి. (16) అయితే వెన్ను చూపడం యుద్ధపుటెత్తుగడగా లేదా సైన్యాన్ని కలిసేందుకు చేస్తే తప్పు. అతడు అల్లాహ్ ఆగ్రహానికి గురవుతాడు. నరకం అతడి నివాస స్థలం అవుతోంది. అది అతిచెడ్డ నివాసం. (17) వాస్తవంగా వారిని మీరు చంపలేదు. వారిని అల్లాహ్ చంపాడు. ఓ ప్రవక్తా!

విసిరింది. నువ్వు కాదు. అల్లాహ్ విసిరాడు. ఎందుకంటే అల్లాహ్ ముస్లిములను ఒక మంచి ఆపద ద్వారా విజయవంతంగా దాటించదలిచాడు. నిశ్చయంగా అల్లాహ్ అన్నీ వినేవాడూ, సర్వమూ తెలిసినవాడు. (18) ఇది మీకే పరిమితం. నిస్సందేహంగా అల్లాహ్ అవిశ్వాసుల వ్యూహాలను బలహీనపరుస్తాడు. (19) ఇలా అను. " మీరే గనుక తీర్పును కోరితే ఇదుగో తీర్పు మీ ముందుకు వచ్చేసింది. ఒక వేళ మీరు మానివేస్తే అది మీకే మేలు. ఒక వేళ మీరు ఈ బుద్ధి తక్కువ పనిని మళ్ళీ చేసినట్లయితే మేము కూడా మళ్ళీ ఇదేవిధంగా శిక్షిస్తాము. మీ సైనికదళం ఎంత అధికంగా ఉన్నప్పటికీ మీకు ఏ మాత్రం పనికి రాదు. నిస్సందేహంగా అల్లాహ్ విశ్వాసుల పక్షానే ఉన్నాడు. (20) ఓ విశ్వాసులారా ! అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి. ఆదేశం విన్న తరువాత దానికి వెన్ను చూపకండి. (21) వినకుండానే "మేము విన్నాము" అని అనేవారి వలే మీరూ అయిపోకండి. (22) తమ బుద్ధిని ఉపయోగించని చెవిటివారూ, మూగవారు, మాత్రమే అల్లాహ్ దృష్టిలో నీచాతి నీచమైన పశువులు (23) వారిలో కొంతైనా మంచి తనం ఉందని అల్లాహ్ కు తెలిసి ఉంటే, ఆయన వారికి తప్పకుండా వినే భాగ్యం ప్రసాదించి ఉండేవాడు. ఆయన ఒక వేళ వారికి వినిపించి ఉండినప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించేవారే.

---

## వాక్యాల సంబంధం

వెనుకటి వాక్యాల్లో దివ్యఖుర్‌ఆన్ మానవుల కొరకు మార్గదర్శకమని దాన్ని శ్రద్ధగా విని, దాని ఆదేశాలను పాటిస్తే ఇహపరలోకాల్లో సాఫల్యం పొందగలరని పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఓ విశ్వాసులారా ! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) కు విధేయత చూపండి. పరస్పరం విభేదాలకు గురికాకుండని బోధించబడింది. బద్ర్ యుద్ధంలో ముస్లిములకు లభించిన ధనం విషయంలో బేధాభిప్రాయాలు చోటు చేసుకున్నాయి. ముస్లిమ్ సైనికులు మూడు వర్గాలుగా మారిపోయారు. ఒక వర్గం యుద్ధ ధనం సమకూర్చటంలో నిమగ్నమయి ఉంది. ఇంకో వర్గం అవిశ్వాసులను వెంబడించి తరిమి వేసే ప్రయత్నంలో ఉన్నారు. మూడవ వర్గం ప్రవక్త (స) రక్షణా బాధ్యతల్లో నిమగ్నమయి ఉన్నారు. యుద్ధ ధనాన్ని ఒక చోట చేర్చుతున్న వారు ఈ ధనం మాకే చెందుతుంది అని అన్నారు. రెండో వర్గం, మూడోవర్గం వారు. యుద్ధ ధనంలో మా వంతు కూడా ఉంది. ఎందుకంటే మేము కూడా యుద్ధంలో పాల్గొన్నాము అని అన్నారు. అల్లాహ్ (త) ఈ విభేధాలను తొలగించటానికి ఈ వాక్యాన్ని అవతరింపజేసాడు. బద్ర్ యుద్ధంలో లభించిన ఈ యుద్ధ ధనమే అన్‌ఫాల్ అని తెలియజేయబడింది. ఈ అన్‌ఫాల్ అల్లాహ్ మరియు ప్రవక్తకు చెందినదని అందువల్ల యుద్ధ ధనమంతా నాయకుని ముందు పెట్టమని, ఒక్క సూది కూడా దాచవద్దని ఆదేశించబడింది. ఆ తరువాత యుద్ధ ధనానికి ఒక ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయబడింది.

ఈ చట్టం ప్రకారం అయిదవ వంతు ధనం పేదలకు, ఇతర అవసరాలకు ప్రత్యేకించి ఖజానాలో ఉంచబడుతుంది. మిగిలిన నాలుగు వంతులు సైనికులందరికీ పంచిపెట్టడం జరుగుతుంది.

**వ్యాఖ్యానం :** ఈ సూరాపేరు "అన్‌ఫాల్" అని పెట్టబడింది. ఇది దీని మొదటి వాక్యంలో ఉంది. అన్‌ఫాల్ అంటేఅధికం అని అర్థం. ఇక్కడ అన్‌ఫాల్ అనగా యుద్ధ ధనం అని అర్థం. యుద్ధంలో శత్రువు ఓటమి పాలైన తరువాత వారి సంపద నుండి చేజిక్కిన ధనం. పూర్వం యుద్ధ ధనం పై నిషేధాజ్ఞ ఉండేది. యుద్ధ ధనాన్నంతా

ఒక మైదానంలో ఒక చోట చేర్చి వేయబడేది. ఆ తరువాత రాత్రి సమయంలో అల్లాహ్ ఆజ్ఞతో అగ్ని వచ్చి దాన్ని బూడిదగా చేసేది. అల్లాహ్ ముస్లిమ్ సమాజం కొరకు యుద్ధధనాన్ని ధర్మసమ్మతం చేసాడు. దైవ మార్గం లో పోరాడటంలోని ఉద్దేశం కేవలం దైవప్రీతి, స్వర్గాన్ని పొందడమే. ఇన్షాఅల్లాహ్ అవి తీర్పు దినం నాడు తప్పకుండా లభిస్తాయి. ఈ యుద్ధ ధనం అదనంగా అల్లాహ్ దయ తలచి తన అనుగ్రహంగా ధర్మసమ్మతం చేస్తాడు. అందువల్లే అదనంగా ఇవ్వబడుతున్న ఈ ధనం అసలు అల్లాహ్ మరియు అతని ప్రవక్త హక్కు. వీరు ఎవర్ని తలచుకుంటే వారికి ఇవ్వగలరు. (అహ్సనుల్ బయాన్) (తైసీరుర్రహ్మాన్).

**2-4 వాక్యాల వ్యాఖ్యానం :** ఈ వాక్యాల్లో మళ్ళీ అల్లాహ్ (త) సహాబాలను సత్యమైన విశ్వాసి చిహ్నం ఏమిటంటే అల్లాహ్ ప్రస్తావన రాగానే భయంతో వణుకు వారు. వారి ముందు అల్లాహ్ వాక్యాలో పఠించబడితే వారి విశ్వాసం అధికమవుతుంది. అని హితువు చేసాడు. అందువల్ల విభేదాలన్నింటికీ స్వస్తి చెప్పి అల్లాహ్‌కు అతని ప్రవక్తకు విధేయులై ఉండమని, నమాజును స్థాపించమని, జకాత్ చెల్లించమని, అప్పుడు అల్లాహ్ తీర్పు దినం నాడు మీకు ఉన్నత స్థానాలు ప్రసాదించి స్వర్గంలో ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాడని అక్కడ సర్వ సుఖాలు ఉంటాయని బోధించడం జరిగింది.

**5 వ వాక్యం వ్యాఖ్యానం :** ఖురైషు ముస్లిములను ప్రవక్త (స)లును హింసించేవారు. అనేక బాధలకు గురి చేసేవారు. చివరికి నిస్సహాయులై మక్కా వదలి వెళ్ళవలసి వచ్చింది. అల్లాహ్ ముస్లిములకు మదీనాలో ఒక రాష్ట్రం ఏర్పాటు చేసే అవకాశం ప్రసాదించాడు. అప్పుడు ఖురైషులకు ముస్లిములు భరించిన హింసలకు, బాధలకు ప్రతీకారం తీర్చుకుంటారని భయం వేసింది. ఎందుకంటే ఖురైషులది వ్యాపార వృత్తి వ్యాపార నిమిత్తం షామ్ వెళ్ళేవారు. షామ్ మార్గం మదీనా గుండా వెళ్తుంది. అందువల్ల అబూజహల్ మక్కా నుండి వెయ్యిమంది గల సైన్యాన్ని తీసుకుని మదీనా బయలు దేరాడు. ప్రవక్త (స) కి ఈ వార్త అందింది. వెంటనే ప్రవక్త (స) 313 వీర సహాబాలు గల సైన్యాన్ని తీసుకొని మదీనా వెలుపలికి వెళ్ళారు. ముస్లిములు అవిశ్వాసుల భారీ సంఖ్యను, వారి వద్ద ఉన్న ఆయుధ సంపత్తిని చూచి తమ నిస్సహాయతను, తమ అల్ప సంఖ్యను తలచుకొని భయానికి లోనయ్యారు. ఇప్పుడు మరణం తప్పదని చావు నోటి ముందు ఉన్నామని ఆందోళన చెందారు. అప్పుడు ప్రవక్త (స) దుఆ చేసారు. అప్పుడు అల్లాహ్ దైవ దూతల ద్వారా వారికి సహాయం చేసాడు.

**7 వ వాక్యం వ్యాఖ్యానం :** రెండు బృందాలు అంటే వ్యాపార బృందం లేదా సైనికుల బృందం రెంటిలో ఒకదానితో తలపడాలని అల్లాహ్ నిర్ణయించాడు. సైనిక బృందంతో తలపడిన తరువాత సత్యా సత్యాలు బహిర్గతమయ్యాయి. సత్యాన్ని న్యాయాన్ని అవలంభించిన బృందం తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ అల్లాహ్ సహాయం వల్ల విజయం సాధించింది. అసత్యంగా అధర్మంగా వ్యవహరించిన బృందాలు అధిక సంఖ్యలో ఉన్నా అల్లాహ్ వారిని నాశనం చేస్తాడు.

**13 వ వాక్యం వ్యాఖ్యానం :** అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు అవిధేయత చూపిన వారి పర్యవసానం ఈ విధంగానే ఉంటుంది. ఈ వాక్యం ద్వారా అల్లాహ్ వద్ద అధిక సంఖ్యాకులు, అల్ప సంఖ్యాకులు అనే బేధం లేదు.

ఈనాడు కొన్ని వర్గాలు తమను సత్యవంతులుగా నిరూపించడానికి తమ అధిక సంఖ్యను సాక్ష్యాధారాలుగా భావిస్తాయి. అయితే అల్లాహ్ మరియు అతని ప్రవక్త కు విధేయత చూపిన వారే సత్యవంతులు వారు అల్పసంఖ్యాకులైనా సరే.

**15-16 వ వ్యాఖ్యానం :** యుద్ధరంగంలో శత్రువుకు వెన్ను చూపినవారికి అల్లాహ్ నరకశిక్ష శుభవార్తను తెలియజేసాడు. కాని యుద్ధంలో శత్రువును మోసం చేయటానికి, ఎత్తులు వేయటానికి వెనుక కు తగ్గడం, పారిపోవడం, యుద్ధ తంత్రం, వ్యూహం పన్నటం, మరల అకస్మాత్తుగా దాడి చేయడం, ఇవన్నీ యుద్ధంలో ధర్మ సమ్మతమే.

**17 వ వాక్యం వ్యాఖ్యానం :** బద్ర్ యుద్ధంలో ప్రవక్త (స) ఒక పిడికిలి ఇసుకను తీసుకొని అవిశ్వాసుల వైపు విసిరారు. అల్లాహ్ ఆజ్ఞతో ఆ ఇసుక అవిశ్వాస ఖురైషులందరిపై పడింది. వారికి కళ్ళు తిరిగినట్లయ్యింది. ఏం చేయాలో వారికి తోచలేదు. అప్పుడు అకస్మాత్తుగా ముస్లిములు వారిపై దాడి చేసారు. ఈ విధంగా ఖురైషులు ఓడిపోయారు. ఈ వాక్యంలో అల్లాహ్ ''శత్రువులను వధించటము, ఇసుకను వారి వైపు విసరటం వాస్తవంగా నా మహత్యమే. మీరలా చెయలేదు.'' అని బోధించటం జరిగింది.

**20-23 వ వాక్యాల వ్యాఖ్యానం :** ప్రవక్త (స) దైవ సందేశం వినిపించిన ప్రతిసారి కపటాకారులు ఏ మాత్రం వినకుండా మేము విన్నాము. అని అనేవారు. వాస్తవం ఏమిటంటే అల్లాహ్ మరియు అతని ప్రవక్త సందేశాన్ని నిర్మలమయిన మనస్సుతో శ్రద్ధగా వింటే రుజుమార్గ భాగ్యం కలుగుతుంది. కాని వారు దాన్ని వినీ వినకుండా ప్రవర్తిస్తున్నారు. అయితే అల్లాహ్ ఇలాంటి వారికి రుజుమార్గ భాగ్యం ప్రసాదించడు. అల్లాహ్ మనందరికీ విధేయులయ్యే భాగ్యాన్ని ప్రసాదించుగాక ఆమీన్.

---

**24-40 అనువాదం :**

(24) ఓ విశ్వాసులారా ! మీకు జీవితాన్ని ప్రసాదించేందుకు మిమ్మల్ని పిలిచినప్పుడు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త పిలుపుకు సమాధానం పలకండి. అల్లాహ్ మనిషికి అతని హృదయానికీ మధ్య ఉన్నాడనీ, ఆయన వైపునకే మీరు చేర్చబడతారనీ గుర్తుంచుకోండి. (25) ఆ ఉపద్రవం నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి. దాని వల్ల కలిగే హాని ప్రత్యేకంగా మీలో పాపాత్ములకే పరిమితమై ఉండదు. నిస్సందేహంగా అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడని తెలుసుకోండి. (26) ఆ సమయాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి. అప్పుడు మీరు అల్పసంఖ్యలో

يَاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوا اسْتَجِيْبُوْا لِلّٰهِ وَلِلرَّسُوْلِ اِذَا دَعَاكُمْ
لِمَا يُحْيِيْكُمْ ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَحُوْلُ بَيْنَ الْمَرْءِ
وَقَلْبِهٖ وَاَنَّهٗٓ اِلَيْهِ تُحْشَرُوْنَ ۝ وَاتَّقُوْا
فِتْنَةً لَّا تُصِيْبَنَّ الَّذِيْنَ ظَلَمُوْا مِنْكُمْ خَآصَّةً ۚ
وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ۝ وَاذْكُرُوْٓا
اِذْ اَنْتُمْ قَلِيْلٌ مُّسْتَضْعَفُوْنَ فِي الْاَرْضِ
تَخَافُوْنَ اَنْ يَّتَخَطَّفَكُمُ النَّاسُ فَاٰوٰىكُمْ وَاَيَّدَكُمْ
بِنَصْرِهٖ وَرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ۝

ఉండేవారు. భూమిలో మీరు బలహీనులుగా
పరిగణింపబడేవారు. ప్రజలు మిమ్మల్ని నాశనం
చేస్తారేమో నని మీరు భయపడేవారు. అప్పుడు అల్లాహ్
మీకు నివాస స్థలాన్ని సమకూర్చాడు. తన
సహాయంతో మీ చేతులకు బలం చేకూర్చాడు. మీకు
మంచి ఉపాధిని ప్రసాదించాడు. మీరు కృతజ్ఞులుగా
ప్రవర్తిస్తారని. (27) ఓ విశ్వాసులారా ! బుద్ధి
పూర్వకంగా అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్త కూ
నమ్మకద్రోహం చేయకండి. మీ అమానతుల
విషయంలో ద్రోహానికి పాల్పడకండి. (28) మీ ధన
సంపద, మీ సంతానమూ, వాస్తవంగా పరీక్షా
సాధనాలని, నిస్సందేహంగా అల్లాహ్ వద్ద గొప్ప
ప్రతిఫలం ఉంది. (29) ఓ విశ్వాసులారా ! ఒక వేళ
మీరు భయభక్తులతో ప్రవర్తిస్తే, అల్లాహ్ మీకు
గీటురాయిని ప్రసాదిస్తాడు. మీ నుండి మీ పాపాలను
దూరం చేస్తాడు. మీ తప్పులను క్షమిస్తాడు. అల్లాహ్
అత్యంత అధికంగా అనుగ్రహించేవాడు. (30) ఆ
సమయాన్ని గుర్తుకు తెచ్చుకో, అప్పుడు సత్య
తిరస్కారులు నీకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతూ
ఉన్నారు. నిన్ను బంధించాలనీ, లేదా నిన్ను హత్య
చేయాలని లేదా నిన్ను దేశం నుండి బహిష్కరించాలని,
వారూ కుట్రలు పన్నుతున్నారు. అల్లాహ్ కూడా
పన్నాగాలు పన్నుతున్నాడు. అల్లాహ్ కుట్రలు
పన్నడంలో మహా గొప్పవాడు. (31) మా వాక్యాలు
వారికి వినిపించబడినపుడు వారు ఇలా అనేవారు. ''
అవును, మేము విన్నాము. మేము కోరితే, ఇటువంటి
పలుకులనే మేమూ సృష్టించగలం. ఇవి కేవలం పాత
యుగానికి చెందిన కథలే. (32) అప్పుడు వారు ఇలా
అన్నారు. '' ఓ ప్రభూ ! ఇది నిజంగా నీ తరపు నుండి
వచ్చిన సత్యమే అయితే, మా పై ఆకాశం నుండి
రాళ్ళను కురిపించు లేదా కఠిన శిక్షను మాపైకి తీసుకు
రా''. (33) నీవు వారి మధ్య ఉన్నంత వరకు అల్లాహ్
వారిపై శిక్షను అవతరింపజెయ్యడు. ప్రజలు క్షమాపణ

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَخُوْنُوا اللّٰهَ وَالرَّسُوْلَ وَ
تَخُوْنُوْٓا اَمٰنٰتِكُمْ وَاَنْتُمْ تَعْلَمُوْنَ ۝ وَاعْلَمُوْٓا اَنَّمَآ
اَمْوَالُكُمْ وَاَوْلَادُكُمْ فِتْنَةٌ ۙ وَّاَنَّ اللّٰهَ عِنْدَهٗٓ
اَجْرٌ عَظِيْمٌ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِنْ تَتَّقُوا
اللّٰهَ يَجْعَلْ لَّكُمْ فُرْقَانًا وَّيُكَفِّرْ عَنْكُمْ سَيِّاٰتِكُمْ
وَيَغْفِرْ لَكُمْ ۗ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ۝ وَاِذْ
يَمْكُرُ بِكَ الَّذِيْنَ كَفَرُوْا لِيُثْبِتُوْكَ اَوْ يَقْتُلُوْكَ اَوْ
يُخْرِجُوْكَ ۗ وَيَمْكُرُوْنَ وَيَمْكُرُ اللّٰهُ ۗ وَاللّٰهُ خَيْرُ
الْمٰكِرِيْنَ ۝ وَاِذَا تُتْلٰى عَلَيْهِمْ اٰيٰتُنَا قَالُوْا قَدْ
سَمِعْنَا لَوْ نَشَآءُ لَقُلْنَا مِثْلَ هٰذَآ ۙ اِنْ هٰذَآ اِلَّآ
اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۝ وَاِذْ قَالُوا اللّٰهُمَّ اِنْ
كَانَ هٰذَا هُوَ الْحَقَّ مِنْ عِنْدِكَ فَاَمْطِرْ عَلَيْنَا
حِجَارَةً مِّنَ السَّمَآءِ اَوِ ائْتِنَا بِعَذَابٍ اَلِيْمٍ ۝
وَمَا كَانَ اللّٰهُ لِيُعَذِّبَهُمْ وَاَنْتَ فِيْهِمْ ۗ وَمَا كَانَ
اللّٰهُ مُعَذِّبَهُمْ وَهُمْ يَسْتَغْفِرُوْنَ ۝ وَمَا لَهُمْ اَلَّا
يُعَذِّبَهُمُ اللّٰهُ وَهُمْ يَصُدُّوْنَ عَنِ الْمَسْجِدِ
الْحَرَامِ وَمَا كَانُوْٓا اَوْلِيَآءَهٗ ۗ اِنْ اَوْلِيَآؤُهٗٓ اِلَّا
الْمُتَّقُوْنَ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ۝ وَمَا كَانَ
صَلَاتُهُمْ عِنْدَ الْبَيْتِ اِلَّا مُكَآءً وَّتَصْدِيَةً ۗ
فَذُوْقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْفُرُوْنَ ۝ اِنَّ
الَّذِيْنَ كَفَرُوْا يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ لِيَصُدُّوْا
عَنْ سَبِيْلِ اللّٰهِ ۗ فَسَيُنْفِقُوْنَهَا ثُمَّ تَكُوْنُ
عَلَيْهِمْ حَسْرَةً ثُمَّ يُغْلَبُوْنَ ۗ وَالَّذِيْنَ كَفَرُوْٓا

اِلٰی جَهَنَّمَ یُحْشَرُوْنَ ۝ لِیَمِیْزَ اللّٰهُ الْخَبِیْثَ مِنَ
الطَّیِّبِ وَیَجْعَلَ الْخَبِیْثَ بَعْضَهٗ عَلٰی بَعْضٍ
فَیَرْكُمَهٗ جَمِیْعًا فَیَجْعَلَهٗ فِیْ جَهَنَّمَ ؕ اُولٰٓئِكَ هُمُ
الْخٰسِرُوْنَ ۝ قُلْ لِّلَّذِیْنَ كَفَرُوْٓا اِنْ یَّنْتَهُوْا یُغْفَرْ
لَهُمْ مَّا قَدْ سَلَفَ ۚ وَاِنْ یَّعُوْدُوْا فَقَدْ مَضَتْ
سُنَّتُ الْاَوَّلِیْنَ ۝ وَقَاتِلُوْهُمْ حَتّٰی لَا تَكُوْنَ فِتْنَةٌ
وَّیَكُوْنَ الدِّیْنُ كُلُّهٗ لِلّٰهِ ۚ فَاِنِ انْتَهَوْا فَاِنَّ اللّٰهَ
بِمَا یَعْمَلُوْنَ بَصِیْرٌ ۝ وَاِنْ تَوَلَّوْا فَاعْلَمُوْٓا
اَنَّ اللّٰهَ مَوْلٰىكُمْ ؕ نِعْمَ الْمَوْلٰی وَنِعْمَ النَّصِیْرُ ۝

వేడుకుంటూ ఉండగా వారిని శిక్షించటం అల్లాహ్ సాంప్రదాయం ఎంత మాత్రం కాదు. (34) కాని ఇప్పుడు ఆయన వారిపై శిక్షను ఎందుకు అవతరింపజెయ్యకూడదు. వారు మస్జిదె హరామ్ యొక్క మార్గాన్ని ఆటంకం కలిగిస్తున్నప్పుడు అయితే వారు దాని నిర్వాహకులు కారు. దీని నిర్వాహకులు కేవలం భయభక్తులు గలవారే కాగలరు. కాని చాలా మంది ఈ విషయాన్ని ఎరుగరు. (35) బైతుల్లాహ్ వద్ద వారు చేసే నమాజు కేవలం ఈలలు వేయటం, చప్పట్లు కొట్టడమే. అయితే ఈ శిక్షను రుచి చూడండి. మీరు చేసిన సత్య తిరస్కారానికి ఫలితంగా. (36) నిస్సందేహంగా సత్యాన్ని తిరస్కరించినవారు తమ సంపదను ప్రజలు అల్లాహ్ మార్గం వైపునకు రాకుండా అడ్డుకోవటానికి వ్యయపరుస్తారు. ఇంకా వ్యయపరుస్తూనేపోతారు. కాని చివరకు ఈ ప్రయత్నాలే వారి దుఃఖానికి కారణమవుతాయి. ఇంకా వారు పరాధీనులౌతారు. ఆ తరువాత ఈ అవిశ్వాసులు ఒక చోట చేర్చబడి నరకం వైపునకు తరుమబడతారు. (37) అల్లాహ్ చెడును మంచి నుండి వేరు చేయడానికి, అన్నీ రకాల చెడులను ఒకచోట పోగు చెయ్యటానికి, తరువాత ఆ కుప్పను నరకంలో పడవేయటానికి. అసలు నష్టపోయేవారు వీరే. (38) ఓ ప్రవక్తా ! ఈ అవిశ్వాసులకు ఇలా చెప్పు. "ఇప్పుడైనా మానుకుంటే, గతంలో చేసినదంతా మన్నించటం జరుగుతుంది. ఒక వేళ వారు పాత వైఖరినే మళ్ళీ అవలంభిస్తే, పాతకాలపు జాతులకు ఏమి జరిగిందో, అది అందరికీ తెలుసు. (39) ఓ విశ్వాసులారా ! ఉపద్రవం ఏ మాత్రం మిగలకుండా ఉండే వరకు, అల్లాహ్ ధర్మం పూర్తిగా స్థాపించబడేవరకు ఈ అవిశ్వాసులతో యుద్ధం చెయ్యండి. తరువాత వారు దాన్ని మానుకుంటే, అల్లాహ్ వారి కర్మలను తప్పకుండా గమనిస్తాడు. (40) ఒక వేళ వారు మానకపోతే, అల్లాహ్ యే మీ సంరక్షకుడు అనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఆయనే ఉత్తమ రక్షకుడు, సహాయకుడూను.

---

**వాక్యాల సంబంధం :** వెనుకటి వాక్యాల్లో అవిశ్వాసులు, విగ్రహారాధకులు పశువులవంటివారని, ఒకవేళ మానవులే అయితే బుద్ధిని ఉపయోగించేవారని, ఆలోచించేవారని గ్రహించేవారని ఇంకా సత్య సందేశాన్ని స్వీకరించేవారని పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో విశ్వాసులనుద్దేశించి ఓ విశ్వాసులారా ! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపండి. దైవ విధేయతలోనే ఉభయలోకాల సాఫల్యం ఉందని బోధించటం జరిగింది.

24 వ వాక్యం వ్యాఖ్యానం :- అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపటం, ఆజ్ఞాపాలన చేయటమే నిజమైన జీవితం. మదీనాలో సహాబాల కొరకు ఒక కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, వీరి కన్నా అధికంగా ఆయుధ సంపత్తి, మూడొంతుల అధికంగల అవిశ్వాసుల సైన్యాన్ని ఓటమికి గురి చేయటం ఇదంతా దీని ప్రభావమే.

31–33 వాక్యాల వ్యాఖ్యానం : ప్రవక్త (స) ద్వారా ఖుర్ఆన్ వాక్యాలు విన్న అవిశ్వాసులు ఇది అల్లాహ్ గ్రంథం కాదని, దీని నువ్వు కల్పించుకున్నావని ఇందులో కేవలం ప్రాచీన కల్పిత కథలు మాత్రమే ఉన్నాయని ఇంకా

ఇలాంటి గ్రంథాన్ని మేము కూడా రచించగలమని వాదించేవారు. అపై ఒక వేళ మేము అపరాధులం అయితే మాపై ఆకాశం నుండి రాళ్ళు కురిపించి మమ్మల్ని శిక్షించు అని దుఆ చేసారు. సమాధానంగా అల్లాహ్ ''మా ప్రవక్త, నన్ను క్షమించమని వేడుకునే దాసులు మక్కాలో ఉన్నంత వరకు మేము మీ పై శిక్షను అవతరింపజేయము అని తెలియపర్చాడు. ఇంకో విధంగా అవిశ్వాసులు గుఫ్రానక, గుఫ్రానక అని అనేవారు. అల్లాహ్ ని వేడుకునేవారు. అందువల్లే దీని వైపు సూచించి నన్ను క్షమించమని వేడుకునే వారు మీలో ఉన్నంతవరకు మిమ్మల్ని శిక్షించడం జరగదని తెలియజేయబడింది.

**35 వ వాక్యం వ్యాఖ్యానం :** ఖురైష్ అవిశ్వాసులు నగ్నంగా తవాఫ్ చేసేవారు. ఇంకా చప్పట్లు కొట్టేవారు. ఈలలు వేసేవారు. వీటినే అల్లాహ్ ఆరాధనగా చెప్పుకునేవారు. (తైసీరుర్రహ్మాన్)

**38 వ వాక్యం వ్యాఖ్యానం :** అంటే, ఒక వేళ మీరు ఇప్పుడైనా క్షమాపణ వేడుకొని, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత పాటిస్తే అల్లాహ్ మీ పూర్వపు పాపాలను క్షమిస్తాడు. కాని ఒక వేళ మళ్ళీ వాటిని అవలంభించినట్లయితే మీకు పూర్వం జాతులను శిక్షించినట్లు మిమ్మల్ని శిక్షించటం జరుగుతుంది. ఇదంతా ఎందుకంటే విశ్వాసులకు, విధేయులకు అనుగ్రహించటం పాపాత్ములను శిక్షించటం దైవ సాంప్రదాయం.

**40వ వాక్యం వ్యాఖ్యానం :** ఒక వేళ వారు ఇస్లామ్ స్వీకరించకపోయినా, తమ తిరస్కారంపై స్థిరంగా ఉన్నా మీరేం పట్టించుకోకండి. ఎందుకంటే అల్లాహ్యే మీ సహాయకుడు, మీ సంరక్షకుడు. అల్లాహ్ సంరక్షించినవాడే సాఫల్యం పొందగలడు. అల్లాహ్ సహాయం చేసేవాడే ఆధిక్యత పొందుతాడు.

★★★★★

జిహాద్ అంటే అలుపెరుగని శ్రమ, పరిపూర్ణ కృషి చేయడం బహుదైవారాధకుడ్ని ఏకేశ్వరోపాసకుడిగా చేయడానికి. విగ్రహారాధకుడ్ని దైవారాధకుడిగా చేయడానికి, దారితప్పిన మానవుడ్ని హితబోధవైపు పిలవడానికి చెడ్డ మానవుడ్ని మంచి వైపుకు పిలవడానికి అల్లాహ్ హజ్రత్ ముహమ్మద్ సల్లంను ప్రవక్తగా చేసిపంపాడు. ఈపని ఇస్లాం ప్రచార ప్రచురణల వల్లనే సాధ్యం. అందువల్ల దివ్యఖుర్ఆన్‌లో జిహాద్‌కు సంబంధించి. అవతరించబడిన ఆయత్ సూరయె ఫుర్ఖాన్‌లోని 52 ఆయత్.

అల్లాహ్ సెలవిస్తున్నాడు! వజాహదహుమ్ జిహాదన్ కబీరా

ఓ ముహమ్మద్ (స)! మీరు ఖుర్ఆన్ ద్వారా (కాఫిర్లతో) జిహాద్ చేయండి. ఇదియే అన్నింటికన్నా గొప్పజిహాద్. అంటే ఓ ప్రవక్తా!(స) మీరు ఖుర్ఆన్ బోధనల్ని, ఖుర్ఆన్ సందేశాన్ని సర్వసామాన్యం చెయ్యండి. దీని ద్వారా మీరు సాఫల్యం పొందగలరు. అందువల్ల దైవ ప్రవక్త సల్లం ఇళ్ళలో, బజారుల్లో సభల్లో కాఫిర్ల ఎదుట ఖుర్ఆన్ బోధనల్ని వినిపించారు. అల్‌హందులిల్లాహ్! దాని వల్ల అరేబియాలో గొప్ప విప్లవం వచ్చింది. సూరయె ఫుర్ఖాన్ మక్కాలో అవతరించబడిన సూరా. అందులో అల్లాహ్ మొట్టమొదట ఖుర్ఆన్ ద్వారా జిహాద్ చేయమంటున్నాడు. దైవప్రవక్త సల్లం మక్కాలో 13 ఏళ్ళు ఖుర్ఆన్ ద్వారా జిహాద్ చేస్తూవున్నారు. మరి ఈ నాడు మనం ఖుర్ఆన్ ద్వారా జిహాద్ అంటే ఖుర్ఆన్ ప్రచారం చేస్తున్నామా?

ఈజిప్టులో కోట్లాదిగా విగ్రహారాధకులు వుండేవారు. 12వేల సహాబాలు ఈజిప్టులో ప్రవేశించారు. ఖుర్ఆన్ బోధనల్ని ప్రచారం చేశారు. ఈజిప్టు యావత్తూ ముస్లిం అయిపోయింది. సిరియాలో క్రైస్తవులు వుండేవారు. కొన్ని వేల ముస్లింలు సిరియాకు వెళ్ళారు. ఖుర్ఆన్ సందేశాన్ని ప్రచారం చేశారు. క్రైస్తవులందరూ ముస్లింలయ్యారు. ఈరాన్‌లో అగ్నిని ఆరాధించేవారు. కొన్ని వేలమంది సహాబాలు ఈరాన్‌కు వెళ్ళారు. ఖుర్ఆన్ ద్వారా ప్రచారం చేశారు. జూరాస్త్రియన్ లందరూ ముస్లింలయ్యారు. భారత దేశంలో 20 కోట్ల ముస్లింలు ఉన్నారు. ప్రతి ముస్లిం ఒక తిరస్కారిని ముస్లింగా చేస్తే 20కి బదులు 40 కోట్లు ముస్లింలు అవుతారు ఇదే విధంగా కృషి చేస్తూ ఉంటే దైవ తిరస్కారులందరూ ముస్లింలు కాగలరు.

మనం కొన్ని వేల ఏళ్ళుగా భారతదేశంలో వుంటున్నాం. మనం గనక ప్రచారం, ప్రచురణల వైపు శ్రద్ధ వహించి వుంటే హిందూ ముస్లిం కలహాలు వుండేవే కావు. ఎందుకంటే ప్రజలు ముస్లింలు అయిపోయి వుండేవారు.